

STAY UPDATED IN REAL-TIME WITH OUR WHATSAPP CHANNEL



GST NO: 36ACPPF9587L2ZM TELTEL/2013/53323

# సమయజ్యోతి

ప్రతీ అక్షరం - ప్రజలకోసం

తెలుగు దిన పత్రిక

CELEBRATING 12TH YEAR ANNIVERSARY

సంపుటి : 12 సంచిక : 116 పేజీలు : 12 ఆదిలాబాద్ వెల రూ : 01 శుక్రవారం 11 జూలై 2025 ఎడిటర్ : ఫైసల్ ఖాన్



దివంగత షఫీఉల్లా ఖాన్
మాజీ మేనేజింగ్ ఎడిటర్


## బ్రిడ్జి దుర్ఘటనలో 15కుపెరిగిన మృతుల సంఖ్య

### మరో ముగ్గురి కోసం గాలింపు ముమ్మరం

### ఘటనపై విచారణ జరపాలని ప్రియాంక డిమాండ్



**గాంధీనగర్,జూలై10(సమయజ్యోతి):** ప్రధాని మోదీ స్వరాష్ట్రం గుజరాత్ లో ఘోర దుర్ఘటన జరిగింది. వడోదర జిల్లాలోని పద్రా పట్టణ సమీపంలో గల మహిసాగర్ నదిపై నిర్మించిన 40 ఏళ్ల పురాత వంతెన బుధవారం ఉదయం కుప్పకూలిన విషయం తెలిసిందే. గంభీర బ్రిడ్జిలోని కొంత భాగం నదిలోకి పడిపోయింది. ఈ దుర్ఘటనలో మరణించిన వారి సంఖ్య తాజాగా 15కు పెరిగింది. ముగ్గురు వ్యక్తుల ఆచూకీ ఇంకా లభించ లేదని జిల్లా కలెక్టర్ అనిల్ ధమేలియా తెలిపారు. 'బ్రిడ్జి కూలిన ఘటనలో మరణించిన వారి సంఖ్య 15కు పెరిగింది. ముగ్గురు వ్యక్తులు గల్లంతయ్యారు. వారి కోసం సహాయక బృందాలు తీవ్రంగా గాలిస్తున్నాయని తెలిపారు. 900 మీటర్ల పొడవున్న ఈ వంతెనలోని రెండు పిల్లర్ల మధ్య ఉన్న స్లాబ్ ఒక్కసారిగా కుప్పకూలి నీటిలో పడిపోయింది. దీంతో ఆ స్లాబ్ మీద ఉన్న రెండు ట్రక్కులు, రెండు వ్యాన్లు, ఓ ఆటోరిక్షా, మరో బైక్ నీటిలో పడిపోయినట్టు- పేర్కొన్నారు. అప్పుడే స్లాబ్ చివరివరకూ వచ్చిన ఓ పెద్ద ట్యాంకర్ ప్రమాదకరంగా వేలాడిందని, మరో వాహనం కూడా ఇలాగే నిలిచిపోయిందని తెలిపారు. సెంట్రల్ గుజరాత్, సౌరాష్ట్రను గంభీర వంతెన కలుపుతుంది. తాజా ఘటనతో ఇరు ప్రాంతాల మధ్య రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.ఇదిలావుంటే వడోదరలో గంభీర బ్రిడ్జి కూలిపోయిన ఘటనపై కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా తీవ్రంగా స్పందించారు. ఈ దుర్ఘటనలో 15 మంది ప్రాణాలు కోల్పోయారన్న ప్రియాంక గాంధీ.. భారీ బ్రిడ్జి కూలడంపై సమగ్ర దర్యాప్తు చేయాలని డిమాండ్ చేశారు.




## చైనాలో అధికార మార్పిడి తప్పదా

## రైల్వేలపై కేంద్రం కీలక నిర్ణయం

### -2027 నాటికి దేశంలో బుల్లెట్ రైలు ప్రారంభం-వచ్చే ఐదేళ్లలో పట్టాలకెక్కనున్న వెయ్యి కొత్త రైళ్ళు

### -కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడి



**న్యూఢిల్లీ,జూలై10(సమయజ్యోతి):** రైల్వేలపై కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. వచ్చే ఐదేళ్లలో కొత్తగా వెయ్యి రైళ్లను పట్టాలు ఎక్కించాలని భారతీయ రైల్వే నిర్ణయించింది. ఈ మేరకు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ గురువారం న్యూఢిల్లీలో వెల్లడించారు. రానున్న ఐదేళ్లలో ఈ కొత్త రైల్వే సర్వీసులు ప్రారంభిస్తామని అన్నారు. 2027 నాటికి దేశంలో బుల్లెట్ రైలు ప్రారంభించడమే భారతీయ రైల్వే లక్ష్యంగా పెట్టుకుందని వివరించారు. రైల్వే ఎగుమతులు ద్వారా ప్రపంచంలోనే భారత్ కీలక పాత్ర పోషించనుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఇక రైల్వే ద్వారా సరుకు రవాణాలో ఇది దేశానికే వెన్నుముకగా నిలవనుందన్నారు. గత 11 ఏళ్లలో దేశవ్యాప్తంగా 35 వేల కిలోమీటర్ల మేర కొత్త రైల్వే ట్రాక్‌ను నిర్మించామని వివరించారు. ఇది జర్మనీ దేశంలోని మొత్తం రైల్వే ట్రాక్‌తో సమానమని సోదాహరణగా చెప్పారు. ఒక్క ఏడాదిలోనే 5,300 కిలోమీటర్ల మేర ట్రాక్‌ను భారతీయ రైల్వే నిర్మించిందని చెప్పారు.ఏడాదిలో 30 వేల వ్యాగిన్లు, 15వందల లోకోమోటివ్ లను భారతీయ రైల్వే తయారు చేస్తుందని పేర్కొన్నారు. ఇది ఉత్తర అమెరికా, యూరప్ తయారు చేస్తున్న రైల్వే వ్యాగిన్ల కంటే అధికమన్నారు. మరోవైపు భారతీయ రైల్వేలో పెట్టుబడులు రూ. 2 వేల కోట్ల నుంచి రూ. 2.25 లక్షల కోట్లు ఏగబాకాయని చెప్పారు. అందులో రూ. 20 వేల కోట్లు.. పీపీపీ ద్వారా అదనంగా వచ్చాయని ఆయన వివరించారు. జపాన్ సహకారంతో బుల్లెట్ రైలు తయారు చేస్తున్నామన్నారు. ఇది 2026 నాటికి పూర్తవుతుందని భావిస్తున్నామని తెలిపారు. 2027లో దీనిని ప్రారంభిస్తామన్నారు. ఇక ఏడాదిలో రైళ్లు పట్టాలు తప్పిన ఘటనలు 170 నుంచి 30కి తగ్గాయన్నారు. మొత్తంగా పరిశీలిస్తే.. రైలు ప్రమాదాలు 80 శాతం మేర తగ్గాయని వివరించారు. ట్రాకులు అప్ గ్రేడ్ చేయడం.. పాయింట్స్, సిగ్నలింగ్ వ్యవస్థలను ప్రతి రోజు సమీక్షించడం ద్వారా ఈ ప్రమాదాల నివారించడం సాధ్యమైందని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ వివరించారు.

## కల్తీకల్లుకు ఆరుగురు బలవ్వడం దారుణం

### ఒక్కో కుటుంబానికి 20లక్షల పరిహారం చెల్లించాలి: కెటిఆర్



**హైదరాబాద్,జూలై10(సమయజ్యోతి):** హైదరాబాద్‌లో కల్తీ కల్లు బారిన పడి ఆరుగురు ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలవాలన్నారు. ఒక్కొక్క కుటుంబానికి 20 లక్షల రూపాయల నష్టపరిహారం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న బాధితులకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉండి మెరుగైన చికిత్స అందించాలని కోరుతున్నట్లు కెటిఆర్ తెలిపారు. కుటుంబం కోసం కాయాకష్టం చేసే కష్టజీవులు కల్తీ కల్లు బారిన పడకుండా జాగ్రత్త పడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే అని స్పష్టం చేశారు. ఇంతమంది చనిపోతే ఇప్పటి వరకూ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం చాలా దారుణమని మండిపడ్డారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండేందుకు ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటుందో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేస్తూ కేటీఆర్ సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్టు చేశారు.



## కల్తీ కల్లు ఘటనలో బాధితుల సంఖ్య 44కి చేరిక: మంత్రి

**హైదరాబాద్,జూలై10(సమయజ్యోతి):** హైదరాబాద్ కూకట్‌పల్లి కల్తీ కల్లు ఘటనలో బాధితుల సంఖ్య 44కి చేరింది. ఈ ఘటనలో ఇప్పటి వరకు నలుగురు ప్రాణాలు కోల్పోయినట్లు- తెలంగాణ వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ తెలిపారు. ప్రస్తుతం నిమ్స్‌లో 31 మంది, గాంధీ ఆస్పత్రిలో ఆరుగురు చికిత్స పొందుతున్నట్లు- చెప్పారు. ప్రైవేట్ ఆస్పత్రుల్లో మరో ఏడుగురికి చికిత్స అందిస్తున్నట్లు- చెప్పారు. మంగళవారం కూకట్‌పల్లి పరిధిలోని పలు కల్లు కాంపౌండ్‌లలో కల్తీకల్లు తాగి పలువురు అస్వస్థతకు గురైన విషయం తెలిసిందే.

## ఢిల్లీ సహా ఉత్తరాదిలో స్వల్ప భూ ప్రకంపనలు

### హర్యానాలోని జజ్జర్ కేంద్రంగా భూకంపం

### రిక్టర్ స్కేలుపై తీవ్రత 4.4 గా ఉన్నట్లు గుర్తింపు

**న్యూఢిల్లీ,జూలై10(సమయజ్యోతి):** దేశ రాజధాని ఢిల్లీతో పాటు ఉత్తరాదిలో పలు ప్రాంతాల్లో స్వల్ప భూకంపం వచ్చింది. గురువారం ఉదయం 9.04 గంటలకు ఢిల్లీ-ఎన్‌సీఆర్‌తో పాటు దాని సరిహద్దుల్లో ఉన్న రాష్ట్రాల్లో భూమి కంపించింది. దీని తీవ్రత 4.4 గా ఉన్నదని నేషనల్ సెంటర్ ఫర్ సీస్మోలజీ వెల్లడించింది. భూకంప కేంద్రం హర్యానాలోని జజ్జర్‌లో ఉన్నదని తెలిపింది. భూమి అంత ర్భాగంలో 10 కిలో మీటర్ల లోతులో ప్రకం పనలు సంభవించాయని పేర్కొంది. భూకంపంతో భయం దోళనలకు గురైన ప్రజలు రోడ్లపైకి పరుగులు తీశారు. ఢిల్లీ రాజధాని పరిధిలోని నోయిడా, గజియా బాద్‌తో పాటు- హర్యానా, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్ లో కూడా భూమి కంపిం చిందని అధికారులు వెల్లడించారు. ఇలా ఉత్తర భారత వాసులను భూకంపం వణికించింది. దేశ రాజధాని ఢిల్లీ, ఎన్‌సీఆర్ సహా పలు ప్రాంతాల్లో గురువారం ఉదయం భూప్రకంపనలు సంభవించాయి. కొన్ని సెకన్ల పాటు భూమి కంపించడంతో ప్రజలు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. హరియాణా లోని ఝజ్జర్‌కు ఈశాన్యాన 3 కిలోమీటర్ల దూరంలో 10 కిలోమీటర్ల లోతున భూకంప కేంద్రం ఉన్నట్లు- జాతీయ భూకంప కేంద్రం వెల్లడించింది. ఈ ప్రాంతం పశ్చిమ ఢిల్లీకి కేవలం 51 కిలోమీటర్ల దూరంలోనే ఉంటుంది. దీంతో దేశ రాజధానిలో ప్రకంపనలు భారీగానే చోటు చేసుకున్నాయి. రాజస్థాన్, ఉత్తర్ ప్రదేశ్ సహా పలు రాష్ట్రాల్లోనూ భూమి కంపించింది. గతంతో పోలిస్తే ఈసారి ప్రకంపనల తీవ్రత కాస్త ఎక్కువగానే ఉన్నట్లు- తెలుస్తోంది. భూమి కంపించడంతో అనేక చోట్ల ప్రజలు, కార్యాలయాల్లో పని చేసే ఉద్యోగులు బయటకు పరుగులు తీశారు. ఇప్పటివరకు ఎలాంటి ఆస్తి, ప్రాణ నష్టం సంభవించ లేదని అధికారులు తెలిపారు. మరోవైపు, ఢిల్లీలో బుధవారం నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీనికి తోడు ఇప్పుడు ప్రకంపనలు చోటు చేసుకోవడంతో స్థానికులు ఆందోళన చెందుతున్నారు. అటు ఎన్డీఆర్ఎఫ్ దీనిపై అడ్వైజరీ జారీ చేసింది. ప్రజలు ఆందోళనకు గురికావొద్దని, ఇలాంటి సమయాల్లో లిఫ్టుకు బదులుగా మెట్లు దిగి కిందకు రావాలని సూచించింది.

# చైనాలో అధికార మార్పిడి తప్పదా

మొదటిపేజీ తరువాయి

**బీజింగ్,జూలై10(సమయజ్యోతి):** చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌కు అధ్యక్ష బాధ్యతల నుంచి తొలగిపోతున్నారన్న వార్త ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. ఆయన అధికారం నుంచి తప్పుకోబోతున్నారనే ఊహా గానాలు జోరందుకున్నాయి. కొంత కాలంగా జిన్‌పింగ్ బహిరంగ కార్యక్రమాలకు దూరంగా ఉండటం, బ్రిక్స్ సమావేశానికి హాజరు కాకపోవడం ఈ అనుమానాలకు బలం చేకూర్చాయి. ఈ క్రమంలో చైనా అధ్యక్షుడు జిన్ పింగ్ అధికారాన్ని వీడబోతున్నారనే ఊహాగానాలు ఊపందుకున్నాయి. నియంతృత్వ పోకడలతో చైనా మొత్తాన్ని తన గుప్పిట్లో పెట్టుకున్న జిన్‌పింగ్ ఇప్పుడు ఎందుకు అనూహ్యంగా తప్పుకుంటున్నారన్నది అంతు చిక్కట్లేదు. చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ అధి కారాన్ని వీడబో తున్నారనే ఊహా గానాలు, అంతర్జా తీయ మీడియా వర్గాల్లో తీవ్ర చర్చనీ యాంశంగా మారాయి. దశాబ్దానికి పైగా చైనా రాజకీయాలను శాసిస్తున్న జిన్‌పింగ్, తన పాలనా పగ్గాలను నెమ్మదిగా కమ్యూనిస్టు పార్టీలోని కీలక విభాగాలకు బదిలీ చేస్తున్నారన్న వార్తలు వినిపిస్తున్నాయి. ఇటీవలి కాలంలో జిన్‌పింగ్ పలు కీలక అంతర్జాతీయ సమావేశాలకు, దేశీయ అధికారిక కార్యక్రమాలకు దూరంగా ఉండటం ఈ ఊహాగానాలకు బలం చేకూరుస్తోంది. బ్రెజిల్‌లో జరిగిన బ్రిక్స్ సదస్సుకు ఆయన గైర్హాజరయ్యారు. గత 12 ఏళ్లలో ఆయన బ్రిక్స్ సమావేశానికి హాజరుకాకపోవడం ఇదే మొదటిసారి. చైనాలో జిన్‌పింగ్ తనదైన ముద్ర వేశారు. ఓ నియంతగా పేరు తెచ్చు కున్నారు. అదే సమయంలో చైనాను అగ్రస్థానంలో నిలిపేందుకు అనేక సంస్కరణలు చేపట్టారు. షీ జిన్‌పింగ్ 2012లో చైనా కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించారు. అప్పటి నుండి ఆయన తన అధి కారాన్ని పటిష్టం చేసు కోవడానికి వ్యూహాత్మకంగా అడుగులు వేశారు. తన పాలన ప్రారంభంలోనే అగ్రశ్రేణి నాయకుల నుంచి చిన్న ఉద్యోగుల వరకు అందరినీ లక్ష్యంగా చేసుకున్నారు. భారీ ఎత్తున అవినీతి వ్యతిరేక ప్రచారాన్ని ప్రారం భించారు. ఇది పార్టీలో తన ప్రత్యర్థులను తొలగించి, తన పట్టు నిలుపు కునేందుకు సహాయపడింది. జిన్‌పింగ్ తనకు అనుకూలంగా 2018లో రాజ్యాంగాన్ని సైతం సవరించారు. అధ్యక్ష పదవికి ఉన్న రెండు- పదవీకాలాల పరిమితిని తొలగించారు. ఇది ఆయనకు జీవితకాల అధ్యక్షుడిగా ఉండే అవకాశాన్ని కల్పించింది. ఈ చర్య ద్వారా ఆయన అధికారాన్ని తన గుప్పిట్లో శాశ్వతంగా ఉంచుకునేందుకు ప్రయత్నిస్తున్నారని అర్థమైంది. అందుకే ఆయన ఓ నియంతలా పేరు తెచ్చు కున్నారు. చైనా చరిత్రలో మావో జెడాంగ్ తర్వాత అత్యంత శక్తివంతమైన నాయకుడిగా మారారు. శాశ్వత అధ్యక్షుడిగా ఉండేందుకు జిన్‌పింగ్ రాజ్యాంగ నిబంధనలను మార్చు కున్నప్పటికీ, ఇప్పుడు ఆయన అధి కారాన్ని వదులుకునేందుకు సిద్ధమయ్యారనే వార్తలు ఆసక్తి రేపుతు న్నాయి. అయితే దీని వెనుక అనేక కారణాలు ఉన్నాయి. ఆయన తీసుకున్న పలు నిర్ణయాలు చైనా ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపిస్తు న్నాయి. ప్రస్తుతం చైనా ఆర్థిక వ్యవస్థ అనేక సవాళ్లను ఎదుర్కొంటోంది. నిర్మాణ రంగం సంక్షోభంలో ఉంది. యువతకు ఉద్యోగాలు లేవు. ప్రభుత్వ అప్పులు పెరిగి పోతున్నాయి. అంతర్జా తీయ వాణిజ్య ఉద్రిక్తతలు ఆర్థిక వృద్ధిపై తీవ్ర ప్రభావం చూపిస్తున్నాయి. ఆర్థిక సవాళ్లకు సమర్థవంతమైన పరిష్కారాలు కను గొనడంలో జిన్‌పింగ్ విఫలమ య్యారనే విమర్శలు పార్టీలోనే పెరుగు తున్నాయి. జిన్‌పింగ్ అధికారాన్నంతటినీ కేంద్రీకృతం చేశారు. తన గుప్పిట్లో ఉంచుకున్నారు. ఇది పార్టీలో అసమ్మతి రాజేసింది. మాజీ నాయకులు, సీనియర్ పార్టీ సభ్యులు జిన్‌పింగ్ నిర్ణయాలపై అసంతృప్తితో రగిలిపోతున్నారు. పార్టీలోని వివిధ వర్గాల నుంచి తీవ్ర ఒత్తిడి రావడం వల్లే, జిన్‌పింగ్ తలొగ్గి ఉండొచ్చనే ఊహాగానాలు విని పిస్తున్నాయి. చైనాలో అధికార మార్పిడి ప్రపంచంలోని ఇతర ప్రజాస్వామ్య దేశాల్లో జరిగే సాధారణ ఎన్నికల ప్రక్రియకు పూర్తి విరుద్ధంగా ఉంటుంది. అన్ని ప్రభుత్వ సంస్థలు, సైన్యం, న్యాయవ్యవస్థ, మీడియా... ఇలా అన్నీ పార్టీ నియంత్రణలోనే పనిచేస్తాయి. పార్టీ నాయకుల ఎంపిక, పదవీ విరమణ వంటి నిర్ణయాలు పార్టీలోని అత్యున్నత స్థాయి కమిటీలైన పొలిట్‌బ్యూరో, దాని స్టాండింగ్ కమిటీలే తీసుకుంటాయి. ఒకవేళ జిన్‌పింగ్ వైదొలిగితే ఆయన స్థానంలో ఎవరు బాధ్యతలు తీసుకుంటా రనేదానిపై స్పష్టత లేదు. జిన్‌పింగ్ వారసుడిగా బాధ్యతలు చేపట్టే అవకాశం ఉన్నవాళ్లలో ప్రస్తుతం చైనా ప్రధానిగా లీ కియాంగ్ ముందున్నారు. జిన్‌పింగ్‌కు అత్యంత సన్నిహితుడు, నమ్మకస్తుడు. లీ కియాంగ్ తో పాటు- డింగ్ జుయె జియాంగ్ పేరు కూడా ప్రముఖంగా వినిపిస్తోంది. చైనాలో అధికార మార్పిడి ప్రక్రియ చాలా రహస్యంగా సాగుతుంది. ఒకవేళ జిన్‌పింగ్ అధికారం నుంచి తప్పుకుంటే, అది చైనా రాజకీయాల్లో ఒక కొత్త అధ్యాయానికి నాంది పలుకుతుంది.

# నిస్వార్థ రాజకీయ నాయకుడు జిజేఆర్

## - కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ జిల్లా నాయకుడు గోటికార్ కిషన్ జీ

**మంథని ప్రతినిధి, సమయజ్యోతి, జూలై 10:** నిస్వార్థ రాజకీయ నాయకుడు స్వర్గీయ గీట్ల జనార్ధన రెడ్డి అని కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ జిల్లా నాయకుడు గోటికార్ కిషన్ జీ, ప్రముఖ న్యాయవాది కే రఘోత్తం రెడ్డి లు అన్నారు.గురువారం శాసన మండలి మాజీ సభ్యుడు గీట్ల జనార్ధన రెడ్డి జయంతిని పురస్కరించుకొని మంథని మార్కెట్ కమిటీ ప్రాంగణంలో గల జనార్ధన రెడ్డి విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ జిల్లా నాయకుడు గోటికార్ కిషన్ జీ, మంథని బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు కే రఘోత్తం రెడ్డి లు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంథని నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా తీర్చిదిద్దాలని పరితపించిన నాయకుడు ఆయన అని అన్నారు. మంథని కి వ్యవసాయ మార్కెట్ కమిటీ తీసుకువచ్చిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. రాజకీయాలకు దూరమైన తర్వాత సాహితీవేత్తగా మారి ఎన్నో పుస్తకాలు రచించారన్నారు. రాజకీయ నాయకునిగా, సాహితీవేత్తగా, సమాజ సేవకుడిగా, పర్యావరణ పరిరక్షకుడిగా ఆయన సేవలు వెలకట్టలేనివి అన్నారు.



# నోయిడా కెమికల్ ఫ్యాక్టరీలో అగ్నిప్రమాదం

**నోయిడా,జూలై10(సమయజ్యోతి):** నోయిడా సెక్టార్ 8లోని ఒక రసాయన కర్మాగారంలో భారీ అగ్నిప్రమాదం జరిగింది. దీంతో ఫ్యాక్టరీ ఆవరణ నుండి పెద్ద ఎత్తున దట్టమైన పొగలు ఎగసిపడటంతో స్థానిక ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురియ్యారు. భారీగా మంటలు చెలరేగుతుండటంతో వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. దీంతో అగ్నిమాపక దళాలు హుటాహుటినా సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలను ప్రారంభించాయి. అగ్నిమాపక దళం తీవ్రంగా శ్రమించి మంటలను అదుపులోకి తెచ్చినట్లు- అధికారులు తెలిపారు. ఈ అగ్నిప్రమాదంలో నలుగురు కార్మికులు గాయపడ్డారు. పోలీసులు కూడా సంఘటనా స్థలానికి చేరుకుని గాయపడిన కార్మికులను చికిత్స కోసం సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఘటనాస్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.

# బూతు లెవల్ అధికారులకు శిక్షణా

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

ఓటర్ జాబితా నవీకరణ, బి ఎల్ ఓలా విధులు, సౌకర్యాల కల్పన, ఓటర్ చైతన్యం, ఓటర్ నమోదు, ఓటర్ గుర్తింపు కార్డుల పంపిణీ అంశాలపై రాజన్న సిరిసిల్ల పట్టణం పద్మనాయక ఫంక్షన్ హాల్ లో ఆర్డీవో సిహెచ్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో శిక్షకులు పాతూరు మహేందర్, బూత్ లెవెల్ అధికారులకు, పర్యవేక్షకులకు, శిక్షణా నిర్వహించారు. కార్యక్రమంలో తాసిల్దారులు ఉప తాసిల్దారులు పాల్గొన్నారు.




# ఎనిమిదవ కాలనీలో ఘనంగా గురు పూర్ణిమ

**కమాన్ పూర్ సమయజ్యోతి జూలై 10.** భారతీయ జనతా పార్టీ మండల శాఖ అధ్యక్షులు ఆకుల శశి కుమార్ ఆధ్వర్యంలో గురువారం గురుపూర్ణిమ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీవాణి హైస్కూల్ కరస్పండెంటే గూళ్ల లక్ష్మణ్ కుమార్ కి శాలువా తో సన్మానం చేయటం జరిగింది,అనంతరం మండల అధ్యక్షులు మాట్లాడుతు ,గురువును మించిన దైవం,లేదు అన్ని పెద్దలు చెప్పిన మాటలను గుర్తు చేస్తూ గురు బ్రహ్మ గురు విష్ణు గురుదేవో మహేశ్వరహ గురు సాక్షాత్ పరః బ్రహ్మ తస్మయిశ్రీ గురవేనమః కాబట్టి విద్యార్థిని విద్యార్థులు క్రమశిక్షణ తో చదువు కొని ఉన్నత స్థాయికి ఎదగ్గాలని గురువును గౌరవించటం నేర్చుకో వాలి, అన్ని మాట్లడటం జరిగింది ఇట్టి కార్యక్రమం లో బీజేపీ సీనియర్ నాయకులు మూకిరి రాజు, ఆకుల కుమార్, పొట్ల వెంకటేష్, లింగం నాయక్, దాసరి శ్రీనివాస్, గంధం శంకర్, అంకం కుమార్,జంజర్ల శ్రీనివాస్, అనిల్ కుమార్, నాగేంద్రం, దావ రాజిరెడ్డి, దూదపాక కుమార్, అఖిల్, గణేష్, ప్రిన్సిపాల్ మానస, ఉపాధ్యాయని ఉపాధ్యాయు లు విద్యార్థులు పాలు గోనటం జరిగింది.




# శ్రీశైలం జలాశయానికి భారీగా వరద

## మూడు గేట్లు ఎత్తి నీటి విడుదల

**శ్రీశైలం,జూలై10(సమయజ్యోతి):** కృష్ణ బేసిన్‌కు వరద ప్రవాహం యధావిధిగా కొనసాగుతుంది. శ్రీశైలం జలాశయానికి 1,62 వేల క్యూసెక్కుల ఇన్ ఫ్లో కొనసాగుతుండగా శ్రీశైలం ప్రాజెక్టు ఎగువన ఉన్న జూరాల12 సుంకేసుల ప్రాజెక్టు 13 గేట్లను ఎత్తి దిగువ శ్రీశైలంకు నీటిని వదులుతున్నారు. శ్రీశైలం జలాశయంనకు లక్ష అరవై వేల క్యూసెక్కుల ఇన్ ఎ÷-లో కొనసాగుతుండడంతో ప్రాజెక్ట్ మూడు గేట్లను ఎత్తి దిగువ నాగార్జునసాగర్ ప్రాజెక్టు వైపుకు 81 వేల క్యూసెక్కులు కుడి ఎడమ గట్టు జల విద్యుత్ ఉత్పత్తి ద్వారా మరో 67 వేల క్యూసెక్కుల నీటిని వదులుతుండడంతో నాగార్జునసాగర్ కు మొత్తం 1లక్ష 48 వేల క్యూసెక్కుల నీటిని వదులు తున్నారు. ఎగువ కర్ణాటక మహారాష్ట్ర ను కురుస్తున్న వర్షాలకు జూరాల ఎగువన ఉన్న అలమట్టి నారాయణపూర్ ప్రాజెక్టులకు ఇన్ ఎ÷-లో సాగుతుంది. నారాయణపురం డ్యాం నుంచి జూరాల ప్రాజెక్టుకు ఒక లక్ష పదివేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో కొనసాగుతున్నడంతో 12 గేట్ల ఎత్తి శ్రీశైలం వైపుకు వెళుతున్నారు. జూరాలలో ఎగువ దిగువ విద్యుత్ కేంద్రాల ద్వారా ఉత్పత్తి అనంతరం మరో 29వేల కేశకులను వదులుతున్నారు. సుంకేసుల బ్యారేజ్ కి ఎక్కువ తుంగభద్ర నది నుంచి 55 వేల క్యూసెక్కుల ఇన్ ఎ÷-లో వస్తుంది. దీంతో ప్రాజెక్ట్ అధికారులు 13 గేట్లను ఎత్తి దిగువ శ్రీశైలం వైపుకు 52 వేల క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు. శ్రీశైలం ప్రాజెక్టుపై ఆధారపడిన కల్వకుర్తి ఎత్తిపోతల పథకం ద్వారా 1600 కి శక్తుల నీరు ఎత్తిపోస్తుండగా... రాయలసీమకు పోతిరెడ్డిపాడు ద్వారా 20వేల క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు. శ్రీశైలం జలాశయంలో 215 టీఎంసీలకు గాను ప్రస్తుతం 202 టిఎంసిల మేర నీరు నిలువ ఉంది. అడుగులలో 885 అడుగులకు గాను 882.70 అడుగులలో నీరు నిల్వ ఉంది. ప్రాజెక్టులో ఇంతే స్థాయిలో నీటిని నిలువ ఉంచుతూ శ్రీశైలం ప్రాజెక్టు గేట్లు- ఎగువ నుంచి వస్తున్న వరద ప్రవాహానికి అనుగుణంగా గేట్లు- తెరుస్తూ మూస్తూ వస్తున్నారు. గురువారం మూడు గేట్లను ఎత్తి నీటిని విడుదల చేస్తున్నారు. మరో వారం రోజుల పాటు- ఇదే మోతాదులో కృష్ణా బేసిన్ కు వరద కొనసాగే అవకాశాలు ఉన్నట్లు- అధికారులు అంచనా వేస్తున్నారు.

# గురుగ్రామ్‌లో కుంభవృష్టి

## రహదారులు జలమయం..

## ఇంటికే పరిమితమైన జనం

**న్యూఢిల్లీ,జూలై10(సమయజ్యోతి):** భారీ వర్షాలతో గురుగ్రామ్ జలమయం అయింది. పలు ప్రాంతాలలో మోకాలి లోతు నీళ్లు నిలిచాయి. దీనితో వేలాది మంది ఇళ్లకు పరిమితం కావల్సి వచ్చింది. గురువారం గురుగ్రామ్‌లో అధికారులు జాగ్రత్త చర్యలకు సూచనలు వెలువరించారు. కార్పొరేట్ ఆఫీసులు, ప్రైవేటు- సంస్థల ఉద్యోగులు ఇంటి నుంచే పనికి దిగారు. ఈ ఆకాశహార్మాల నగరంలో అనేక చోట్ల నీరు నిలిచిపోయింది. ట్రాఫిక్ ఆగింది. నగరపు దక్షిణ ప్రాంతపు రహదారిపై బీరు సీసాలతో వెళ్లుతున్న ట్రక్కు గుంతలు పడ్డ రోడ్డులో కూరుకుపోయింది. దీనితో బీరు బాటిల్స్‌ను రక్షించుకునేందుకు డ్రైవర్ ప్రయత్నించాల్సి వచ్చింది. ఘటనలో ఎవరూ గాయపడలేదు. ప్రాంతానికి చేరుకున్న క్రేన్ సాయంతో అతి కష్టం మీద ట్రక్కును పైకి లాగారు. పలు స్కూళ్లకు సెలవులు ప్రకటించారు. కొన్ని ప్రైవేటు- విద్యాసంస్థలు ఆన్‌లైన్ క్లాసులు నిర్వహించాయి. బుధవారం రాత్రి ఏడు గంటల ప్రాంతంలో వర్షం ఆరంభం అయింది. రాత్రింతా పడుతూనే ఉంది. 12 గంటల వ్యవధిలో నగరంలో 133 మిమిల వర్షపాతం రికార్డు అయిందని వాతావరణ శాఖ తెలిపింది. ఈ ప్రాంతానికి ఐఎండి ఆరంజ్ అలర్ట్ వెలువరించింది. ఇక్కడి జాతీయ రహదారులలో ఆరు ఏడు కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జాం అయింది. మున్సిపల్ కార్పొరేషన్ సిబ్బంది సరిగ్గా పనిచేయడం లేదని, అందుకే పల్లపు ప్రాంతాలు జలమయం అయ్యాయని నగర ప్రజలు సామాజిక మాధ్యమాల ద్వారా ఆగ్రహం వ్యక్తం చేశారు. దుస్థితిని తెలిపే ఫోటోలను పెట్టారు. హర్యానాలోని ఇతర ప్రాంతాలు అంబాలా, హిసార్, కర్నాల్ , రొహతక్ , భివానీలలో కూడా భారీ వర్షాలు పడ్డాయని అధికారులు తెలిపారు.

# ప్రతి ఇంటిలో తడి చెత్త పొడి చెత్త వేరు వేరు చేయాలి

## - మంథని మున్సిపల్ కమిషనర్ సిహెచ్. వెంకన్న

**మంథని ప్రతినిధి, సమయజ్యోతి, జులై 10:** ప్రతి ఇంటిలో తడి చెత్త, పొడి చెత్త వేరు వేరు చేసి కాంపోస్టు ఎరువు తయారు చేసే విధంగా సహకరించాలని మంథని మునిసిపాలిటీ కమిషనర్ సిహెచ్. వెంకన్న ప్రజలను కోరారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న 100 రోజుల కార్యచరణ ప్రణాళిక కార్యక్రమాన్ని గురువారం గంగపురి 4వ వార్డు లో నిర్వహించారు. ఈ సందర్భంగా మంథని మునిసిపాలిటీ కమిషనర్ సిహెచ్. వెంకన్న మాట్లాడుతూ ప్రజల్లో అవగాహన కల్పించడానికి ఇల్లు ఇల్లు, గల్లి గల్లి తిరిగి ప్రచారం నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమానికి వార్డులోని ప్రతి ఒక్కరు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వార్డ్ ఇన్చార్జిలు జితేందర్, శ్రీనివాస్, శివ, సదయ్య, చిరంజీవి సీఏ లు లావణ్య, శ్యామల, స్రవంతి, ఆశ వర్కర్ శ్రీదేవి, యువజన నాయకులు ఎరుకల రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

దక్షిణ మధ్య రైల్వే
Follow us on X @SCRailwayindia
ద.మం. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in పై చూడవచ్చును
టెండర్ నోటీసు
PUB/0826/25
భారత అధ్యక్షుడు, సీనియర్ డివిజన్ సిగ్నల్ & టెలికాం ఇంజనీర్, హైదరాబాద్ డివిజన్, సౌత్ సెంట్రల్ రైల్వే తరపున, సికింద్రాబాద్ 11.08.2025 యొక్క 11:30 గంటల వరకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా ఈ క్రింది పనుల కోసం ఓపెన్ టెండర్లను ఆహ్వానిస్తుంది.
Sl. నెం: 1, టెండర్ నెం: Y/sg/36/2025-26/15, టెండర్ డేటింగ్: 08.07.2025, పని పేరు: 18 ఎలక్ట్రానిక్ ఇంటర్‌లాకింగ్ (ఎల్) వ్యవస్థల కోసం వార్షిక నిర్వహణ ఒప్పందం GLY, BABR, SHNR, FM, BDVL,UR, TMX, MBNR, DTP, GJWL,MDK, JCL, JKTP, JKAR, MNDK, MRKL,MED, BMO, GDPL, AKE and MOB స్టేషన్లు హైదరాబాద్ డివిజన్‌లో నాలుగు సంవత్సరాల కాలానికి, సుమారు విలువ రూ.78657015.80 EMD రూ: 543300
Sl. నెం. 2, టెండర్ నెం. Y/sg/36/2025-26/16, టెండర్ డేటింగ్: 08.07.2025, పని పేరు: హైదరాబాద్ డివిజన్: IP-MP-LS ఏర్పాటు, సుమారు విలువ రూ: 38941-970.22 EMD రూ .: 344700.00
సీనియర్ డివిజనల్ సిగ్నల్ టెలికాం & ఇంజనీర్/హైదరాబాద్
A1027
మరింత టెండర్ షరతులు/వివరాల కోసం మరియు టెండర్ పత్రాలను డౌన్ లోడ్ చేయడానికి, దయచేసి వెబ్‌సైట్‌ను https://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in వద్ద సందర్శించండి

## గురువును గుర్తించుకొని గౌరవించు కొవాలి -ఎమ్మెల్సీ డాక్టర్ అంజిరెడ్డి

**సమయజ్యోతి న్యూస్ రామచంద్రాపురం**

గురు పౌర్ణమి సందర్భంగా పటాన్ చేరు నియోజకవర్గం రామచంద్రాపురం సాయినగర్ కాలనీ లోని స్థానిక పంచముఖ హనుమాన్ ఆలయం పూజారులను జిల్లా బీజేపీ అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి ఉమ్మడి మెదక్ నిజాంబాద్ ఆదిలాబాద్ కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ డాక్టర్ అంజి రెడ్డితో కలిసి సన్మానించి మొక్కలను అందచేశారు ఈ సందర్భంగా అంజిరెడ్డి మాట్లాడుతూ మనిషి పుట్టినప్పటి నుంచి మరణించేదాకా ప్రతి అడుగులోనూ ప్రతిక్షణంలోనూ ఏదో క్రొత్త విషయాన్ని నేర్చుకుంటూనే ఉంటాడని అతడు నేర్చుకునే ప్రతి అంశం వెనుక గుప్తంగా ఒక గురువు దాక్కునే వుంటాడు కానీ ఆ గురువుని మనమందరం ప్రత్యక్షంగా చూడగలిగేది తరగతి గదిలో విద్యనభ్యసించినప్పుడే అని అన్నారు కానీ తను నేర్చుకునే ప్రతి అంశంలో దాగి ఉన్న గురువును కూడా గుర్తుంచుకుని గౌరవించుకోవడం మనందరి బాధ్యత అని అన్నారు కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీ అదేల్లి రవీందర్ వెంకట్ నర్సింహారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు ప్రతాప్ రెడ్డిఅమీన్ పూర్ మున్సిపల్ అధ్యక్షులు అనిల్ చారి బొల్లారం అధ్యక్షులు ఆనంద్ కృష్ణ రెడ్డి గుమ్మడిదల అధ్యక్షులు ఐలేష్ వెంకటేష్ మరియు జిల్లా రాష్ట్ర నాయకులు బిజెవైఎం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



## సిరిసిల్ల కాంగ్రెస్ ఇంచార్జి మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

ముస్తాబాద్ మండల కేంద్రంలో ఏళ్ల బాల్రెడ్డి, పట్టణ అధ్యక్షుడు గజ్జల రాజు ఆధ్వర్యంలో కేకే మహేందర్ రెడ్డి జన్మదినాన్ని వేడుకగా జరిపారు. ఎఎంసి చైర్మన్ తలారి రాణి నర్సింహులు, వైస్ చైర్మన్ రామ్ రెడ్డి, డైరెక్టర్లు, నాయకులు కొండం రాజిరెడ్డి, మండల గ్రామ నాయకులతోపాటు కార్యకర్తలు పాల్గొన్నారు.



## టైగర్ గ్రూప్ జిల్లా ఉపాధ్యక్షుని పుట్టిన రోజు సందర్భంగా పలువురి రక్తదానం

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిది ఆదిలాబాద్**

ఆదిలాబాద్ జిల్లాలోని టైగర్ గ్రూపు ఉపాధ్యక్షుడు లింగంపల్లి శశికాంత్ పుట్టిన రోజు ఘనంగ నిర్వహించారు, ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు, అదే విధంగా పలువురు యువత రక్తదానం చేశారు, రక్తదానం చేసిన వారిలో అధ్యక్షులు గోపాల్ రంజిత్ చరణ్ రిషి సతీష్ ఆకాష్ దినేష్ ఆశిష్ ఆయన్ ఉన్నారు, ఈ సందర్భంగా శశికాంత్ మాట్లాడుతూ నాకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు రక్తదానం చేయడం వలన వేరే అవసరము ఉన్న వ్యక్తి ప్రాణాలు కాపాడే అవకాశం ఉంటుందని ఇది చాలా మంచి విషయం అని తెలిపారు



## కేకే మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

సిరిసిల్ల నియోజకవర్గంలో గురువారం కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. సిరిసిల్ల పట్టణంలో కేకే మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకల్లో పార్లమెంటరీ కో కన్వీనర్ చక్రధర్ రెడ్డి, సహచర, అనుచరగణంతో పాల్గొన్నారు.



## పాత్రికేయుడు గర్దాస్ ప్రసాద్ కుటుంబానికి చలిమెడ ఆర్థిక సాయం

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

బిఆర్ఎస్ వేములవాడ నియోజకవర్గ బాధ్యులు చల్మెడ లక్ష్మీనరసింహారావు, నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డితో కలిసి, గురువారం సిరిసిల్ల పట్టణంలో పాత్రికేయుడు గర్దాస్ ప్రసాద్ కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలిపి, అనంతరం 20వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు రామతీర్థపు రాజు, మాజీ కౌన్సిలర్ లు నిమ్మశెట్టి విజయ్, గోలి మహేష్, జోగిని శంకర్, సిరిసిల్ల మాజీ కౌన్సిలర్లు గంట్యాల శ్రీనివాస్, కల్లూరి రాజు, సత్తర్ నాయకులు మాడిశెట్టి కృపాల్, దేవరాజు పాల్గొన్నారు.



# విద్యార్థులే విశ్వవిద్యాలయానికి బ్రాండ్ అంబాసిడర్లు - జిల్లా కలెక్టర్

**సమయజ్యోతి న్యూస్ నిర్మల్ బ్యూరో**

**జూలై 10.**

జిల్లా కలెక్టర్ నిర్మల్ అభిలాషా అభినవ్ గురువారం బాసర్‌లోని ఆర్‌జియుకెటి (రాజీవ్ గాంధీ నాలెడ్జ్ టెక్నాలజీస్ విశ్వవిద్యాలయం)ని సందర్శించారు. ఈ సందర్భంగా, ఆమె వైస్-ఛాన్సలర్ ఛాంబర్‌లో అధికారులు మరియు బోధనా సిబ్బందితో సమావేశమై విద్యార్థులకు అందించే బోధన మరియు సౌకర్యాలను సమీక్షించారు. అడ్మిషన్ ప్రక్రియ మరియు అభివృద్ధి పనుల పురోగతిపై అధికారుల నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు అందించాలని ఆమె కోరారు. అడ్మిషన్ ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా నిర్వహించాలని ఆమె సూచించారు. బోధనేతర సిబ్బంది సమర్థవంతంగా పనిచేయాలని ఆమె కోరారు. తరువాత, విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడిన కలెక్టర్, బాసర ఐఐఐటి దేశానికి గర్వకారణమని, విద్యార్థులు విశ్వవిద్యాలయానికి బ్రాండ్ అంబాసిడర్లని అన్నారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి ఆమె అడిగారు. బోధన, బోధనేతర అంశాలలో



సమీక్షలు నిర్వహించి సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆమె అధికారులను ఆదేశించారు. వర్క్‌షాప్‌లు, విద్యా కార్యక్రమాల స్థితిగతులపై సమీక్ష నిర్వహించిన కలెక్టర్, నైపుణ్యాభివృద్ధి ప్రధాన దృష్టితో విద్యను నిర్వహించాలని అన్నారు. గేట్, సివిల్ సర్వీసెస్ వంటి పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు డిజిటల్ లైబ్రరీ సహాయంతో కోచింగ్ అందిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఆగస్టులో క్యాంటీన్‌కు కొత్త కాంట్రాక్టర్‌ను నియమిస్తామని, క్యాంటీన్ విస్తరణతో పాటు పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులను ఆదేశించారు. హాస్టళ్లు, తరగతి గదులు, మరుగుదొడ్లు శుభ్రంగా ఉంచాలని ఆమె సూచించారు. తరువాత, కలెక్టర్ విశ్వవిద్యాలయ ప్రాంగణాన్ని పరిశీలించి, విద్యార్థులకు కల్పించిన సౌకర్యాలను పరిశీలించారు. మహిళా సంఘాల ఆధ్వర్యంలో రూ. 3.20 లక్షలతో ఏర్పాటు చేస్తున్న 'ఇందిర మహిళా శక్తి క్యాంటీన్'ను తనిఖీ చేసి, విద్యార్థుల అభిరుచికి అనుగుణంగా మంచి ఆహారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్-ఛాన్సలర్ గోవర్ధన్, ఓఎస్డీ మురళీ దర్శన్, ఇన్‌ఛార్జ్ డీఆర్‌డీఓ శ్రీనివాస్, ఆర్డీఓ కోమల్ రెడ్డి, తహశీల్దార్ పవన్ చంద్ర, ఎంపీడీఓ, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎరువులు ,విత్తనాల స్టాక్, సేల్స్ రిజిస్టర్ లను పకడ్బందీగా నిర్వహించాలి - కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

జిల్లాలో ఎరువులు , విత్తనాల స్టాక్, సేల్స్ రిజిస్టర్లను పకడ్బందీగా నిర్వహించాలని విక్రయదారులను, అధికారులను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. గురువారం ముస్తాబాద్ మండలంలోని శ్రీనివాస్ ఎరువులు, విత్తనాలు, కోరమండల్ మన గ్రోమోర్, విక్రయ దుకాణాలను, గోదాములను, ఆవునూరులోని ప్రాథమిక వ్యవసాయ సహకార కేంద్రంలను ఆకస్మికంగా కలెక్టర్ తనిఖీ చేశారు. దుకాణాల్లో ఎరువులు, విత్తనాలను పరిశీలించి వాటి వివరాలు అడిగి తెలుసుకున్నారు. శ్రీనివాస్ ఎరువులు, విత్తనాలు, కోరమండల్ మన గ్రోమోర్ విక్రయ దుకాణాలలో, ఆవునూరు లోని ప్రాథమిక వ్యవసాయ సహకార కేంద్రంలోని సేల్స్ రిజిస్టర్ మరియు స్టాక్ రిజిస్టర్ పరిశీలించి గోదాంను తనిఖీ చేయగా కోరమండల్ మన గ్రోమోర్ గోదాములో యూరియా స్టాక్ లేనట్లు గమనించి సదరు దుకాణంకు నోటీసులు జారీ చేయవలసిందిగా తెలిపారు. సదరు నోటీసులకు సరైన సంజాయిషీ సమర్పించి యూరియా స్టాక్ వెంటనే తెప్పించాలని ఆదేశించారు. నకిలీ విత్తనాలు, ఎరువులు



అమ్మితే కఠిన చర్యలు ఉంటాయని కలెక్టర్ స్పష్టం చేశారు. నాణ్యమైన విత్తనాలు మాత్రమే రైతులకు అందజేయాలని , కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు ఉంటాయని విక్రయ యజమానులను కలెక్టర్ ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జలి బేగం, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## శబరి మాత ఆశ్రమం లో గురుపూర్ణిమ వేడుకలు.

**సమయజ్యోతి న్యూస్ జూలై 10 బజార్ హత్నూర్**

బజార్ హత్నూర్ మండల కేంద్రం లోని శబరి మాత ఆశ్రమం లలో గురువారం నాడు గురుపూర్ణిమ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచే భక్తులు అందరు ఆశ్రమం వద్ద చేసి ఆశ్రమపరిసరాలను పరిశుభ్రం చేసి,ముగ్గులు వేసి అలంకరణలు చేశారు. అనంతరం భక్తి పాటలు పాడారు. ధ్వజారోహణ చేశారు. గురువు పూర్ణిమ సందర్భంగా శభరి మాతకు పూజలు చేసి, దూప, దీప నైవేద్యం లు చేసి మంగళ హారతి పట్టారు. టెంకాయలు కొట్టి భక్తి ప్రపత్తులు చాటుకున్నారు. ఈ మేరకు ఆశ్రమం వద్దకు వచ్చిన భక్తజనులకు ప్రసాద వితరణ, అన్నదానం



సమయజ్యోతి
తెలుగు దినపత్రిక

## సంపాదకీయం

# జనాభా నియంత్రణ తక్షణావశ్యకత !

ప్రతి ఏటా జూలై 11వ తేదీన 'ప్రపంచ జనాభా దినోత్సవాన్ని' నిర్వహిస్తున్నారు. ప్రపంచ జనాభా ఇప్పటికే 800 కోట్లు దాటింది. భారతదేశ జనాభా అధికారికంగా 140కోట్లకు చేరుకుంది. ఇందులో పెరుగుదలే తప్ప తక్కు ఉండదని చెప్పొచ్చు. జనాభా పెరుగుదలతో పాటు కనీస వసతులు, వనరులు లేకపోవడంతో భారతదేశం ఇంకా పేదరికంలోనే మగ్గుతోంది. ఇకపోతే ప్రపంచవ్యాప్తంగా జనాభా పెరుగుదలకు, తరుగు దలకు సంబంధించిన విషయాల గురించి ప్రజలలో చైతన్యం తెచ్చేందుకుగాను ఐక్యరాజ్యసమితి 1989వ సంవత్సరంలో ప్రపంచ జనాభా దినోత్సవాన్ని ప్రారంభించింది. జనాభా నియంత్రణ అన్నది ఎవరికి వారు నిర్దేశించుకోవాల్సిన అవసరం ఉంది. ఆయా దేశాలు తమ దేశాల వనరుల ఆధారంగా నియంత్రణ చర్యలు పాటించాలి.నియంత్రణ లేకపోవడంతో ప్రపంచ జనాభా విపరీతంగా పెరిగి పోతున్నది. పెరిగిన జనాభా వలన పలు ప్రపంచ దేశాలు తీవ్రమైన సమస్యలు ఎదుర్కొంటున్నాయి. ప్రజలకు కనీస మౌలిక సదుపా యాలు కల్పించ లేక సతమతమ వుతున్నాయి. విద్య,వైద్యం,ఆరోగ్యం, త్రాగునీరు, పారిశుధ్యం వంటి అనేక అంశాల్లో ప్రభుత్వాలు ప్రజలకు న్యాయం చేయలేక పోతు న్నాయి. పెరుగుతున్న జనాభా కారణంగా కనీస వసతుల కల్పన ఏ ప్రభుత్వాని కైనా తలకుమించిన భారంగా మారుతోంది. గృహకల్పన, అక్షరాస్యత, నిరుద్యోగం, పౌష్ఠికాహారం, ఉద్యోగ కల్పన వంటి అంశాలు విషమ సమస్యలుగా మారాయి. ప్రకృతి వైపరీత్యాలతో అనేక దేశాలు సతమతమవు తున్నాయి. చాలా దేశాల్లో ఈనాటికీ కనీస విద్య గగకుసుమంలా మారింది. ఆహార సమస్యతో అనేక దేశాలు అలమటిస్తున్నాయి. మనదేశంలో త్వరలోనే జగనగణన జరుగనుంది. ఈ క్రమంలో ఈ వానాకాల పార్లమెంట్ సమావేశంలో మన ప్రతినిధులు దీనిపై చర్చించాలి. ఇప్పటికే 140 కోట్లకు జనాభా చేరుకున్న క్రమంలో జనాభా నియంత్రణపై దృష్టి సారించాలి. లేకుంటే భారతదేశ వనరులు బతకడానికి సరిపోవు. జనభా నియంత్రణపై ప్రభుత్వం కఠిన నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంది. చైనాలాగా జనాభా నియంత్రించకపోతే రానున్నరోజుల్లో బతకడం దుర్లభంగా మారనుంది. చాలా దేశాలు దీన్ని పట్టించుకోక పోవడం వల్ల అనేకానేక సమస్యలు ఎదుర్కొంటున్నాయి. జన విస్ఫోటనంతో ఎన్ని రకాల విపరీత పరిణామాలు జరగాలో అన్నీ జరుగుతన్నాయి. పర్యావరణ విపరీత పరిస్థితుల కారణంగా అధిక వర్షాలు లేదా, అస్సలు వర్షాలు పడక పోవడం, వనరులన్నీ తగ్గిపోవడం వంటి విపరీత పరిణామాలు చూస్తున్నాం. ఆహారధాన్యాల కొరత ఏర్పడనుంది. ప్రకృతి విధ్వంసం జరిగింది. ఆరోగ్యాలు దెబ్బతింటున్నాయి. ఇలా ఎన్నో విపరీత పరిణామాలు చూస్తున్నాం. అవన్నీ అనుభవంలోకి స్తున్నాయి. ఎన్ని దుష్ప్రభావాలు కలగాలో కలుగుతున్నాయి. ఉన్న వనరుల విధ్వంసం జరిగింది. జనాలకు సరిపడా ఆహారధాన్యాలు అందడం లేదు. పంటలు తక్కువ....తినేవారు ఎక్కువయ్యారు. నిరుద్యోగం తాండవిస్తోంది. నానాటికి ప్రపంచంలో జనాభా పెరుగుతోంది. నానాటికి పెరుగుతున్న జనాభా..తద్వారా తలెత్తే దుష్పరి ణామాలను ప్రజలకు వివరించేందుకు, వారికి ఆయా సమస్యలపై అవగాహన కలిగించేందుకు పూనుకోవాలి. పల్లెలు, పట్టణాలు, నగరాలు జనంతో కిటకిటలాడుతున్నాయి. హోటళ్ళు, సినిమా హాళ్ళు, షాపింగ్ మాల్స్, కూరగాయల మార్కెట్లు, హాస్పటల్స్.. ఇలా ఒకటేమిటి బ్యాంకుల నుండి బట్టల దుకాణాల వరకు ఎక్కడ చూసినా జనం. ఇసుక వేస్తే రాలనంత మంది జనంతో ప్రతీ ప్రాంతం కిటకిట లాడుతున్నది. దీంతో నివాస స్థలాలు కూడా భారంగా మారయి. ఇల్లు అందరికీ హక్కు అన్నది పోయి అదో కలగా మిగిలింది. అగ్ర రాజ్యాలు సైతం ఆర్థికంగా అనేక సమస్యలు ఎదుర్కొంటున్నాయి... అన్నింటికి మించి ఆరోగ్య రంగంలో ముఖ్యంగా ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ విషయంలో ప్రపంచంలోని అనేక దేశాలు వెనుకబడి ఉన్నాము. ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్దేశించిన సహస్రాబ్ది లక్ష్యాలను కూడా చేరుకోలేదు. అందరికీ ఆరోగ్యం అన్న లక్ష్యానికి ఇంకా దూరంగా వుండడానికి అధిక జనాభాయే కారణం. అయితే కొన్ని అంశాలలో అంతర్జాతీయ స్థాయి వైద్యం అందిస్తున్నామని చెప్పుకుంటున్నా...నేటికీ సామాన్యులకు అది కలగానే మిగిలింది. ఫార్మా, వ్యాక్సిన్ల రంగాల్లో ముందంజ వేస్తున్నా..జనాభాకు సరిపడా అందించలేని దుస్థితిలో ప్రపంచం ఉంది. మొత్తం మీద అధికా జనాభా ప్రధానంగా ఆరోగ్యరంగం అసమానతలకు కారణంగా మారింది. ఆధునిక జీవన శైలి, వివిధ రకాల ఆహారపు అలవాట్లతో మూడు ప్రధాన సమస్యలు మానవాళిని వెంటాడుతున్నాయి. ప్రస్తుతం రక్తపోటు, షుగర్ అనేవి చాలా సాధారణంగా మారిపోయాయి. కేవలం నగరాలు, పట్టణాలు కాకుండా పల్లెల్లోనూ ఈ సమస్యలు వెంటాడుతున్నాయి. కేవలం పని ఒత్తిడి కారణంగా ఈ జబ్బులు వస్తున్నాయన్నది సుస్పష్టం. సరైన ఆహారం తీసుకోకపోవడం, చిన్నారులు ఎక్కువగా ఎలక్ట్రానిక్ పరికరాలకు అలవాటు పడడం కారణాలుగా ఉన్నాయి. భారతదేశంలో ఊబకాయం కేసులు వేగంగా పెరుగుతున్నాయి. దీని కారణంగా ప్రజలు తీవ్రమైన వ్యాధుల బారిన పడుతున్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ కూడా ఊబకాయం అనేది చిన్న సమస్య కాదని, ఇది ఒక వ్యాధిగా వృద్ధి చెందుతుందని చెప్పింది.

# ఓకే సినిమాగా బాహుబలి విడుదల

### అక్టోబర్ 31న విడుదలకు నిర్ణయం

### పదేళ్ల జ్ఞాపకాలపై రాజమౌళి సంచలన ప్రకటన

**హైదరాబాద్,జూలై10(సమయజ్యోతి):**

బాహుబలి సినిమాతో తెలుగు ఇండస్ట్రీని హాలీవుడ్ రేంజ్ కు తీసుకెళ్లిన దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి.. ఈ మూవీ అభిమానులకు సర్ ప్రైజ్ ప్రకటించారు. అద్భుతమైన విజువల్స్, పోరాట సన్నివేశాలు, భావోద్వేగాలతో సరికొత్త ప్రపంచాన్ని సృష్టించిన 'బాహుబలి' విడుదలై 10 సంవత్సరాలు పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా రాజమౌళి సోషల్ మీడియా వేదికగా ఈ మూవీ జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ.. రెండు భాగాలను కలిపి ఒకే మూవీగా తీసుకురాబోతున్నట్లు వెల్లడించారు. 'బాహుబలి: ది ఎపిక్' –టైటిల్ తో ఈ మూవీని అక్టోబర్ 31న తెలుగు, తమిళ్, హిందీ, కన్నడ, మలయాళం భాషల్లో ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు– ప్రకటించారు. యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా, దగ్గుబాటి రానా,. అనుష్క శెట్టి, తమన్నా హీరోయిన్లుగా.. రమ్య కృష్ణ, నాజర్, సత్యరాజ్ తదితరులు ప్రధాన పాత్రల్లో నటించిన ఈమూవీ తొలి భాగం 'బాహుబలి: ది బిగినింగ్' జూలై 10, 2015న విడుదలైంది. రెండో భాగం 'బాహుబలి 2: ది కన్‌క్లూజన్' 2017లో విడుదలైంది. భారతీయ సినీ చరిత్రలోనే తొలిసారి రూ.వెయ్యి కోట్లు వసూల్ చేసిన చిత్రంగా ఈ మూవీ చరిత్ర సృష్టించిన సంగతి తెలిసిందే. ఇప్పుడు రెండు భాగాలు.. ఒకే సినిమాగా వస్తున్న 'బాహుబలి: ది ఎపిక్'ను చూసేందుకు ఎదురుచూస్తున్నట్లు– మూవీ లవర్స్, అభిమానులు సోషల్ మీడియాలో కామెంట్స్ చేస్తున్నారు.

# జగన్మోహన్ రావు తదితరులకు రిమాండ్

### చర్లపల్లి జైలకు తరలించిన పోలీసులు

**హైదరాబాద్,జూలై10(సమయజ్యోతి):**

హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) అధ్యక్ష ఎన్నికలో అక్రమాల కేసులో అధ్యక్షుడు జగన్మోహన్‌రావుతో పాటు మరో నలుగురికి మల్కాజ్‌గిరి కోర్టు జ్యుడిషియల్ రిమాండ్ విధించింది. వారిని అరెస్టు చేసినట్లు సీఐడీ గురువారం ఉదయం ప్రకటన విడుదల చేసిన సంగతి తెలిసిందే. జగన్మోహన్‌రావు, శ్రీనివాస్‌రావు, సునీల్, రాజేందర్ యాదవ్, కవితకు వైద్య పరీక్షల అనంతరం కోర్టులో హాజరుపరచగా న్యాయస్థానం రిమాండ్ విధించింది. శ్రీచక్ర క్రికెట్ క్లబ్ పేరుతో జగన్మోహన్‌రావు నకిలీ పత్రాలు సృష్టించినట్లు సీఐడీ ఆరోపిస్తోంది. గౌలిపురా క్రికెట్ క్లబ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి సి.కృష్ణయాదవ్ సంతకాన్ని శ్రీచక్ర క్లబ్ ప్రెసిడెంట్ కవిత ఫోర్జరీ చేసి ఆ పత్రాలను జగన్మోహన్‌కు అందించారు. ఆ పత్రాలను ఉపయోగించి జగన్మోహన్‌రావు హెచ్‌సీఏ అధ్యక్షుడైనట్లు సీఐడీ చెబుతోంది. అలాగే అవినీతి కూడా జరిగినట్లు తేల్చింది. ఈ క్రమంలో వీరికి కోర్టు రిమాండ్ విధించింది. నలుగురిని చర్లపల్లి జైలుకు తరలించగా, కవితను చంచల్‌గూడా మహిళా జైలుకు తరలించారు.

# పెన్షన్ డబ్బుల కోసం కిరాతకం

### తల్లిని బండరాయితో మోది హత్య

**నిజామాబాద్,జూలై10(సమయజ్యోతి):**

పింఛన్ డబ్బుల కోసం తల్లిని ఓ దుర్మార్గ కుమారుడు హత్య చేసాడు. ఈ సంఘటన నిజామాబాద్ జిల్లాలోని వర్ని పోలీస్‌స్టేషన్ పరిధిలో గురువారం చోటుచేసుకుంది. వివరాలలోకి వెళితే.. స్థానికులు, పోలీసుల కథనం ప్రకారం.. మోస్రా మండలం జలాల్పూర్ గ్రామానికి చెందిన గొల్ల సాయవ్వ (57) కుమారుడు గొల్ల సాయిలు తల్లి పింఛన్ డబ్బుల విషయంలో గొడవ పడి డబ్బుల ఇవ్వకపోవడంతో తల్లిని బండరాయితో తల, ఛాతి, కడుపు మీద బలంగా కొట్టడంతో తీవ్రంగా గాయపడింది. ఇది గమనించిన చుట్టుపక్కల కాలనీవాసులు 108 అంబులెన్స్‌కు ఫోన్ చేయగా సాయవ్వను బోధన్ ప్రభుత్వాసుపత్రికి తీసుకువెళ్లి వైద్యులు పరీక్షించగా ఆమె అప్పటికే మృతి చెందిందని వైద్యులు తెలిపారు. మృతురాలి చెల్లెలు కొడుకు జెట్టి మహేష్ పోలీసులకు ఫిర్యాదు మేరకు వర్ని ఎస్ఐ మహేష్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

# భార్యను తొక్కి చంపేసిన కిరాతకుడు

**బెంగళూరు,జూలై10(సమయజ్యోతి):**

ఓ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ దారుణానికి తెగించాడు. తన భార్య మెడపై కాలుతో తొక్కి చంపేశాడు. ఈ సంఘటన బెంగళూరులో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... శ్రీనివాసపూర్‌లో పద్మజ–హరీష్ కుమార్ అనే దంపతులు నివసిస్తున్నారు. దంపతులకు ఇద్దరు పిల్లలు ఉన్నారు. భర్త ఓ సాఫ్ట్‌వేర్ కంపెనీలో పని చేస్తుండగా భార్య ఓ ప్రైవేటు– కంపెనీలో జాబ్ చేస్తోంది. హరీష్ గత కొన్ని నెలల నుంచి జాబ్ మానేసి ఇంటి వద్దే ఉంటున్నాడు. దంపతుల మధ్య గత కొన్ని రోజుల నుంచి గొడవలు జరుగుతున్నాయి. షాపింగ్‌కు వెళ్లొచ్చిన భార్యతో భర్త గొడవకు దిగాడు. దంపతులు మధ్య ఘర్షణ తారాస్థాయికి చేరుకోవడంతో భార్య గొంతునులిమిన నెట్టేశాడు. ఆమె కిందపడిన వెంటనే మెడపై కాలుతో తొక్కడంతో ఊపిరాడక భార్య ఘటనా స్థలంలోనే చనిపోయింది. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని భర్తను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

# ఎసిబికి చిక్కిన నిమ్జ్ అధికారులు

**సంగారెడ్డి,జూలై10(సమయజ్యోతి):**

జిల్లాలో అవినీతి నిరోధక శాకు రెండు పెద్ద అవినీతి తిమింగళాలు చిక్కాయి. గురువారం జహీరాబాద్ లోని నేషనల్ ఇన్వెస్ట్‌మెంట్ అండ్ మానుఫ్యాక్చరింగ్ జోన్(నిమ్జ్) అధికారులు ఎసిబి వలలో పడ్డారు. నిమ్జ్ డిప్యూటీ– కలెక్టర్ రాజు, డిప్యూటీ– తహసీల్దార్ సతీశ్ లు లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్ గా పట్టు–బడ్డారు. భూసేకరణ పరిహారం చెక్కులు ఇచ్చేందుకు లంచం అధికారులు డిమాండ్ చేయడంతో బాధితరులు ఎసిబిని ఆశ్రయించారు. దీంతో పక్క ఎ÷–లాన్ ప్రకారం.. బాధితుల నుంచి 65 వేల రూపాయలు లంచంగా తీసుకుంటు–ండగా అధికారులు రాజు, సతీశ్ లను ఎసిబి పట్టు–కుంది. ఇద్దరిని అదుపులోకి తీసుకున్న ఎసిబి అధికారులు విచారిస్తున్నారు.

# అసెంబ్లీ సమావేశాల్లో మీడియాదే కీలకపాత్ర

### –ఉభయ సభలు సజావుగా సాగడానికి సహకరించాలి
### –మీడియా సలహా కమిటీ తొలి భేటీలో స్పీకర్ ప్రసాద్ కుమార్

**హైదరాబాద్,జూలై10 (సమయజ్యోతి):**



తెలంగాణ ఉభయ సభలు సజావుగా జరగడానికి అందరూ సహకరించాలని, ముఖ్యంగా మీడియా ప్రతినిధులు ఇందులో కీలక పాత్ర పోషించాలని అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. తెలంగాణ లేజిస్లేటివ్ మీడియా అడ్వైజరీ నూతన కమిటీ– మొదటి సమావేశం గురువారం శాసనసభ భవనంలోని కమిటీ హాల్ లో జరిగింది. ఈ సమావేశంలో శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, లేజిస్లేటివ్ సెక్రటరీ డా. వి. నరసింహా చార్యులు, కమిటీ చైర్మన్ ఐరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కో చైర్మన్ పరిపూర్ణాచారి,కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ముందుగా కమిటీ– చైర్మన్, కో చైర్మన్ కమిటీ సభ్యులకు స్పీకర్, చైర్మన్, మంత్రి, సెక్రటరీలు పుషగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా స్పీకర్ ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ... తెలంగాణ లేజిస్లేటివ్ మీడియా అడ్వైజరీ నూతన కమిటీ– చైర్మన్ ఐరెడ్డి శ్రీనివాస రెడ్డి , కో చైర్మన్ పరిపూర్ణాచారి మరియు సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలియ జేశారు. ప్రజాస్వామ్యంలో కీలకమైన శాసనసభ, మండలి గౌరవం, ప్రాధాన్యతలను కాపాడుతూ మీడియా సలహా మండలి ద్వారా మీ వంతుగా సేవలను అందించడం మంచి అవకాశం అని చెప్పారు. సీనియర్ జర్నలిస్టులుగా మీరు ఎంతో అనుభవం ఉన్నవారని, ఉభయ సభలు సజావుగా జరగడానికి తమ వంతు సహకారాన్ని ఎల్లప్పుడూ అందించాలని కోరారు. మనందరం కలిసి శాసనసభ, శాసనమండలి సమావే శాలు సజావుగా జరిగి, అర్థవం తమైన చర్చల జరిగే విదంగా చేయడం ద్వారా రాష్ట్ర ప్రజలకు మంచి జరగాలని అందరి ఉద్యేశం అని వ్యాఖ్యా నించారు. శాసనసభ సమా వేశాల సమయంలోనే కాదు, ఇతర సమయాలలో కూడా శాసనసభ కు సంబంధించిన వార్తలకు తగు ప్రాధాన్యత ఇవ్వాలని మీడియాకు ఠ్లిజ్ఞప్తి చేశారు. శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ.. శాసన సభ , శాసనమండలి సమా వేశాలు సజావుగా నడవాలి అంటే మీడియా పాత్రనే కీలకమని తెలిపారు. నూతనంగా ఎన్నికైన కమిటీ– సభను హుందాగా నడవడానికి అన్ని విధాలుగా సహకారం అందించాలని, రానున్న రోజుల్లో శాసన సభ,శాసన మండలి ఒకే భవనంలోకి రాబోతున్నాయి కావున కొన్ని చేంజెస్ కూడా చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. మీడి యా కమిటీ– సభ్యులకు ఎలాంటి సహాయం కావాలన్న అన్ని వేళలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ... శాసనసభ, శాసన మండలి వ్యవ హారాలలో మీడియాకు బాధ్యతను కల్పించ డానికి, మరింత పాత్రను పోషించడానికే మీడియా అడ్వైజరీ కమిటీని నియమించినట్లు తెలిపారు. ఉభయ సభల నిర్వాహణలో అందరి సహకారాన్ని కోరారు. సమావేశాల సందర్భంగా మీడియా ప్రతినిధులకు అవసరమైన సౌకర్యాలు, వసతులపై ప్రభుత్వం నుంచి అవసరమైన సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ముఖ్యంగా సమావేశాల సందర్భంగా జారీ చేసే పాస్ ల విషయంలో కమిటీ సలహాలు, సూచనలను పరిగణనలోకి తీసుకోవడం జరుగుతుందని, మంచి వాతావరణంలో సమావేశాలు జరిగే విధంగా అందరం కలిసి పనిచేయాలని విజ్ఞప్తి చేశారు. కమిటీ– చైర్మన్ ఐరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... సమావేశాల సందర్భంగా కవరేజ్ చేసే మీడియా ప్రతినిధులందరికి పాస్ లు అందే విధంగా సూచనలను అందిస్తామని స్పష్టం చేశారు. మీడియా ప్రతినిధులకు అవసరమయ్యే సౌకర్యాలపై అందరి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని సూచనలను చేస్తామని తెలిపారు.

# పీఆర్టీయు సభ్యత్వ నమోదు

## సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కిశోర్ కుమార్

**సమయజ్యోతి న్యూస్ కృష్ణ...నారాయణపేట జిల్లా**

రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు కిశోర్ కుమార్ ఆధ్వర్యంలో గురువారం మండలంలోని పీఆర్టీయూ సంఘ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కిశోర్ కుమార్ మాట్లాడుతూ ప్రతినిత్యం అటు ఉపాధ్యాయులకు ఇటు పాఠశాలల అభివృద్ధికి పాటుపడుతున్న పీఆర్టీయూ సంఘంలో ప్రతి ఒక్కరూ సభ్యత్వాలు స్వీకరించి పీఆర్టీయూ సంఘాన్ని బలపర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు దండు శేఖర్, గౌరవ అధ్యక్షులు యన్ శివరాజ్, ప్రధాన కార్యదర్శి యం ఆర్ అజయ్, అసోసియేట్ అధ్యక్షులు అనిల్ కుమార్, మహిళా ఉపాధ్యక్షురాలు షాహీన్, జిల్లా భాద్యులు యస్ తాయప్ప,పి రాఘవేంద్ర,ఉమేష్,హనుమదాస్,పుష్ప,రేణుక దేవి మరియు కృష్ణ, హిందూపూర్, ఖాన్ దొడ్డి పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు..




# వడ్డీ , ఫైనాన్స్ వ్యాపారస్తుల డాక్యుమెంట్లు తాకట్టు వాహనాలు స్వాధీనం

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి సిరిసిల్ల**

జిల్లా వ్యాప్తంగా అనుమతులు లేకుండా అక్రమ వడ్డీ వ్యాపారం, ఫైనాన్స్ నిర్వహిస్తున్న వారిపై గురువారం పోలీసులు 20 టీమ్ లగా ఏర్పడి ఆకస్మిక తనిఖీలు నిర్వహించి, ఎనమిది మందిని అదుపులోకి తీసుకొని సుమారుగా 60 లక్షల విలువ గల వివిధ డాక్యుమెంట్లతో పాటుగా తాకట్టు పెట్టుకున్న పలు వాహనాలు(04 ద్విచక్ర వాహనాలు, ఒక ఆటో) స్వాధీనం చేసుకోవడం జరిగిందని గురువారం జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఒక ప్రకటనలో తెలిపారు. అప్పు తీసుకోవడం, ఇవ్వడం నేరం కాదు కానీ ఆర్బిఐ నియమ నిబంధనలు, తెలంగాణా మనిలెండింగ్ చట్టంలోని నిబంధనల ప్రకారం చట్టబద్ధంగా ఎవరైనా లైసెన్స్ తో అప్పులు ఇవ్వవచ్చు, తీసుకోవచ్చు కాని చట్ట విరుద్ధంగా, అధిక వడ్డీ రేట్లతో సామాన్యుల పై దౌర్జన్యం చేస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ హెచ్చరించారు.



# బోథ్ రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయండి

## కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి జిల్లా ఇన్చార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు కి వినతి

**సమయజ్యోతి న్యూస్ జూలై 10 బజార్ హత్నూర్ బోథ్**

అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా అప్పటి పిసిసి అధ్యక్షుడిగా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని, ఈ ప్రాంత ప్రజల చిరాకాల ఆకాంక్ష నెరవేర్చాలని బోథ్ నియోజకవర్గ కేంద్రంగా రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని, తరలిపోయిన కార్యాలయాలను తిరిగి బోథ్ కిరప్పించాలని తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ మరియు సాంస్కృతిక పర్యాటక శాఖ, ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జ్ మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు కి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి వినతి పత్రం సమర్పించారు,వినతిపై సానుకూలంగా స్పందించిన మంత్రి జిల్లా కలెక్టర్, సంబంధిత శాఖల అధికారులతో పూర్తి వివరాలు తీసుకొని, ముఖ్యమంత్రి కి తెలియజేస్తానని, రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకు సహకరిస్తానని హామీ ఇచ్చారు

ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాపూరావు, ఆత్మ చైర్మన్ గొర్ల రాజు యాదవ్, మెరుగు దాసు తదితరులు పాల్గొన్నారు



# గంజాయి వంటి మత్తు పదార్థాలను ఉక్కుపాదంతో తొక్కేస్తాం- ఏసిపి రవికుమార్

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి మందమర్రి**

పట్టణంలో గంజాయి వంటి మత్తు పదార్థాలను ఉక్కుపాదంతో అణిచివేసేదందుకు బెల్లంపల్లి ఏసిపి రవికుమార్ ఆధ్వర్యంలో మందమర్రి పట్టణంలో మందమర్రి సిఐ శశిధర్ రెడ్డి సర్కిల్ ఎస్ఐ లతో కలిసి మందమర్రి పోలీస్ స్టేషన్ పరిధిలోని విద్యానగర్, చెంచు కాలనీలలోని పాత నేరస్తులు, సస్పెక్ట్ షీటర్లు, రౌడీషీటర్లు, సంఘ విద్రోహక శక్తుల ఇళ్లపై ఆకస్మిక దాడులు, తనిఖీలు చేపట్టి వారి జీవనశైలిని ప్రస్తుత స్థితిగతులను అడిగి తెలుసుకోని కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా బెల్లంపల్లి ఏసిపి రవికుమార్ మాట్లాడుతూ పదేపదే నేరాలు, చట్ట వ్యతిరేక చర్యలు చేస్తూ శాంతి భద్రతలను విఘాతం కలిగిస్తున్న వారిపై, పాత నేరస్తుల కదలికలను ఎప్పటికప్పుడు గమనిస్తు పోలీసులు నిఘా వేసి ఉంచుతామని అన్నారు. ఈనాటి చాలామంది యువకులు తప్పుడు దారినే ఎన్నుకుంటున్నారని తప్పుడు దారి పట్టించే గంజాయి అమ్మకం, రవాణా, వినియోగం వంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలను పూర్తిగా నిర్మూలించడమే మా పోలీసుల లక్ష్యం అని అన్నారు. ఎవరైనా గంజాయి వంటి మత్తు పదార్థాల వాడకాన్ని ప్రోత్సహించినా, అమ్మినా చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని



హెచ్చరిస్తున్నామని అన్నారు. రౌడీ షీట్ ఉన్నవారు గతాన్ని వదిలిపెట్టి మంచిగా ఉండాలని సమాజంలో గౌరవప్రదమైన జీవితం గడపాలని మీ పిల్లల భవిష్యత్తును నాశనం చేయవద్దని అన్నారు. మా హెచ్చరికలను లైట్ గా తీసుకొని మళ్లీ నేర ప్రవృత్తిని పునరావృతం చేస్తే పీడీ యాక్ట్ నమోదు చేస్తామని హెచ్చరించామని అన్నారు. అనంతరం మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డి ఆధ్వర్యంలో మందమర్రి పాత బస్టాండ్ ప్రాంతంలో నాకాబందీ నిర్వహించి సరైన పత్రాలు, నంబర్ ప్లేట్లు లేని వాహనాలను గుర్తించి సీజ్ చేశామని అదేవిధంగా కార్లకు పరిమితికి మించి అమర్చిన బ్లాక్ ఫిల్మ్‌లను తొలగించి యజమానులకు జరిమానాలు విధించామని ఇలాంటి వాహనాలను నేరస్తులు తమ కార్యకలాపాలకు వినియోగించే అవకాశం ఉన్నందున ఈ తనిఖీలు చేపట్టామని అన్నారు.ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ కోసం పోలీస్ శాఖ నిరంతరం కృషి చేస్తుందని ఇలాంటి ఆకస్మిక తనిఖీలు భవిష్యత్తులో కూడా కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మందమర్రి సర్కిల్ ఎస్ఐలు మందమర్రి ఎస్ఐ రాజశేఖర్, కాసిపేట ప్రవీణ్, దేవపూర్ ఆంజనేయులు, మందమర్రి అదనపు ఎస్ఐ శ్రీనివాస్, పోలీస్ సిబ్బంది, ప్రత్యేక బలగాలు పాల్గొన్నాయి.

# గురు పౌర్ణమి సందర్భంగా పౌరదేవి ఆలయాన్ని దర్శించుకున్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్

**సమయజ్యోతి న్యూస్ జూలై 10 బజార్ హత్నూర్**

గురు పౌర్ణిమా సందర్భంగా బంజారా కాశి అయిన పౌర దేవి శ్రీ జగదంబ మాతా మరియు జగత్ గురు సేవా లాల్ మహరాజ్ సంత్ శ్రీ రామారావ్ మహారాజ్ ఆలయాన్ని గురు వారం నాడు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ దర్శించుకున్నారు. అనంతరం శేఖర్ మహరాజ్ మరియు కబీర్ దాస్ మహరాజ్ మరియు ధర్మ గురు బాబుసింగ్ మహరాజ్ ఆశీస్సులు తీసుకున్నారు.



# వన మహోత్సవం షురూ.. మొక్కలు నాటిన రాష్ట్ర సహకార సొసైటీ చైర్మన్ మానాల -మోహన్ రెడ్డి

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ**

బాల్కొండ పట్టణంలో గురువారం రాష్ట్ర సహకార సొసైటీ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి చేతుల మీదుగా వన మహోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించారు. మొక్కలు నాటి, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని జాగ్రత్తగా పెంచి సంరక్షణ చేసి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ రసూల్ బి, ఎంపీడీవో విజయభాస్కర్ రెడ్డి, ఏపీవో ఇందిరా, ఈవో రజనీకాంత్ రెడ్డి, బాల్కొండ మండల అధ్యక్షులు వెంకటేష్ గౌడ్, ముప్కాల్ మండల అధ్యక్షులు ముత్యంరెడ్డి, పట్టణ అధ్యక్షులు సంజీవ్ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఇమ్రాన్ ఖాన్, రవి, మండల మైనార్టీ అధ్యక్షులు జావిద్, ప్రవీణ్ గౌడ్, కుందారం శ్రీను, సంతోష్ గౌడ్, దయాకర్, విద్యాసాగర్, రియాజ్, మజార్, ఇంతియాజ్, బండి మల్లేష్, యాదవ్ సందీప్ యాదవ్, షేరు గోపుశన్న పుల్లయ్య, నవీన్, నాగేష్, డి.సాయన్న, రాజ్ కుమార్ చిట్టాపూర్ ప్రవీణ్ గంగమల్లు, గ్రామ విడిసి నాయకులు పాల్గొన్నారు.




# పేదలకు పథకాలు అందేలా చూసే బాధ్యత అధికారులదే: ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేశ్ రెడ్డి

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి ఆర్మూర్ టౌన్**

పేదలకు పథకాలు అందేలా చూసే బాధ్యత అధికారులదేనని ఎమ్మెల్యే రాకేశ్ రెడ్డి పేర్కొన్నారు. ఆయన మాక్లూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో 71 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను అందజేశారు. మదన్ పల్లిలో బోరువెల్ పనులు ప్రారంభించారు. అనంతరం వన మహోత్సవంలో మొక్కలు నాటారు. అనంతరం గ్రామ సమస్యలను ఆరా తీశారు. మండల పరిషత్ కార్యాలయంలో సమీక్షా సమావేశం జరిపారు. ఇరిగేషన్ భూములను గుర్తించాలని, కబ్జాయిన భూములపై ఉక్కు పాదం మోపాలని, చెరువుల దగ్గర బఫర్ జోన్ లో నిర్మాణాలకు కట్టడాలకు అనుమతి ఇవ్వకూడదని, ఇందిరమ్మ లబ్ధిదారులు అందరూ ఇల్లు కట్టుకునేలా ప్రోత్సహించాలని, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలని, శిథిలావస్థ ఇళ్ల బాధితులకు ప్రత్యామ్నాయం ఏర్పాటు చేయాలని, అక్రమ మైనింగ్ జరగకుండా నిరంతరం నిఘా వేస్తూ పోలీస్, రెవెన్యూ అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి అన్నారు.



# ఆపరేషన్ ముస్కాన్ పకడ్బందీగా నిర్వహిద్దాం -ఎస్పీ మహేష్ బి గితే

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి సిరిసిల్ల**

18 ఏళ్లలోపు బాల కార్మికులను నివారించడానికి అన్ని ప్రభుత్వ విభాగాల అధికారులు సహకరించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ మహేష్ బి గీతే, సమీక్ష సందర్భంగా పేర్కొన్నారు. వివిధ వర్తక, వ్యాపార కేంద్రాల్లో పనిచేస్తున్న 31 మంది పిల్లల్ని అదుపులోకి తీసుకొని తల్లిదండ్రులకు అవగాహనా కల్పించి, అప్పజెప్పినట్లుగా తెలిపారు. ముగ్గురుపై కేసు నమోదు చేశామన్నారు. కార్యక్రమంలో ఆర్డిఓ వెంకటేశ్వర్లు, సిఎంసి చైర్పర్సన్ అంజయ్య, సి.ఐ నాగేశ్వరరావు, ఎస్.ఐ లింబద్రి, లక్పతి, అసిస్టెంట్ లేబర్ అధికారి నజీర్ హమ్మద్,ఆరోగ్య సిబ్బంది నయుమ్ జహీర్, విద్య శాఖ శైలజ, ఏఎఎస్ఐ ప్రమీల, మహిళా సాధికారత కేంద్రం కోఆర్డినేటర్ రోజా పాల్గొన్నారు.



# మొక్కలు నాటిన ఉపాధ్యాయులు

**సమయజ్యోతి న్యూస్ గుడిహత్నూర్**

గురు పౌర్ణమి సందర్భంగా గుడిహత్నూర్ మండలం తోషం జిల్లా పరిషత్ సెకండరి పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని ఉపాధ్యాయులతో కలిసి పాఠశాల ఆవరణలో మొక్కలు నాటిన అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపాల్ సింగ్ తిలావత్ గారి జన్మదినం సందర్భంగా వారికి శాలువా కప్పి సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి, విద్యార్థులకు స్వీట్స్ పంచిన సామాజిక కార్యకర్త ముడుపు మౌనీష్ రెడ్డి. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి ఉదయ్ రావు, గుడిహత్నూర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేవిదాస్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ అనూష, ఉపాధ్యాయులు హేమరాజ్ అగర్వాల్, ప్రకాష్, వందన, అన్సారి, గిరిధర్ సత్యనారాయణ తదితరులు ఉన్నారు.




# పేద విద్యార్థిని ఉన్నత విద్యకు ఉపాధ్యాయ దంపతుల తోడ్పాటు

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ**

బాల్కొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయుడు ఓడ్నాల శ్రీనివాస్, ఆయన సతీమణి శ్రీరాంపూర్ ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయురాలు శృతిమ, పేద విద్యార్థిని మైత్రి నర్సింగ్ కోర్స్, రెండేళ్ల ఇంటర్ విద్యా బోధన ఫీజులు చెల్లిస్తామంటూ ముందుకువచ్చి ఆదర్శంగా నిలిచారు. తండ్రి గణపతి స్మారకార్థం, గతంలో పనిచేసిన పాఠశాలల్లోనూ 300 డిక్షనరీలు నోటు పుస్తకాలు, క్రీడా దుస్తువులు, పేద టెన్త్ పిల్లలకు పరీక్షా ఫీజుల చెల్లింపు, ఒకరికి కుట్టు మిషన్ అందించారని మండల విద్యాధికారి బట్టు రాజేశ్వర్, శ్రీనివాసు శృతిమ దంపతుల ఉదారతను అభినందించారు. ఉపాధ్యాయులు ఎం ప్రశాంత్ కుమార్, జి.సురేష్ కుమార్, వి.శ్రీనివాస్, బి.శంకర్, డి.రాములు, పిడి రాజకుమార్, గోపి, మురళి పాల్గొన్నారు.



# ప్రభుత్వ స్థలాలు,భూములను కాపాడాలి జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**సమయజ్యోతి న్యూస్ ఆదిలాబాద్ :**

జిల్లా ఆదిలాబాద్,మావల మండలం,భట్టిసావర్గం గ్రామంలో సర్వే నెంబర్ 72/8 ను జిల్లా కలెక్టర్ రాజర్షి షా గురువారం అగ్రాజా టౌన్ షిప్ రాజీవ్ స్వగృహ భూ సేకరణ కు సంబంధించిన స్థలాన్ని సందర్శించి,క్షేత్ర స్థాయిలో స్థల పరిశీలన చేసి ఆర్డిఓ వినోద్ కుమార్,అసిస్టెంట్ డైరెక్టర్ ల్యాండ్ సర్వే ఏడి రాజీవ్ గృహ జనరల్ మేనేజర్ ఇతర సిబ్బంది కి తగు సూచనలు చేశారు.ప్రభుత్వ భూములను కాపాడాలని ఆయా భూముల పై ఎలాంటి అక్రమ ఆక్రమణలూ జరుగకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.



# కేకే మహేందర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

సిరిసిల్ల కాంగ్రెస్ ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డిని గురువారం కాంగ్రెస్ పార్లమెంటు కో కన్వీనర్ కనమేని చక్రధర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



# మంత్రి సీతక్కపై నోరుపారేసుకుంటే ఖబర్దార్ -టీపీసీసీ ఉపాధ్యక్షులు ఆత్రం సుగుణ బీఆర్ఎస్ నేతలపై మండిపడ్డ సుగుణక్క

**సమయజ్యోతి న్యూస్ ఆదిలాబాద్ :**



ఆదివాసీ బిడ్డ తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖా మంత్రి సీతక్కను విమర్శించే స్థాయి,పరిపక్వత లేని మాజీ ఎంపీ మాలోతు కవిత,తుల ఉమకు లేదని టీపీసీసీ ఉపాధ్యక్షులు ఆత్రం సుగుణక్క మండిపడ్డారు.గురువారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని కంది శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయం ప్రజాసేవ భవన్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ కేటీఆర్ మెప్పు కోసమే ఉమ,కవిత అనవసర ఆరోపణలు చేస్తున్నారని ధ్వజమెత్తారు.సాటి ఆడబిడ్డ అని కూడా చూడకుండ నోటికి ఎంతొస్తే అంత మాట్లాడుతున్నారని ఆరోపించారు.బీఆర్ఎస్ పాలనలో ఎంతో మంది ఆత్మహత్యలకు పాల్పడ్డారని వాటిపై ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు.కేవలం సీతక్క మీద పనిగట్టుకొని మాట్లాడుతున్నారని మండిపడ్డారు.బీఆర్ఎస్ నాయకుల వేధింపులకు అనేక మంది బలయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు.సూసైడ్ లేఖలు,సెల్ఫీలు తీసుకొని ఆత్మహత్యలు చేసుకున్నారని పేర్కొన్నారు.సిరిసిల్లలో లారీలతో తొక్కించిన చరిత్ర మీదని విమర్శలు గుప్పించారు.సీతక్క అనునిత్యం ప్రజలు,గిరిజనుల సంక్షేమం కోసం పనిచేస్తున్నారని తెలిపారు.జీఓ 49 టైగర్ కారిడార్ కు సంబంధించి ప్రభుత్వ స్థాయిలో మాట్లాడుతున్నారని పేర్కొన్నారు.బీఆర్ఎస్ హయాంలో జీఓ నెంబర్ 3ని రద్దు చేస్తే వారిద్దరూ ఎందుకు మాట్లాడలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.మరోసారి సీతక్కపై అవాకులు,చెవాకులు పేలుతూ నోరు పారేసుకుంటే ఖబర్దార్ అని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ రాష్ట్ర కన్వీనర్ సునీల్ జాదవ్,గిమ్మ సంతోష్,కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు గుడిపల్లి నగేష్,ఐఎన్ టియుసి జిల్లా అధ్యక్షుడు మునిగిల నర్సింగ్,సంతోష్,శ్రీలేఖ,రఫీక్,అశోక్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# గురు పూర్ణిమ సందర్భంగా రామచంద్ర గోపాలకృష్ణ మఠంను సందర్శించిన ఎమ్మెల్యే పాయల్ శంకర్

**సమయజ్యోతి న్యూస్ ఆదిలాబాద్ :**

గురు పూర్ణిమ సందర్భంగా ఆదిలాబాద్ లోని అతి పురాతనమైన రామచంద్ర గోపాలకృష్ణ మఠంను ఎమ్మెల్యే పాయల్ శంకర్ గురువారం సందర్శించారు.ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం మఠాధిపతి యోగానంద సరస్వతి ఆశీర్వాదం తీసుకున్నారు.అనంతరం ఆసారం బాపూజీ ఆశ్రమంలో గురు పౌర్ణమి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు.ఈ సందర్భంగా నిర్వాహకులు ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎక్కడ లేనివిధంగా తల్లిదండ్రుల తర్వాత గురువులను పూజించే సంస్కృతి కేవలం హిందూమతంలో ఉందన్నారు.భారతదేశంలో పుట్టడం మనం చేసుకున్న అదృష్టం అన్నారు.హిందూ సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకుంటూ భావితరాలకు అందజేయాలన్నారు.కార్యక్రమంలో బిజెపి నాయకులు విజయ్,మోహన్ అగర్వాల్,జోగు రవి,స్వామి,ధోని జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



# కలెక్టర్ కు, విద్యాధికారికి ప్రెస్ క్లబ్ కృతజ్ఞతలు

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

రాజన్న సిరిసిల్ల జిల్లాలోని జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు పాఠశాలల్లో 100% ఫీజు రాయితీ కల్పించాలని కలెక్టర్, జిల్లా విద్యాధికారికి సిరిసిల్ల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు జయంత్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందించగా, దీనిపై కలెక్టర్ స్పందించారు. ఈ మేరకు జిల్లా విద్యాధికారి 100% ఫీజు రాయితీని కల్పించాలని జీవో జారీ చేయడం పట్ల హర్షం వక్తం చేస్తూ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ప్రెస్ క్లబ్ తరఫున జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాధికారికి కృతజ్ఞతలు తెలిపారు.

# అనుమతిలేని మట్టి తరలింపు..

## ఐదు ట్రాక్టర్లు సహా జెసిబీ సీజ్, డ్రైవర్ల కేసు

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

ముస్తాబాద్ మండలం చిప్పలపల్లి గ్రామ శివారులో నిబంధనలకు విరుద్ధంగా మట్టి త్రవ్వి తరలిస్తున్నరన్న సమాచారం మేరకు జిల్లా ఎస్పీ గారి ఆదేశాల మేరకు టాస్కోఫోర్స్ ఇన్స్పెక్టర్ నటేష్ ఆధ్వర్యంలో దాడులు చేయగా 05 ట్రాక్టర్లు, ఒక జేసిబి స్వాధీనం చేసుకొని తదుపరి చర్యల నిమిత్తం ట్రాక్టర్లు, జేసిబి, వాటి డ్రైవర్లను ముస్తాబద్ పోలీస్ స్టేషన్ లో అప్పజెప్పినట్లుగా టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ నటేష్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.



# కుటుంబ కలహాలతో యువతి మృతి

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి అమరచింత వనపర్తి జిల్లా.**

జోగులాంబ గద్వాల జిల్లా కొండపల్లి గ్రామానికి చెందిన కుర్వ మాధవి ని గత మూడు సంవత్సరాల కిందట వనపర్తి జిల్లా అమరచింత మండలం నాగల్ కడుమూర్ గ్రామానికి చెందిన కుర్వ శివకుమార్ కు పెళ్ళి కానుకగా భరణం కింద 22 తులాల బంగారు 5 లక్షల రూపాయలు నగదు ఇచ్చి పెళ్లి చేశారు. పెళ్లినాటి నుండి భార్యాభర్తల మధ్య సఖ్యత లేక కుటుంబ కలహాలతో చిటికి మాటికీ గొడవలు పడటం భర్తకు పరిపాటిగా మారిందని అమ్మాయి తల్లిదండ్రులు, బంధువులు ఆరోపించారు. వీరు గత కొద్ది కాలంగా హైదరాబాద్ లో నివాసం ఉంటున్నారు. ఈ నెల 5 న, భార్య భర్తలు గొడవ పడి ఇంటి నుండి చెప్పాపెట్టకుండా మాధవి వెళ్ళి పోయింది. భర్త వేధింపులు భరించలేక సూదురాప్రాంతం అయిన తమిళనాడు, కేరళ సమీపంలో నా కూతురు అత్మహత్యకు పాల్పండిదని అమ్మాయి తల్లిదండ్రులు బంధువులు ఆరోపించారు. మృతిరాలు మాధవికి 11నెలలు పసి బాలుడు ఉన్నాడు. అల్లుడు ఇంటి ముందు బైఠాయించిన మృతిరాలు బంధువులు. కూతురు కుర్వ మాధవి ఆత్మహత్యతో కలత చెందిన అమ్మాయి తల్లిదండ్రులు, బంధువులు, అల్లుడు ఇంటి ముందర బైఠాయించి ఇరు వర్గాలు వాగ్వాదం ఘర్షణ వాతావరణం నెలకొనడంతో స్థానికుల సమాచారం మేరకు సంఘటన స్థలానికి సి. ఐ. శివకుమార్, ఆత్మకూరు ఎసై నరేందర్, అమరచింత స్టేషన్ ఇంచార్జి రాములు, పోలీస్ సిబ్బంది భారీగా సంఘటన స్థలానికి చేరుకొని ఇరు వర్గాల మధ్య శాంతియుత వాతావరణాన్ని నెలకొల్పారు.



# అటవీ సంపదను పునరుద్ధరణకు చర్యలు

## -ప్రతి ఒక్కరూ కనీసం 20 మొక్కలు నాటాలి-అప్పుడే లక్ష్యం చేరుకోగలం

**ఆదిలాబాద్,జూలై10(సమయజ్యోతి):**

రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం ప్రకారం పచ్చదనాన్ని 33 శాతానికి చేరాలంటే జిల్లాలో ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని అధికారులు తెలిపారు. కేవలం ప్రభుత్వం ద్వారానే ఇది విజయవంతం కాదని, ప్రజల భాగస్వామ్యం కూడా అవసరమని అటవీ అధికారులు అన్నారు.

అట వీశాఖ అధికారుల నిర్లక్ష్యం మూలం గా చాలా చోట్ల అడవి తగ్గి పోయింది. పచ్చదనం కాస్తా కనుమరుగై మైదానాలను తలపిస్తోంది. ఆదిలాబాద్ జిల్లా అంటే ఒకప్పుడు సువిశాల అటవీ ప్రాంతం ఇప్పుడు కాస్తా అడవి హరించుకుపోవడంతో వర్షాలు లేక ఏటా అక్కడక్క డ అల్ప వర్షాపాతం సైతం నమోదు అవుతోంది. అటవీ సంపదను పునరుద్ధరించి ఇలాంటి పరిస్థితులను అధిగమించడానికి ప్రభుత్వాలు మొక్కలు నాటే కార్యక్రమాలను అమలు చేస్తున్నాయి. ఏటా లక్షలాది మొక్కలను నాటుతూ పల్లెల్లో పచ్చదనం వెల్లివిరిసే లా చూస్తోంది. ఈసారి వర్షాలు అంచ నాలకు తగ్గట్లుగా కురిస్తే నాటిన మొక్క ల్లో 70నుంచి 80శాతం మొక్కలు బతికే వీలుంది. ఈసారి భారీగా మొక్కలు నాటేం దుకు నర్సరీల్లో మొక్కల పెంప కాన్ని ప్రభుత్వం భారీగా చేపట్టింది. గ్రామాలు, పట్టణాల్లో చైతన్య వంతులైన ప్రజలు మొక్కలు నాటే కార్య క్రమంలో భాగస్వాము లైతే సంకల్పం నెరవేరిన ట్లేనని అధికారులు భావిస్తున్నారు. టేకు మొక్కలతో పాటు వివిధ రకాల పూలు, పండ్ల మొక్కలు, యూకలిప్టస్, కానుగ, వేప, జామాయిల్ తదితర రకాల మొక్కలు కొద్ది రోజుల్లోనే నాటేందుకు సిద్ధం కానున్నాయి. మొక్కలు నాటడంలో కొన్ని శాఖలు విఫలం అయ్యాయనే ఆరోపణలు ఉన్నాయి. ఈసారి మా త్రం అలాంటివి పునరా వృతం కాకుండా పటిష్టవంతమైన చర్యలు తీసుకుంటున్నారు. నాటిన మొక్కలను బతికించుకునేందుకు ప్రభుత్వం ఈసారి ప్రత్యేకంగా దృష్టి సారిం చింది. వానలు సంవృద్ధిగా కురిసే అవకాశం ఉందన్న అంచనాల నేపథ్యంలో నాటిన మొక్కలకు జీవం పోసే విధంగా చర్యలు తీసుకోవాలని కలె క్టర్లకు ప్రభుత్వం నుంచి ఆదేశాలు వచ్చాయి. వాతావరణంలో అస మాన తలు తొలగించేందుకు పర్యా వరణాన్ని రక్షించడంలో మొక్కలు పెంపకం తప్పనిసరి అని అటవీ అధి కారులు తెలిపారు. పర్యావరన హితం కోసం మొక్కలు నాటడడంలో ప్రతి ఒక్కరూ మమేకం కావాలని అన్నారు. ఇది లాభాపేక్ష లేని కార్యక్రమంగా చూడా లన్నారు. వర్షాలు సకాలంలో రావాలన్నా ప్రజలంతా మొక్కల పెపంపకంలో భాగ స్వాములు కావాల న్నారు. అధి కారులు, ప్రజాప్రతి నిధులు ఏదైనా గ్రామాన్ని దత్తతగా భావించి పెద్ద ఎత్తున మొక్కలు నాటాలని అన్నారు. వ్యాపార దృక్ప థంతో చూడకుండా సమాజానికి ఏదైనా పది కాలాల పాటు మేలు కలిగేలా ఉండే ఇలాంటి కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కోరారు. ప్రభుత్వం నిర్వ హిస్తున్న వనమహోత్సవం కార్య క్రమంలో పాల్గొని భావితరాలకు పచ్చ దనం, ఆరోగ్యకర సమాజాన్ని అందిం చాలని అన్నారు. నేషనల్ హైవే అథారిటీ వారికి అటవీ శాఖ వారు మొక్కలు నాటడం చేపడుతారని తెలిపారు. నేషనల్ హైవే వెంబడి మొక్కలు పెద్ద ఎత్తున నాటడం జరుగు తుందని తెలిపారు.

# గురువు అంటే జ్ఞాన ప్రసాదం !

## (ఆధ్యాత్మిక చింతన)

**తిరుమల,జూలై10(సమయజ్యోతి):**

గురు పౌర్ణమి.. అంటే జ్ఞానాన్ని ప్రసాదించే గురువులకు కృతజ్ఞతగా జరుపుకునే పవిత్ర పండుగ. భారతీయ సనాతన ధర్మంలో తల్లి, తండ్రి తర్వాత అత్యంత గౌరవనీయ స్థానం గురువుకే దక్కుతుంది. తల్లిదండ్రుల వద్ద మనం కేవలం కొన్ని విషయాలు మాత్రమే నేర్చుకుంటాం కానీ, మిగిలినదంత గురువు దగ్గరే ఎక్కువగా నేర్చుకుంటాం. అందుకే గురువును.. 'గురు బ్రహ్మ.. గురు విష్ణు.. గురు దేవో మహేశ్వరః, గురు సాక్షాత్ పర బ్రహ్మ తస్మై శ్రీ గురవేనమః' అని కొనియాడుతారు. మనిషి ఎంతగా పాజిటివ్ థింకింగ్ చేస్తే..మన శరీరంలోని అవయవాలు అంతగా అనుకూలంగా ప్రతిస్పందిస్తాయి. లేకంటే వ్యతిరేక దిశలో పనిచేస్తాయి. ఇది అనుభవంతో పాటు, ఆచరణలో తెలుసుకున్న విషయాలు. ఇవన్నీ కూడా మనకు విద్యద్వారా గురువు తెలియచేస్తారు. కోపం, అసూయ, ద్వేషం, మోసం... ఇలాంటివన్నీ కూడా మన ఆరోగ్యాన్ని దెబ్బతీసే శతృవులు. సంవత్సరాలుగా ఇవి మనలోనే ఉంటే... మనం శరీరం మందులకు లొంగని వ్యాధిగా తయారవుతుంది. మన శరీరంలోకి అధిక మొత్తంలో ప్రాణశక్తిని చేర్చే ఏకైక మార్గం ధ్యానం, యోగాయే... అందుకే భారతీయ ఋషులు ధ్యానం, యోగ మార్గాన్నే అనుసరించారు.రోజూ కనీసం అర గంట... ధ్యానం, యోగ చెయ్యండి... ఆరోగ్యంగా జీవించండని తెలిపారు. అలాగే నెగెటివ్ థాట్స్‌కు దూరంగా ఉండాలి. అలా ఉంటేనే మన అవయవాలు సరిగా పనిచేస్తాయి. లేకుంటే వాటిపై ప్రభావం పడి అవి పనిచేయకుండా చచ్చుపడతాయి. గురువులు మనలను సన్మార్గంలో నడిపించే చోదకశక్తి వంటివారు. 'మనం రోజూ జీవిస్తున్నాం అని అనుకుంటాం...కానీ మనం రోజూ కొద్దికొద్దీగా మరణిస్తున్నాం. మనకు వయసు పెరిగితే... ఆయుష్షు తగ్గినట్టా? పెరిగినట్టా?... మనం ప్రతి రోజూ... నెగెటివ్ ఎనర్జీలతో కొద్ది కొద్దిగా మరణిస్తున్నామన్న చేదు నిజాన్ని త్వరగా గ్రహించాలి. మనలో చేరి బయటికి వెళ్లిపోకుండా తిష్ట వేసుకొని... మన జీవితాల్ని మృతప్రాయం చేస్తున్న కోపాన్ని, ఒత్తిడిని, ద్వేషాన్ని, బద్ధకాన్ని, అనారోగ్యాన్ని ప్రతిరోజూ ధ్యానం, యోగ చెయ్యడం ద్వారా ప్రాణశక్తిని ఎక్కువగా పొంది నెగెటివ్ ఎనర్జీ దూరం చెయ్యాలి. అప్పుడే స్వస్థత చేకూరుతుంది.

# పురోగతిలో అమెరికాతో వాణిజ్య చర్చలు

## వాణిజ్య శాఖ ప్రత్యేక కార్యదర్శి రాజేష్ అగర్వాల్

**న్యూఢిల్లీ,జూలై10(సమయజ్యోతి):**

అమెరికాతో వాణిజ్య చర్చలు నడుస్తున్నాయని వాణిజ్య శాఖ ప్రత్యేక కార్యదర్శి రాజేష్ అగర్వాల్ గురువారం తెలిపారు. భారతదేశం-అమెరికా ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంలో అగర్వాల్ ముఖ్య సంధానకర్తగా ఉన్నారు. ఇప్పటికే పలుమార్లు అమెరికాతో వాణిజ్య చర్చలు జరిపారు. త్వరలోనే ఒక కొలిక్కి అవకాశం ఉన్నట్లు- కనిపిస్తోంది. వాస్తవానికి ట్రంప్ విధించిన డెడ్‌లైన్ గడువు జూలై 9తో ముగిసిపోయింది. అయితే కొన్ని దేశాలకు ఆగస్టు 1 వరకు గడువు పొడిగించారు. అయితే అమెరికా.. భారత్‌లో వ్యవసాయం, పాడి పరిశ్రమపై మినహాయింపులు కోరుతోంది. ఈ రెండు కూడా భారతదేశంలో చాలా సెంటిమెంట్. ఈ నేపథ్యంలోనే ఇరు దేశాల మధ్య వాణిజ్య చర్చలు సందిగ్ధంలో పడ్డాయితాజాగా ఇదే అంశంపై గురువారం రాజేష్ అగర్వాల్ స్పందించారు. ఎగుమతి లాజిస్టిక్స్‌పై జరిగిన కార్యక్రమంలో అగర్వాల్ వాణిజ్య ఒప్పందాలపై మాట్లాడారు. అమెరికా-భారత్ మధ్య వాణిజ్య ఒప్పందాన్ని ఖరారు చేయడానికి భారతదేశం ప్రయత్నిస్తోందని చెప్పారు. ఈ ఒప్పందం యొక్క మొదటి దశను సెప్టెంబర్-అక్టోబర్ నాటికి ముగించడానికి లక్ష్యంగా పెట్టు-కున్నట్లు- చెప్పారు. భారతదేశం ఇప్పటి వరకు 26 దేశాలతో 14కి పైగా స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు అమలు చేసిందని అగర్వాల్ అన్నారు. ప్రస్తుతం ప్రధాన మార్కెట్లతో అనుసంధానం అవుతున్నామని.. ఇప్పటికే యూకేతో ఒక ఒప్పందాన్ని ముగించినట్లు- పేర్కొన్నారు. యూరోపియన్ యూనియన్‌తో కూడా చర్చల దశలో ఉన్నట్లు- తెలిపారు. ఇక భారతదేశం.. చిలీ, పెరూ వంటి లాటిన్ అమెరికన్ దేశాలతో కూడా వాణిజ్య ఒప్పందాలపై చర్చలు జరుపుతున్నట్లు- చెప్పుకొచ్చారు. ఆస్ట్రేలియా, యూఏఈలతో వాణిజ్య ఒప్పందాలు ఉన్నాయని.. న్యూజిలాండ్‌తో కూడా చర్చలు జరుపుతున్నట్లు- వెల్లడించారు. ప్రధాన ఆర్థిక వ్యవస్థలతో పెద్ద ఎత్తున ఒప్పందాలు చేసుకోబోతున్నట్లు- ఆయన చెప్పుకొచ్చారు. ప్రిల 2న ట్రంప్.. ఆయా దేశాలపై సుంకాలు విధించారు. అయితే ఆయా దేశాల నుంచి వ్యతిరేకత వ్యక్తమవ్వడంతో ఈ నిర్ణయాన్ని మూడు నెలల పాటు- తాత్కాలికంగా వాయిదా వేశారు. అయితే ఆ డెడ్‌లైన్ మొన్న జూలై 9తో ముగిసింది. ఈ మేరకు ఆయా దేశాలను హెచ్చరిస్తూ లేఖలు కూడా రాశారు. ఇక రెండు మిత్ర దేశాలకు ఇప్పటికే సుంకాలు విధించారు. మిగతా దేశాలకు ఆగస్టు 1 వరకు గడువు విధించారు. ఈలోపు అమెరికాతో ఒప్పందాలు చేసుకోవాలని సూచించారు. ప్రస్తుతం అమెరితో యూకే, వియత్నాం మాత్రమే ఒప్పందాలు చేసుకున్నాయి. చైనా మాత్రం పరస్పరం తాత్కాలింగా తగ్గించుకోవాలని నిర్ణయం తీసుకున్నాయి.

# సిట్ విచారణకు సహకరించని ప్రభాకర్ రావు

## సుప్రీంలో పిటిషన్ వేయనున్న సిట్ అధికారులు

**హైదరాబాద్,జూలై10(సమయజ్యోతి):**

ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసుకు సంబంధించి సిట్ అధికారులు ఢిల్లీకి వెళ్లారు. వెస్ట్ జోన్ డీసీపీ విజయ్ కుమార్, సిట్ అధికారి ఏసీపీ వెంకటగిరి ఢిల్లీకి చేరుకున్నారు. ఇప్పటివరకూ ఫోన్ ట్యాపింగ్ కేసులో ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావును సిట్ అధికారులు ఐదుసార్లు విచారించారు. ఐదుసార్లు సుమారు నలభై గంటలపాటు ప్రభాకర్‌రావును సిట్ విచారించింది. అయితే విచారణలో సమాధానాలు చెప్పకుండా ఎస్ఐబీ మాజీ చీఫ్ అధికారుల సహనాన్ని పరీక్షించారు. ఈ క్రమంలో ప్రభాకర్ రావు విచారణకు సహకరించకపోవడంతో అధికారులు కీలక నిర్ణయం తీసుకున్నారు. సుప్రీంకోర్టులో ప్రభాకర్ రావుకు ఉన్న రిలీఫ్ రద్దు చేయాలంటూ పిటిషన్ దాఖలు చేయాలని సిట్ అధికారులు నిర్ణయించారు. ఇందులో భాగంగానే డీసీపీ విజయ్ కుమార్, ఏసీపీ వెంకటగిరి ఢిల్లీకి వెళ్లారు. గురువారం సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేయనున్నారు. పిటిషన్‌లో ప్రభాకర్ రావు మినహాయింపులు రద్దు చేయాలని కోరనున్నారు. ప్రభాకర్ రావును కస్టోడియల్ విచారణ చేస్తే కీలకమైన విషయాలు వెలుగు చూస్తాయని సిట్ అధికారులు భావిస్తున్నారు. మరోవైపు ప్రభాకర్ రావును ఆగస్టు ఐదు వరకు అరెస్టు చేయవద్దంటూ సుప్రీంకోర్టు ఇదివరకే ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో సిట్ అధికారులు ఢిల్లీకి వెళ్లి సుప్రీంకోర్టులో పిటిషన్ వేయాలని నిర్ణయం తీసుకున్నారు. అయితే, ఇప్పటివరకూ సిట్ అధికారులను ప్రభాకర్ రావు తప్పుదోవ పట్టించే విధంగానే సమాధానాలు చెబుతూ వచ్చారు. తనకేమీ సంబంధం లేదని, తన పైస్థాయి అధికారులు ఇచ్చిన ఆదేశాలనే అమలు చేశానని, వ్యక్తిగతంగా ఫోన్ ట్యాపింగ్ చేయమంటూ ఎవరికీ ఉత్తర్వులు ఇవ్వలేదంటూ చెప్పుకొచ్చారు. కానీ ఈ కేసులో అరెస్ట్ అయిన ఐదుగురు నిందితులు ఇచ్చిన స్టేట్‌మెంట్ ప్రకారం.. ప్రభాకర్ రావు ఆదేశాల మేరకే తాము ఇదంతా చేశామని చెప్పుకొచ్చారు. ఈ క్రమంలో ఆగస్టు 5 వరకు ప్రభాకర్ రావును అరెస్ట్ చేయొద్దంటూ సుప్రీంకోర్టు ఆదేశాలు ఇవ్వడంతో..సిట్ అధికారులకు ఆయన డిఫెన్సివ్ మోడ్‌లోనే సమాధానాలు చెబుతూ వస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో సుప్రీం ఇచ్చిన మినహాయింపులను రద్దు చేస్తే ఎస్ఐబీ మాజీ చీఫ్‌ను కస్టోడియల్ విచారణకు తీసుకునే అవకాశం ఉంటు-ంది. ఈ మేరకు ప్రభాకర్ రావుకు ఇచ్చిన మినహాయింపులు రద్దు చేయాలని సుప్రీంకోర్టులో పిటిషన్ వేయాలని సిట్ అధికారులు నిర్ణయించారు.

# రుణంపైనే ఆధారపడ్డ రైతన్నలు

## సకాలంలో రుణాలు అందక తంటాలు

**కరీంనగర్,జూలై10(సమయజ్యోతి):**

పంటరుణాల పంపిణీలో జగిత్యాల జిల్లాలో కనీసం 50శాతం మంది రైతులకు కూడా చేరడం లేదన్న విమర్శలు ఉన్నాయి. మరోవైపు పంటరుణ పరిమితి అమలు లేకపోగా నిబంధనల ప్రకారం పంటరుణం తీసుకునే ప్రతిరైతుకు కిసాన్‌క్రెడిట్ కార్డును ఇవ్వాలి. రైతు ఖాతాలో బ్యాంకర్లు రుణం నిధులను జమచేసిన తరువాత రైతు వాడుకున్న మొత్తానికే వడ్డీ చెల్లించాలి. రైతుకు ఒకేసారి నిధులు అవసరం ఉండవు. పంట సాగునుంచి చివరి వరకు దఫాలుగా నిధులు అవసరం ఉంటాయి కాబట్టి ఖాతాలో నుంచి కార్డుద్వారా అవసరం ఉన్నపుడు తీసుకుని తిరిగి ఖాతాలో జమచేసే వీలుండాలి. దీనివల్ల రైతులకు ఎప్పుడూ నిధులు అందుబాటులో ఉంటాయి, వడ్డీ తగ్గుతుంది. పంటకాలంలోనైనా తమకు పంటరుణాలు దక్కుతాయని అన్నదాతలు ఆశలు పెంచుకున్నారు. జిల్లాలో సన్న, చిన్నకారు రైతులే అధికంగా ఉండగా వీరికి ప్రభుత్వం అందించే పంటరుణాలే ఆధారం కానున్నాయి. గతకొన్ని సీజన్లుగా పంటరుణాల పంపిణీ లక్ష్యానికి దూరంగానే నిలిచిపోతుండగా కౌలు రైతులకు సైతం పంటరుణాల పంపిణీ దరిచేరడం లేదు. రైతులకు ఒకేసారి రుణమొత్తాన్ని చెల్లించి ఒకేసారి వసూలు చేస్తున్నారు. మరోవైపు పంటరుణ పరిమితి ఒక్కో పంటకు ఒక్కో రకంగా ఉంటున్నా ఈ పరిమితి మేరకు ఇవ్వడం లేదు. జిల్లాలో జాతీయ, గ్రామీణ, సహకార బ్యాంకులుండగా వీటిద్వారా రైతులకు రుణాలను అందిస్తున్నారు. కొన్ని బ్యాంకుల్లో పంటరుణాల మంజూరు, రెన్యూవల్స్ రైతులకు తలకుమించిన భారంగా మారుతోంది. మరోవైపు జిల్లాలో కౌలురైతులుంటారు కాబట్టి వీరిరికూడా వచ్చే వానాకాలం పంటరుణాన్ని దరిచేర్చేలా చర్యలుండాలి. వ్యవసాయ, రెవెన్యూ శాఖల అధికారులు, బ్యాంకర్లు సమన్వయంతో పనిచేసినపుడే రైతులకు పంటరుణాల పంపిణీ లక్ష్యం నెరవేరుతుంది. రైతులకు పంట రుణంతో పాటుగా స్వల్ప, ధీర్ఘకాలిక, భూమి అభివృద్ధి, బావుల తవ్వకం, మోటార్లు, పైపులైన్లకు కూడా రుణాలను మంజూరివ్వాల్సి ఉంటుంది.

# కూకట్‌పల్లి కల్తీ కల్లు ఘటనలో ఐదుగురు మృతి

## కల్తీ కల్లులో రసాయనాలు ఉన్నట్లు గుర్తింపు

**హైదరాబాద్,జూలై10(సమయజ్యోతి):**

కూకట్‌పల్లి కల్తీ కల్లు ఘటనలో ఇప్పటివరకు ఐదుగురు మృతి చెందారు. మొత్తం 37 మంది అస్వస్థతకు గురయ్యారు. నిమ్స్ ఆసుపత్రిలో 31 మందికి చికిత్స అందిస్తున్నారు. వీరిలో 27 మంది ఆరోగ్యం నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు. నలుగురికి డయాలసిస్ చేస్తున్నట్లు- చెప్పారు.కూకట్‌పల్లి కల్తీ కల్లు కేసులో ఎక్సైజ్ అధికారులు దర్యాప్తు ముమ్మరం చేశారు. రెండు రోజుల క్రితమే కల్లు శాంపిళ్లను అధికారులు పరీక్షలకు పంపారు. కూకట్‌పల్లిలోని పలు కల్లు దుకాణాల నుంచి ఈ నమూనాలు సేకరించారు. ఈ క్రమంలో వాటిని ల్యాబ్‌లో పరీక్షించగా.. కాంపౌండ్‌లలో సేకరించిన కల్లులో కెమికల్స్ ఉన్నట్లు గుర్తించారు. రసాయనాలు కలిపిన కల్లు వల్లే అస్వస్థతకు గురైనట్లు అధికారులు నిర్ధరించారు. ఈ ఘటనకు సంబంధించి ఇప్పటికే ఏడుగురిని అధికారులు అదుపులోకి తీసుకున్నారు. నిర్వాహకులపై కేసులు నమోదు చేశారు.

# మరోమారు యశోదాలో చేరిన కెసిఆర్

**హైదరాబాద్,జూలై10(సమయజ్యోతి):**

మాజీ సీఎం, భారత రాష్ట్ర సమితి అధినేత కేసీఆర్ మరోమారు ఆస్పత్రిలో చేరారు. సోమాజిగూడలోని యశోద ఆసుపత్రిలో వైద్యపరీక్షల కోసం చేరారు. వైద్యుల సూచన మేరకు ఆయన అడ్మిట్ అయ్యారు. కేసీఆర్‌కు మరోసారి డాక్టర్లు వైద్య పరీక్షలు చేస్తున్నారు. ఈ నెల 3న కూడా ఆయన యశోద ఆసుపత్రిలో చేరారు. అప్పడు బ్లడ్ షుగర్, సోడియం స్థాయిలు మానిటర్ చేయడానికి రెండ్రోజులు ఆసుపత్రిలోనే ఉండాలని వైద్యులు సూచించారు. ఆరోగ్యం కుదుటపడటంతో ఈనెల 5న డిశ్చార్జి అయ్యారు. వారం రోజుల పాటు- విశ్రాంతి తీసుకోవాలని, తర్వాత తర్వాత పరీక్షలు చేయాల్సి ఉంటు-ందని డిశ్చార్జి సమయంలో వైద్యులు తెలిపారు. ఈక్రమంలో వైద్య పరీక్షల కోసం కేసీఆర్ మళ్లీ యశోద ఆసుపత్రిలో చేరారు. కెసిఆర్ వరుసగా ఆస్పత్రిలో చేరడంపై బిఆర్ఎస్ శ్రేణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.

# భద్రాద్రి అభివృద్ధికి చర్యలు ఏవీ

## దృష్టి సారించని మంత్రి తుమ్మల

**భద్రాద్రి,జూలై10(సమయజ్యోతి):**

యాదాద్రి తరహాలోనే భద్రాద్రిని కూడా అద్భుత పుణ్యక్షేత్రంగా తీర్చిదిద్దే సంకల్పానికి ముహూర్తం కుదరడం లేదు. మరోవైపు పోలవరంతో భద్రాద్రికి ముప్పు అన్న ఆందోళన వస్తోంది. ఈ రెడు విషయాలపై ఎలాంటి స్పందనా కానరావడం లేదు. మరోవైపు భద్రాద్రి రక్షణకు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. భద్రాచలం ఆలయ అభివృద్ధికి సంబంధించిన మాస్టర్‌ప్లాన్ రూపకల్పన పై గతంలో మంత్రి తుమ్మల అధికారులతో చర్చించారు. పలుసూచనలు చేశారు. ఆలయ అధికారులు, దేవస్థానం పండితులు, స్తపతులతో కలిసి భద్రాద్రి అభివృద్ధి మాస్టర్ ప్లాన్ గురించి చర్చించారు. కానీ అవన్నీ పక్కకుపోయాయి. తుమ్మల రాజకీయంగా మళ్లీ తెరపైకి వచ్చారు. ఈ క్రమంలో ప్రస్తుతం మాస్టర్‌ప్లాన్ రూపొందించాలని స్థానికులు కోరుతున్నారు. యాదాద్రిలాగా కాకపోయిన కొంతయినా చేసి భద్రాద్రిని పునర్నించాలని కోరుతున్నారు. భద్రాద్రి ఆలయాన్ని జాతీయస్థాయిలో ప్రముఖ పుణ్యక్షేత్రంగా తీర్చిదిద్దాలన్నదే తెలంగాణ ప్రభుత్వ సంకల్పంగా ఉందని నాటి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రకటించారు. ఇక్కడ ఏటా శ్రీరామ నవమి, సీతారామ చంద్రస్వామి కల్యాణ వేడుకలు అంగరంగ వైభవంగా జరుగుతాయి. అయినా ఆలయ అభివృద్ధి ప్రణాళిక మాత్రం ముందుకు సాగడం లేదు. ఆలయ అభివృద్ధిని చేపట్టి భద్రాద్రినిపర్యాటకకేంద్రంగా తీర్చి దిద్దాలని స్థానికులుకోరుతున్నారు.

పన్ను వసూళ్లలో నెరవేరని లక్ష్యం

# ఉద్యోగుల నిర్లక్ష్యంతో దక్కని ఫలితం

**హైదరాబాద్,జూలై10(సమయజ్యోతి):**

పన్నులపై వడ్డీలమీద వడ్డీల భారం పడడంతో, ఇంటిపన్నుల వసూళ్లు మందగించాయి. గ్రామాలు, పట్టణాల్లో ఇంటిపన్ను వసూళ్లు మందకొడిగా సాగుతున్నాయి. పట్టణాలు విస్తరించడం,కొత్తగా మున్సిపాలిటీలు ఏర్పడ్డా ప్రజల ఆదాయవనరులు పెరగడం లేదు. దీంతో పట్టణాల్లో వ్యాపారాలు చితికి పోతున్నాయి. పురపాలికలు రోజు రోజుకు విస్తరిస్తుండగా, ఆ మేరకు ఆదాయం రావడం లేదు. పట్టణం అభివృద్ధి చెందడంతో పాటు ఓవైపు మాల్స్, వ్యాపార సముదాయాలు, మరోవైపు ఇళ్ల నిర్మాణాలు పెరుగుతున్నాయి. కానీ ఆ స్థాయిలో ఆదాయం మాత్రం పెరగడం లేదని అంటున్నారు. మున్సిపాలిటీల పరిధిలోని దుకాణాల విషయంలో కొందరు అద్దె చెల్లిస్తుండగా, మరికొందరు పెండింగ్‌లో పెట్టడంతో మునిసిపల్ ఆదాయం దెబ్బతింటోంది. లీజుకు తీసుకున్న వారు పెద్ద మొత్తంలో సబ్ లీజుకు దుకాణాలను ఇచ్చుకుంటున్నారు. దీనివల్ల కూడా రావలసిన ఆదాయం రాకుండా పోతోంది. మునిసిపాలి టీకి పన్నుల వసూలు కూడా అంతంత మాత్రంగానే ఉంది. పన్ను వసూల్ళలో నిర్లక్ష్యం వహించడం వంటి కారణాల వల్ల మునిసిపాలిటీకి రావాల్సిన మేర ఆదాయం రావడం లేదని తెలుస్తోంది. మాల్స్, వ్యాపార సముదాయాలు, ఇళ్ల నిర్మాణాలు విస్తరిస్తుండటంతో పట్టణం రోజురోజుకు పెరుగుతోంది. అయితే ఆ స్థాయిలో ఆదాయం మాత్రం రావడం లేదు. ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు సమకూర్చా లంటే పన్నుల రూపంలో ప్రజలు ఆదాయం చెల్లించాల్సి ఉంది. అధికార యంత్రాంగం నిర్లిప్తత, కింది స్థాయి ఉద్యోగుల ఉదాసీనత కారణంగా సరైన అస్సెస్‌మెంట్ చేయకపోవడం వల్లే పట్టణం పరిగినంత వేగంగా ఆదాయం పెరగడం లేదని తెలుస్తోంది.

# కల్తీకల్లు బాధితులకు 10లక్షల పరిహారం

## భాజపా రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచందర్‌రావు డిమాండ్

**హైదరాబాద్,జూలై10(సమయజ్యోతి):**

కూకట్‌పల్లి కల్తీ కల్లు ఘటనలో మృతి చెందిన వారి కుటుంబాలకు రూ.10 లక్షలు, బాధితులకు రూ.లక్ష చొప్పున పరిహారం ఇవ్వాలని భాజపా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచందర్‌రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కల్తీ కల్లు ఘటనలో అనధికారికంగా ఆరుగురు మృతి చెందారు. ఒకటి రెండు సీసాల కల్లు తాగిన వారి కిడ్నీలు దెబ్బతిన్నాయి. కల్తీ కల్లులో సైకో ట్రాఫిక్ సబ్ స్టన్స్ కలిపినట్టు- స్పష్టంగా తెలుస్తోంది. ఎ-కై-÷-సజ్ శాఖ కల్లు కాంపౌండ్ వారితో కుమ్మ-కై-÷-కంది. ఈ ఘటన మొదటిసారి కాదు.. గతంలోనూ వెలుగు చూశాయి. ఎ-కై-÷-సజ్ అధికారులు రోజూ కల్లు కాంపౌండ్‌లలో తనిఖీలు చేయాలి. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వంచర్యలు తీసుకోవాలి' అని రామచందర్‌రావు అన్నారు.

# 9 పబ్స్‌పై కేసులు నమోదు..

## నోటీసులు జారీ

**హైదరాబాద్,జూలై10(సమయజ్యోతి):**

మల్నాడు రెస్టారెంట్ డ్రగ్ పార్టీ కేసులో ఈగిల్ టీమ్ దర్యాప్తును ముమ్మరం చేసింది. 9 పబ్స్ పైన ఈగల్ కేసులు నమోదు చేసింది. ఇప్పటికే, పబ్బుల యజమానులకు నోటీసులు జారీ చేసింది. వచ్చే వారం తమ ఎదుట హాజరు కావాలని పబ్బు యజమానులకు నోటీసులు అందజేశారు. మల్నాడు రెస్టారెంట్ సూర్యతో ముగ్గురు పబ్ యజమానులతో సంబంధాలు ఉన్నట్లు- సమాచారం. మూడు పబ్స్ యజమాలతో కలిసి డ్రగ్ పార్టీలు నిర్వహించినట్లుగా ఈగల్ టీమ్ గుర్తించింది. అయితే, పబ్బుల్లో డ్రగ్స్ పార్టీ కోసం ప్రిజం పబ్, ఫామ్ పబ్, బర్డ్ బాక్స్ పబ్, బ్లాక్ 22 పబ్, వాక్ కోరా పబ్, బ్రాడ్ వే పబ్స్ కు చెందిన యాజమాన్యాలు ప్రత్యేక ఏర్పాట్లు చేశాయి. అయితే, వాక్ కోరా పబ్, బ్రాడ్ వే పబ్, బ్రాడ్ వే యజమానులపై పోలీసులు కేసు నమోదు చేశారు. క్వాక్ పబ్ రాజా శేఖర, కోరా పబ్ పృధ్వి వీరమాచినేని, బ్రాడ్ వే పబ్ ఓనర్ రోహిత్ మాదిశెట్టిలపై కేసు నమోదు చేసినట్లు- తెలిపారు. ఈ ముగ్గురు పబ్బు యజమానులతో కలిసి డ్రగ్ పార్టీలు నిర్వహించినట్లు- సూర్య పేర్కొన్నారు.

# నదీజలాల సద్వినియోగంపై చర్చించాలి !

## –పరస్పర అవగాహనతో కార్యాచరణ


## –వృధా నీటిపై చర్చలతోనూ సత్ఫలితాలు

**అమరావతి/హైదరాబాద్,జూలై10 (సమయజ్యోతి):**

ఇరు రాష్ట్రాల మధ్య నదీజలాల విషయంలో స్పష్టమైన అవగాహనకు రావాల్సి ఉంది. నదీజలాలు ఏటా సముద్రం లో కలుస్తున్నాయి. వాటిని సద్విని యోగం చేసుకునేందుకు ఉమ్మడిగా ప్రాజెక్టుకులను నిర్మించు కోవడం, నిర్వహించుకోవడం అవసరం. అలాగే వాన నీటిని ఒడిసి పట్టు కోవడంలో ఇరు ప్రభుత్వాలు శ్రద్ద చూపాలి. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల ప్రభు త్వాలు వాననీటిని వృధాగా పోకుండా ఉమ్మడిగా ప్రణాళికలు సిద్దం చేయాలి. ఇటీవల కృష్ణా,గోదవారి బోర్డుల్లో పరస్పర ఫిర్యాదులతో నీటి పంచాయితీలను కొనసాగించారు. తాజాగా బనకచర్ల పేరుతో పంచాయితీ మొదలయ్యింది. ఇలా ఎవరిక వారు కాకుండా, కలసి నదీజలాల సద్విని యోగంపై ఇరు రాష్ట్రాలు చర్చించాలి. ఉమ్మడి ప్రయోజనాలు ఆశించాలి. పరస్పర నిందలతో లాభం లేదని గుర్తించాలి కృష్ణ, గోదావరిల నుంచి చుక్కనీరు సముద్రంలో కలవకుండా చూసు కోవాలి. అంతేత్ప రాజకీయ ప్రయోజనాల కోసం పరస్పరం దుమ్మెత్తి పోసుకోవడం తగదు. ఇది వాంఛనీయం కూడా కాదు. ఇటీవల మరోమారు తెలుగు రాష్ట్రాల సిఎంలు కూర్చుని విభజన సమస్యలను ప్రస్తావించారు. పరస్పర అవగాహనతో ముందుకు పోతామని ప్రకటించారు. అదే సందర్భం లో జలవనరుల విసయంలో పరస్పర అవగాహన అవసరం. సున్నితమైన సాగునీటి ప్రాజెక్టుల విషయంలో రెండు తెలుగు రాష్ట్రాల మధ్య సుహృద్భావం ఉండాలే తప్ప రెచ్చగొట్టే విధానాలు సరికాదు. విపక్షాలు రెచ్చగొట్టి పబ్బం గడుపుకునే పరిస్థితి రాకుండా చూడాలి. ఉభయ ప్రభు త్వాలు వీలున్నంత త్వరగా సామ రస్యంగా జల వివాదాలను పరిష్కరించుకుని ఇటు రాయలసీమ అటు తెలంగాణలోని కరువు ప్రాం తాలకు నీటిని తరలించే ప్రాజె క్టులను త్వరితగతిన పూర్తి చేసుకోవాలి. ఇందులో ప్రదానంగా గోదావరి, కృష్ణాల నుంచి వృధాగా సముద్రంలో కలుస్తున్న నీటిని వినియోగించడంపై నిపుణులతో చర్చించాలి. విభజనకు ముందువరకు కలసి వున్న మనం ఇప్పుడు జగడాలు పడడం తగనిపనిగా పాలకలు,రాజకీయ పార్టీలు,నేతలు గుర్తించాలి. సమస్యలను ఎగదోసే రాజకీయ పార్టీల నేతల తీరును ఎండగట్టాలి. పొరుగు రాష్ట్రాలతో గొడవలు వద్దనుకుంటున్న ఇరు తెలుగు రాష్ట్రాల సిఎంలు ఈ విషయం లో హుందాగానే ఉంటు న్నందున సమిష్టిగా సమస్యలను పంచుకోవాలి. తెలంగాణ మంత్రులు కూడా సంయమనంతో సమస్యలను చర్చించాలి. ఇచ్చి పుచ్చుకునే ధోరణిలో మన బంధాలు బలపడాలి. ప్రభుత్వాలు తమ వాటా నికర జలాలకు కట్టుబడి ఉంటూ, మిగులు జలాలను ఇచ్చి పుచ్చుకునే ధోరణిలో సామరస్యంగా పరిష్కరించుకోవాలే తప్ప భావోద్వేగాలు రెచ్చ గొట్టడం వాంఛనీయం కాదు. నిజానికి కృష్ణా,గోదావరి చివరి బేసిన్‌లో ఉన్నవి తెలుగు రాష్ట్రాలే. ఈ రెండు రాష్ట్రాలు ఈ నీటిని ఎలా ఉపయోగించు కోవాల అన్నది నిర్ణయించు కోవాలి. దీనిద్వారా ఇరు రాష్ట్రాల రైతాంగం బాగుపడుద్ది. సముద్రం లోకి నీరు వృధాగా పోకుండా ఉమ్మడిగా ప్రాజెక్టులను నిర్మించకునే అవకాశాలను పరిశీలించాలి. ఘర్షణల వల్ల నష్ట పోయేది రెండు రాష్ట్రాల్లోని తెలుగు ప్రజలే అని గమనించాలి.కేంద్రం కూడా బోర్డులు ఏర్పాటు చేసినా ఫలితం కాన రావడం లేదు. సమస్యలను పెద్దవిగా చేయకుండా పరిష్కరించే మార్గాలను చూపుతూ శాశ్వతంగా సమస్యలకు చెక్ పెట్టగలగాలి. ఆల్మట్టి, నారాయణపూర్ ప్రాజెక్టుల కారణంగా కృష్ణా నది కిందనున్న ప్రాజెక్టులకు ఇప్పటికే నీరు సక్రమంగా అందడం లేదు. బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ కర్ణాటక, మహారాష్ట్రలకు కేటాయించిన అదనపు జలాలను వారు వినియోగించు కుంటే ఉభయ తెలుగు రాష్ట్రాలకు మిగులు జలాలు కాదుకదా బచావత్ ట్రిబ్యునల్ కేటాయించిన నికర జలాలకు కూడా గ్యారంటీ ఉండదు. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి కృష్ణాజలాల్లో తమ వాటాగా ఉన్న నికరజలాలకు గ్యారంటీని పొందడంతో పాటు బచావత్ ట్రిబ్యునల్ చెప్పిన పద్ధతిలో మిగులు జలాలను వినియోగించుకునే హక్కును తెలుగు రాష్ట్రాలు కాపాడు కోవాలి. ఇందుకోసం ముందుగా ఉభయ తెలుగు రాష్ట్రాల మధ్య పరస్పర విశ్వాసం, అవగాహన ఉండాలి. ఇరు రాష్ట్రాలు ఉమ్మడిగా కేంద్ర పెత్తనాన్ని ఎదుర్కోవలసి ఉంది. ఎవరివాటాలను వారు వాడుకునే విధంగా నడుచుకోవాలి. వివాదాన్ని కేంద్రమే పరిష్కరించాలని కోరడమనేది శత్రువుకు జుట్టు ఇచ్చినట్లు అవుతుంది. నీటి సమస్యలు భావోద్వేగాలను తీవ్రతరం చేయడం సరికాదు. అనేక సమస్యలను పరిష్కరించ లేని కేంద్రం ఇక జల వివాదాలను సరిదిద్దుతుందన్న నమ్మకం లేదు. అందువల్ల ఉన్న ఒప్పందాల మేరకు నడుచుకునే విధంగా తెలుగు రాష్ట్రాల సిఎంలు చంద్రబాబు, రేవంత్ రెడ్డిలు కూర్చుని మాట్లాడి సమస్యను సామరస్యంగా పరిష్కరించు కోవాలి. పోతిరెడ్డిపాడు నుంచి కిందకు పూర్తిస్థాయిలో నీరు రావాలంటే శ్రీశైలంలో 881 అడుగులు నీళ్లు ఉండాలి. శ్రీశైలంలో పూర్తి నీటి మట్టం 885 అడుగుల నీళ్లు ఉన్న రోజులు గత 20 ఏళ్లలో ఏడాదిలో 20 నుంచి 25 రోజులు కూడా లేవు. ఇలాంటి సమయంలో పోతిరెడ్డిపాడుకు పూర్తి స్థాయిలో నీటిని తీసుకెళ్లలేని పరిస్థితి. మరోవైపు పాలమూరు రంగారెడ్డి, డిండి ప్రాజెక్టు, కల్వకుర్తి సామర్థ్యం పెంచి 800 అడుగులలోపే నీటిని తీసుకునే వెసులు బాటు తెలంగాణకు ఉందం టున్నారు. 796 అడుగుల వద్దే తెలంగాణ విద్యుత్ ఉత్పత్తి చేస్తోంది. 800 అడుగుల్లోపు లోనే మీకు కేటా యించిన నీటిని వాడుకుంటే తప్పులేనప్పుడు.. 881 అడుగులు ఉంటే తప్ప నీళ్లు వాడుకోలేని పరిస్థితి మాకున్నప్పుడు.. మేం 800 అడుగుల వద్దే మాకు కేటాయించిన నీటిని తీసు కోవడంలో తప్పేముందని ఎపి అధికారులు ప్రశ్నిస్తున్నారు. నిజానికి ఈ విషయాలపై స్పష్టత రావాలి. అలాగే రాజకీయంగా మరిన్ని చర్చలు చేయాలి. ఈ క్రమంలో నదీ జలాల పంపిణీ, నీటి పారుదల ప్రాజెక్టుల నిర్వహణ విష యమై రెండు తెలుగు రాష్ట్రాల మధ్య మరింత లోతుగా చర్చలు సాగాలి. నిజానికి సమస్య ఎక్కడుందో ఆలోచించాలి. ప్రజలకు తాగునీరు, సాగు అవసరాలు, జల విద్యుత్తు, పారిశ్రా మిక అవసరాలు... ఇలా నీటి వినియోగ ప్రాధాన్యతలు అంతర్జాతీయ సూత్రాలకు అనుగుణంగా నిర్ణయిం చబడి ఉన్నాయి. ఆయా నియమాలను పాటిస్తూ, ఏవైనా ప్రత్యేక పరిస్థితులు ఏర్పడితే సర్దుబాటు చేసుకొని పరస్పరం గీకారంతో ఉమ్మడి ప్రాజెక్టులను నిర్వహించుకోవాలి. అప్పుడు కృష్ణా, గోదావరుల్లో మనకు ఉన్నంత నీరును సద్వినియోగం చేసుకోవచ్చు.

# తెలంగాణలో పలు సాగునీటి పథకాల రూపకల్పకుడు నవాబ్ ఆలీ నవాజ్ జంగ్ బహదూర్

## –నేడు ఆయన జయంతి... తెలంగాణ ఇంజనీర్స్ దినోత్సవం




తెలంగాణ నీటి పారుదల పితా మహుడిగానూ, తెలం గాణ ఆర్థర్ కాటన్ గా అభివర్ణించబడిన నవాబ్ అలీ నవాజ్ జంగ్ బహదూర్ హైదరా బాదుకు చెందిన ఇంజనీరు. అప్పటి హైదరా బాదు రాజ్యంలో అనేక భారీ, మధ్య తరహా సాగునీటి ప్రాజెక్టు లను రూపకల్పన చేసి, నిర్మించాడు.
హైదరా బాదు ప్రజలకు నవాబ్ అలీ నవాజ్ జంగ్ బహదూర్‌గా పరిచితుడైన ఈయన అసలు పేరు మీర్ అహ్మద్ అలీ. 1877 జూలై 11న హైదరా బాదులో ఒక మధ్య తరగతి కుటుంబం లో జన్మించాడు. తండ్రి మీర్ వాహిద్ అలీ, హైదరాబాదు రాజ్యంలో భారత ప్రభుత్వంతో ఉత్తర ప్రత్యుత్తరాలు జరి పేందుకు నియమించబడిన కార్యా లయం, 'ధఫ్తర్–ఎ–ముల్కీ'లో అసిస్టెంట్ సెక్రటరీగా పనిచేస్తుండేవారు. మీర్ అహ్మద్ అలీ హైదరాబాదు, అబిడ్స్‌లోని సెయింట్ జార్జ్ గ్రామర్ స్కూల్‌లో, మద్రసా ఆలీయాలో ఉన్నత పాఠశాల విద్యను పూర్తి చేశాడు. అక్కడ ఇంగ్లీషుతో పాటు లాటిన్ భాషను కూడా నేర్చుకొన్నాడు. ఆ తర్వాత నిజాం కళాశాలలో చేరి నాలుగేండ్లు ఉన్నత విద్యను అభ్యసించాడు. 1896లో నిజాం ప్రభుత్వపు ఉపకార వేతనంతో ఇంగ్లండులో ప్రఖ్యాతి గాంచిన కూపర్స్ హిల్ లో ఉన్న రాయల్ ఇండియన్ ఇంజనీరింగ్ కళాశాలలో చేరి, సివిల్ ఇంజనీరింగ్ విద్యను అభ్యసించాడు. కూపర్స్ హిల్ ఇంజనీరింగ్ కాలేజీలో ప్రతిభావంతుడైన విద్యార్థిగా తన తరగతిలో ప్రథముడిగా నిలిచి అనేక స్కాలర్‌షిప్పులను అందుకున్నాడు.
1899లో ఇంగ్లండు నుండి తిరిగి వచ్చి, అదే సంవత్సరం హైదరాబాదు ప్రభుత్వ ప్రజాపనుల విభాగంలో (పీడబ్ల్యూడీ) లో సహాయ ఇంజనీరుగా చేరాడు. 1913లో నిజాం ప్రభుత్వ ప్రజాపనులు, టెలిఫోన్ శాఖల కార్యదర్శి అయ్యాడు. అంచెలంచెలుగా ఎదిగి చీఫ్ ఇంజనీరయ్యాడు. 1886లో ఈ పదవి సృష్టించిన తర్వాత చీఫ్ ఇంజీనీరైన మొట్టమొదటి భారతీయుడు అలీ నవాజ్ జంగే. ఆ తర్వాత 1918లో చీఫ్ ఇంజనీరు సెక్రటరీగా పదోన్నతి పొంది పదవీ విరమణ చేశాడు. తర్వాత కూడా హైదరాబాదు ప్రభుత్వానికి, భారత ప్రభుత్వానికి సాంకేతిక సేవలు అందించాడు. 1929లో బొంబాయి ప్రెసిడెన్సీ ప్రభుత్వం ఈయన్ను మోక్ష గుండం విశ్వేశ్వరయ్యతో కలిసి సుక్కూరు బారేజి యొక్క ఆర్థిక, సాంకేతిక అంశాలపై నివేదిక తయారు చేసేందుకు ఆహ్వానించింది. బొంబాయి ప్రభుత్వం ఈయన కృషిని తగువిధంగా గుర్తింపు ఇచ్చింది. ఆయన తెలంగాణ చరిత్రలో ప్రజ లెన్నడూ మరువలేని నిర్మాణాలను చేపట్టారు. హైదరాబాద్ లోని ఉస్మానియా విశ్వ విద్యాలయం లోని ఆర్ట్స్ కాలేజీ, ఉస్మానియా జనరల్ హాస్పిటల్, ఢిల్లీలోని హైదరాబాద్ హౌజ్, జూబ్లీహాల్ తదితర ఎన్నో చారిత్రాత్మక కట్టడాలను నిర్మించి ప్రజల అవసరాలను తీర్చారు.1938లో భారత జాతీయ కాంగ్రేస్ ప్రణాళికా సంఘం జవహర్‌లాల్ నెహ్రూ ఆధ్వర్యంలో ఏర్పాటైంది. ఈ ప్రణాళికా సంఘం 'సాగునీరు, నదుల మళ్లింపు' తదితర అంశాలను అధ్యయనం చేసేందుకు ఒక ఉపసంఘాన్ని నియమించింది. ఆ ఉపసంఘానికి అలీ నవాజ్ జంగ్ అధ్యక్షుడిగా నియమితులు కావడం ఆయన ప్రతిభకు నిదర్శనం.
నేడు మనం గొప్పగా చెప్పుకొనే నిజాం సాగర్, వైరా, పాలేరు, పోచంపాడు, నందికొండ, భీమ, పెన్‌గంగ, ఇచ్చంపల్లి, లోయర్ మనేరు తదితర ప్రాజెక్టులు ఆయన రూపకల్పన చేసినవి లేదా నిర్మించినవే. అలాగే.. ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజీ భవనం, ఉస్మానియా జనరల్ ఆస్పత్రి భవనం వంటివి భవన నిర్మాణ రంగంలో ఆయన ప్రతిభకు నిలువెత్తు నిదర్శనాలు అనడం అతిశయోక్తి కాదు.అలీ నవాజ్ జంగ్ 1949 డిసెంబరు 6న హైదరాబాదులో మరణించాడు. ఈయన అంతిమయాత్రకు అనేక మంది ప్రముఖులతో పాటు నిజాం నవాబు కూడా హాజరయ్యాడు. రాజగోపాలాచారి సంతాప సందేశాన్ని పంపించాడు. 2014లో కొత్తగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో, అలీ నవాజ్ జంగ్ బహదూర్ పుట్టిన రోజైన జూలై 11ను తెలంగాణ ఇంజనీర్ల దినోత్సవంగా ప్రకటించి, ఆయన జయంత్యుత్సవాలను ఎర్రమంజిల్ లోని జలసౌధలో ఘనంగా జరుపుకున్నారు.

**( పెండ్యాల రామ్ కుమార్, మంథని )..**

# ఇందిరమ్మ ఇళ్లలో ఎంపి కోటా పెట్టాలి

## సిఎం రేవంత్‌కు రఘునందన్ లేఖ

**హైదరాబాద్,జూలై10(సమయజ్యోతి):**

ఇందిరమ్మ ఇళ్లలో ఎంపిలకు వాటా ఇవ్వాలని కోరుతూ..తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డికి మెదక్ ఎంపీ రఘునందన్ రావు బహిరంగ లేఖ రాశారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికలో ఎంపీలకు కూడా 40 శాతం కోటా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యేల మాదిరిగానే ఎంపీలు కూడా ప్రజల చేత ఎన్ని–కై–న ప్రజాప్రతినిధులే అని పేర్కొన్నారు. పార్టీలకు అతీతంగా 17 మంది ఎంపీలకూ అవకాశం కల్పించాలని కోరారు. లబ్ధిదారుల ఎంపికలో సహేతుకత పెరగడానికి ఇది దోహదపడుతుందన్నారు. పేద ప్రజలకు మరింత న్యాయం జరగడం కోసమే ప్రధాన మంత్రి ఆవాస్ యోజన నిధులు కూడా ఇందులో వినియోగిస్తున్నట్లు– వివరించారు. గతంలో ఎంపీగా పనిచేసిన సీఎం రేవంత్ వెంటనే నిర్ణయం తీసుకుంటారని ఆశిస్తున్నట్లు– రఘునందన్‌రావు లేఖలో పేర్కొన్నారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో సత్తా చాటుదాం

## పార్టీ మైనార్టీ సెల్ సమావేశంలో హరీష్ రావు

**హైదరాబాద్,జూలై10(సమయజ్యోతి):**




హైదరాబాద్ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో సత్తా చాటుదామని బీఆర్ఎస్ శ్రేణులకు ఎమ్మెల్యే హరీశ్‌రావు పిలుపునిచ్చారు. మాజీ మంత్రులు మహమూద్ అలీ, తలసాని శ్రీనివాస్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ హైదరాబాద్ మైనార్టీ విభాగం సమావేశాన్ని తెలంగాణ భవన్‌లో బుధవారం నిర్వ హించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లా డుతూ తమది సెక్యులర్ ప్రభుత్వ మని చెప్పుకొనే కాంగ్రెస్.. 20 నెలలు గడుస్తున్నా ఒక్క మైనార్టీనేతను మంత్రిగా చేయలేదన్నారు. హైడ్రా, మూసీ పేర్లతో రేవంత్ సర్కార్ ముస్లింల ఇళ్లను కూల్చి వారికి గూడులేకుండా చేసిందన్నారు. మైనార్టీల కోసం ఎన్నికల ప్పుడు హామీలు గుప్పించిన కాంగ్రెస్.. అధికారంలోకి వచ్చాక వాటి అమలును పట్టించుకోవడం లేదని విమర్శించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ కు బుద్ధిచెప్పాలని మహమూద్‌అలీ, తలసాని, ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ మైనార్టీలను కోరారు.

# హెచ్‌సీఏలో రెండేళ్లలో 170 కోట్ల గోల్‌మాల్

## సిఐడి విచారణలో వెలుగుచూసిన అవినీతి

**హైదరాబాద్,జూలై10(సమయజ్యోతి):**

హెచ్‌సీఏలో రెండేళ్లలో 170 కోట్ల రూపాయలు గోల్‌మాల్ జరిగినట్లు సీఐడీ గుర్తించింది. ప్లేయర్స్ ఎంపికలో అవినీతి చేసినట్లు సీఐడీ విచారణలో వెల్లడైంది. హెచ్‌సీఏ సభ్యులు ప్లేయర్స్ తల్లిదండ్రులు నుంచి భారీ మొత్తంలో డబ్బులు వసూలు చేశారు. హెచ్‌సీఏలో చెక్ పవర్‌ను దుర్వినియోగం చేసినట్లు– తేలింది. బీసీసీఐ ద్వారా వచ్చిన నిధుల్లో గోల్‌మాల్ జరిగిందని సీఐడీ పేర్కొంది. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ హెచ్‌సీఏ అధ్యక్షుడు జగన్‌మోహన్‌రావును తెలంగాణ సీఐడీ పోలీసులు బుధవారం అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. ఐపీఎల్ 2025 సమయంలో సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో టికెట్ల వివాదం నేపథ్యంలో చేపట్టిన దర్యాప్తులో ఆర్థిక అక్రమాలు వెలుగుచూడటంతో.. జగన్‌మోహన్‌ని సీఐడీ అదుపులోకి తీసుకుంది. జగన్‌మోహన్‌తోపాటు– హెచ్‌సీఏ కోశాధికారి శ్రీనివాస్ రావు, సీఈవో సునీల్, ప్రధాన కార్యదర్శి రాజేందర్ యాదవ్, ఆయన భార్య కవితలను సీఐడీ అరెస్ట్ చేసి విచారించింది. ఈ కేసులో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఎస్ఆర్‌హెచ్ నుంచి కాంప్లిమెంట్రీ– పాస్‌లను సైతం బ్లాక్‌లో అమ్ముకొని నిందితులు సొమ్ము చేసుకున్నారు. క్రీడాకారుల కోసం ఉపయోగించాల్సిన కాంప్లిమెంటరీ పాస్‌లలో పెద్ద ఎత్తున అవినీతి జరిగిందని తేలింది. ఎస్ఆర్‌హెచ్‌పై జగన్మోహన్ రావు వేధింపుల వ్యవహారంలో యాజమాన్యం స్టేట్‌మెంట్‌ను సీఐడీ రికార్డ్ చేసింది. ఐపీఎల్ 2025 టికెట్ల కోసం జగన్‌మోహన్ రావు బ్లాక్‌మెయిల్‌కు పాల్పడినట్లు– ఎస్ఆర్‌హెచ్ యాజమాన్యం తీవ్ర ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. ఎస్ఆర్‌హెచ్,హెచ్‌సీఏ మధ్య టికెట్ల వివాదం నెలకొనడంతో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం విచారణ జరిపి ప్రభుత్వానికి నివేదిక ఇచ్చింది. ఆ నివేదిక ఆధారంగా దర్యాప్తు చేయాలని సీఐడీని ప్రభుత్వం ఆదేశించింది. ఎస్ఆర్‌హెచ్, టీ–సీఏ ఇచ్చిన ఫిర్యాదుల ఆధారంగా సీఐడీ ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసింది. ఆర్థిక అక్రమాలు, పత్రాల ఫోర్జరీ, బ్లాక్‌మెయిలింగ్, బెదిరింపులు, నిధుల మళ్లింపు విడుదల వంటి ప్రాథమిక ఆధారాలు సీఐడీ సేకరించింది. నివేదిక ఆధారంగా సీఐడీ కేసు నమోదు చేసి జగన్‌మోహన్ రావును అరెస్ట్ చేసింది.

# స్కూలు బస్సులో మంటలు విద్యార్థులకు తప్పిన ముప్ప

**సంగారెడ్డి,జూలై10(సమయజ్యోతి):**

సంగారెడ్డి జిల్లాలో కిష్టారెడ్డిపేటలో ఢిల్లీ పబ్లిక్ స్కూల్ బస్సులో మంటలు చెలరేగాయి. ఔటర్ రింగ్ రోడ్డు కు సమీపంలో రెడ్లగడ్డలో విద్యార్థులను బస్సులోకి ఎక్కిస్తున్న క్రమంలో మంటలు అంటుకున్నాయి. వెంటనే విద్యార్థులను బస్సు డ్రైవర్, క్లీనర్ కిందకు దించేశారు. చూస్తుండగానే బస్సు మొత్తం మంటలు వ్యాపించాయి. స్థానికుల సమాచారం మేరకు అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని మంటలను ఆర్పేశాయి. బస్సు పాక్షికంగా కాలిపోయిందని అగ్నిమాపక సిబ్బంది తెలిపారు. ప్రాణాపాయ తప్పడంతో అందరూ ఊపిరిపీల్చుకున్నారు. షార్ట్ సర్క్యూట్ తోనే బస్సులో మంటలు అంటుకున్నట్టు– సమాచారం.

# వస్తువుల నాణ్యతపై బిఐఎస్ మార్క్

## పరిశ్రమలకు బిఐఎస్ అనుమతి తప్పనిసరి

## పరిశ్రమలశాఖ అదనపు డైరెక్టర్ రామలింగేశ్వరరాజు

**విజయవాడ,జూలై10 (సమయజ్యోతి):** భారత ప్రమాణాల బ్యూరో దేశంలో తయారైన వస్తువులు,ఇతర దేశాల నుండి భారతదేశానికి వస్తున్న వస్తువులు భారతీయ ప్రమాణాలను కలిగి ఉన్నాయో లేదో బిఐఎస్ పరిశీలిస్తుందని పరిశ్రమల శాఖ అదనపు డైరెక్టర్ ఏ. రామలింగేశ్వరరాజు అన్నారు.. గురువారం మినర్వా హోటల్ లో భారత ప్రమాణాల బ్యూరో ఆధ్వర్యంలో పరిశ్రమల శాఖ, ఫెడరేషన్ ఆఫ్ స్మాల్ అండ్ మీడియం ఎంటర్ ప్రైజెస్ ఇండియా ల సహకారంతో ఏర్పాటు-చేసిన ఇండస్ట్రియల్ మీట్ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పరిశ్రమలశాఖ అడిషనల్ డైరెక్టర్ ఏ. రామలింగేశ్వర రాజు హాజరయ్యారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 16 లక్షల ఎమ్ఎస్ఎమ్ఈ పరిశ్రమలు,1100 భారీ పరిశ్రమలు ఉన్నాయన్నారు. బిఐఎస్ మార్క్ తీసుకోని వాటిలో ఎక్కువగా చిన్న పరిశ్రమలు ఉంటాయన్నారు. ఇఒ÷ూ మార్క్ తీసుకోవడానికి ఎక్కువ ఖర్చు అవుతుందనే కారణంతో అంత ఆసక్తి చూపించటం లేదన్నారు. ఇతర దేశాలకు ఈ వస్తువులను పంపిచాల్సి వచ్చిన ప్పుడు సర్టిఫికేషన్ అవసం తప్పనిసరి అవుతుందన్నారు. మారుతున్న పరిస్థితుల్లో సర్టిఫికేషన్ పొందటం చాలా సులువుగా ఉంద న్నారు. ఎమ్ఎస్ఎమ్ఈ లు సర్టిఫి కేషన్ పొందటానికి కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలు సబ్సిడీలు కూడా అందిస్తున్నా యని రామలింగేశ్వర రాజు అన్నారు. బిఐఎస్ డైరెక్టర్ ప్రేమ్ సజినీ పట్నాల మాట్లాడుతూ ఇండియాలో స్టాండర్డ్స్ చేయాలంటే అది ఇఒ÷ూ మాత్రమే చేయాలన్నారు. ఇండియాలో ప్రాడక్ట్ తయారీ, నిల్వ, అమ్మకాలు చేయాలన్నా ఇఒ÷ూ సర్టిఫెకేషన్ చేయాలన్నారు. ఇండియాలో 816 వస్తువులకు సర్టిఫికేషన్ పొందేలా తప్పనిసరి చేశారన్నారు. ఇతర దేశాలకు చెందిన వస్తువులు ఇండియాలో అమ్మాలన్నా బిఐఎస్ సర్టిఫికేషన్ అవసరం ఉందన్నారు. సంవత్సరానికి రెండుసార్లు తనిఖీలు నిర్వహిస్తామని, ఫిర్యాదులు వస్తే దాడులు నిర్వహిస్తామని ఆమె చెప్పారు. ఆన్‌లైన్‌లో నాణ్యత నియంత్రణలో ఆ వస్తువు వివరాలు రెండు సార్లు కంటే ఎక్కువ కనిపించక పోతే, ఎవరైనా బిఐఎస్ మార్క్ యాప్‌లో ఫిర్యాదు చేయ వచ్చని ఆమె చెప్పారు. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ సేకరణ విధానంలో భారతీయ ప్రమాణాల అవసరాన్ని జోడించాలని ఇటీవల ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అధ్యక్షతన జరిగిన ఆంధప్రదేశ్ రాష్ట్ర ప్రామాణీకరణ కోసం జరిగిన మొదటి రాష్ట్ర స్థాయి సమావేశం లో నిర్ణయించినట్లు- ఆమె చెప్పారు. చైర్మన్ ప్రకాష్ రావు మాట్లాడుతూ, బిస్మార్క్ ఉనికి ఉత్పత్తికి హామీ ఉందని రుజువు అని అన్నారు. నేడు అందరికీ నాణ్యతపై ఆసక్తి పెరిగింది. బిస్మార్క్ అమలు చేస్తే ఉత్పత్తి నాణ్యత పెరిగే అవకాశం ఉందని ఆయన అన్నారు. పరిశ్రమల శాఖ జాయింట్ డైరెక్టర్ వెంకట్రావు మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న ఎమ్ఎస్ఎమ్ఈ లు గ్లోబల్ గా ఎదగాలంటే మార్క్ ఉంటే పెరిగే అవకాశం ఉందన్నారు. ఇఒ÷ూ మార్క్ సర్టిఫికేషన్ లో కూడా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సబ్సిడీలు ఇస్తున్నా యన్నారు. డిప్యూటీ-డైరెక్టర్ శ్రీ వివేక్ రెడ్డి , భారతీయ ప్రమాణాలను ఎలా డౌన్‌లోడ్ చేసు కోవాలి, బిఐఎస్ లైసెన్స్ కోసం ఎలా దరఖాస్తు చేసుకోవాలి, తదితర అంశాల పై ప్రజెంటేషన్ ఇచ్చారు. కార్యక్రమంలో 100 మందికి పైగా పరిశ్రమ ప్రతినిధులు పాల్గొన్నారు. సమావేశంలో పాల్గొన్న వారి ప్రశ్నలకు బిఐఎస్ డైరెక్టర్ సమాధానాలు ఇచ్చారు.

# పిఎం సూర్యఘర్ యోజనలో ఏలూరు ప్రథమం

## ఈపిడీసీఎల్ ఎస్ఈ సాల్మన్ రాజు

**ఏలూరు,జూలై10(సమయజ్యోతి):** ప్రధాన మంత్రి సూర్య ఘర్:ముఫ్త్ బిజ్లి యోజన పథకంలో ఏలూరు జిల్లా రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలిచిందని ఏపి ఈపిడీసీఎల్ ఎస్ఈ సాల్మన్ రాజు చెప్పారు. 2353 మంది గృహ విద్యుత్ వినియోగదారులు సోలార్ పానెల్స్ ఏర్పాటు-చేసుకున్నారని, రాష్ట్రంలో మన జిల్లా ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు. గృహ విద్యుత్ వినియోగదారులను పునరుత్పాదక విద్యుత్ వినియోగాన్ని ప్రోత్సహిస్తూ కేంద్రం మరియు రాష్ట్ర ప్రభుత్వాలు కీలక నిర్ణయం తీసుకున్నాయని,. ప్రధాన మంత్రి సూర్య ఘర్:ముఫ్త్ బిజ్లి యోజన పథకంలో భాగంగా సోలార్ పానెల్స్ ఏర్పాటకు మెదటి మరియు రెండవ కిలోవాట్ ప్రతి కిలోవాట్ కి రూ.30 వేలు చొప్పున మరియు మూడవ కిలోవాట్ కి రూ.18 వేలు మొత్తంగా మూడు కిలోవాట్ల వరకు గరిష్టంగా రూ.78వేలు రూపాయల వరకు సబ్సిడీ ఇవ్వటం జరుగుచున్నదన్నారు. జిల్లాలో 12.14 కోట్ల సబ్సిడీతో 2,353 మంది గృహ విద్యుత్ వినియోగదారులు 7.8 మెగావాట్ల సోలార్ పానెల్స్ ఏర్పాటు-చేసుకొని నెలకు సుమారు ఒక మిలియన్ యూనిట్లను ఉత్పత్తి చేస్తున్నారన్నారు. వినియోగించిన యూనిట్లు- పోను మిగులు యూనిట్లకు అదనముగా ప్రతీ యూనిట్ కు రూ.2.09 పైసలు చొప్పున డిపార్టు మెంటు- వారు తిరిగి చెల్లిస్తున్నారన్నారు. ఏలూరు జిల్లాలో 5 గ్రామములను అనగా ద్వారకాతిరుమల, దుగ్గిరాల, చిననింద్రకొలను, తడికలపూడి మరియు ఎర్రంపేట గ్రామములను మోడల్ సోలార్ గ్రామములుగా తీర్చిదిద్దుటకు ప్రయత్నములు జరుగుతున్నా యన్నారు. జిల్లాలో 27,053 ఎస్.సి మరియు ఎస్.టి. గృహ విద్యుత్ వినియోగదారులను గుర్తించి వారికి ఒక్కొక్క గృహమునకు రెండు కిలోవాట్ చొప్పున మొత్తముగా 54.11 మెగావాట్ రూఫ్ టాప్ సోలార్ పానెల్స్ ఏర్పాటు- చేయుటకు నెడ్కాప్ ద్వారా 03-07-2025 తేదిన -టె-ండర్లను ఆహ్వానించటం జరిగిందన్నారు. సౌరశక్తిని వినియోగించడం వలన పర్యావరణ ప్రభావితం చేసే కార్బన్ ఉద్గారాలను తగ్గించడమే కాకుండా పర్యావరణ మునకు ఎంతో మేలు చేసిన వారము అవుతామన్నారు. ఏలూరు జిల్లాలోని ద్వారకాతిరుమల మండలం లోని జి.కొత్తపల్లి గ్రామంలో పైలట్ ప్రాజెక్ట్ క్రింద 750 ఔ÷ఔ సోలార్ పవర్ ఎ÷-లాంటు-ను ఆంధ్ర ప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణి సంస్థ ఆద్వర్యములో ఏర్పాటు- చేసి తద్వారా ద్వారకాతిరుమల పంచాయతీలోని ప్రభుత్వ పంచాయతీ కార్యాలయాలకు మరియు నివాస వినియోగదారులకు ఉచిత విద్యుత్ ను అందజేయటానికి ప్రణాళిక సిద్దం చేయట జరిగిందన్నారు. ప్రధాన మంత్రి కుసుమ పథకంలో భాగముగా ఏలూరు జిల్లాలో పెదవేగి మరియు టి.నరసాపురం మండలంలోని ప్రయోగాత్మకంగా ఇద్దరు వ్యవసాయ విద్యుత్ వినియోగదారులను ఎంపిక చేసి వారికి సోలార్ పానెల్స్ ను ఉచితముగా ఏర్పాటు- చేసి ఉచిత వ్యవసాయ విద్యుత్ ను అందించుట జరిగినదని, వ్యవసాయ విద్యుత్ వినియోగదారులకు పగటి పూట నాణ్యమైన 9 గంటల నిరంతరాయ ఉచిత విద్యుత్ అందించుటకు గాను ఏలూరు జిల్లాలో 28 వ్యవసాయ విద్యుత్ ఫీడర్లను సోలరైజేషన్ చేసే దిశగా 235.55 ఏకరాల ప్రభుత్వ భూమిని గుర్తించి అందులో 44 మెగావాట్ల సోలార్ పవర్ ఎ÷-లాంట్లను ఏర్పాటు- చేయుటకు టెండరును ఆహ్వానించటం జరిగిం దన్నారు. . ఈ టెండరును పారడిగ్మిట్ టెక్నాలజీ సర్వీసెస్ ప్రైవేటు- లిమి-టె-డ్ అనే సంస్థకు ఒక యూనిట్ కు రూ.3.20 పైసలకు అంగీకార పత్రం ఇవ్వటం జరిగిందని ఎస్ఈ సాల్మన్ రాజ్ చెప్పారు.

# విద్యాభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం

## మెగా పేరెంట్స్ టీచర్స్ మీట్‌లో మంత్రి పార్థసారథి

**ఏలూరు,జూలై10(సమయజ్యోతి):** డొక్కా సీతమ్మ బడి భోజనంలో నాణ్యమైన పౌష్టిహారాన్ని అందించాలని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖా మంత్రి కొలుసు పార్థసారధి చెప్పారు. నూజివీడులోని ఎస్.ఆర్.ఆర్. బాలుర పాఠశాలలో మెగా పేరెంట్స్ టీచర్స్ మీట్ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి ఆనంతరం విద్యార్థులు, విద్యార్థుల తల్లితండ్రులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా మంత్రి పార్థసారధి మాట్లాడుతూ విద్యకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను ఇస్తున్నదని , ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్యను అందించడంతోపాటు-, పౌష్టికాహార లోపం లేకుండా నాణ్యమైన భోజనాన్ని అందించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అందిస్తున్న డొక్కా సీతమ్మ బడి భోజనంలో ప్రభుత్వం నిర్దేశిరచిన మెనూ లోనే నాణ్యమైన భోజనాన్ని అందించాలని, భోజన నాణ్యతలో ఏదైనా లోపాలుంటే వెంటనే తన దృష్టికి గాని, సబ్ కలెక్టర్ తహసీల్దార్ దృష్టికి తీసుకొస్తే, సంబంధిత ఏజెన్సీ పై చర్యలు తీసుకుంటామన్నారు. మధ్యాహ్న భోజనం నాణ్యతపై మంత్రి సంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లా పరిషత్ సీఈఓ శ్రీహరి, పురపాలక సంఘం వైస్ చైర్మన్ పగడాల సత్యనారాయణ, ఎంఈఓ జమలయ్య, వేములపందు శ్రీనివాస్, జెడ్పిటిసి కృష్ణం రాజు, కౌన్సిలర్ కందుల సత్యనారాయణ, తహసీల్దార్ బద్రు, పాఠశాల నిర్వహణ కమిటీ- చైర్మన్ లక్ష్మి, ఏరియా హాస్పిటల్ కమిటి సభ్యులు కె. దుర్గ, ప్రభృతులు పాల్గొన్నారు



# తక్కువ ఖర్చుతో బ్యాటరీ సైకిల్

## విద్యార్థి సిద్ధూకు పవన్ ప్రశంసలు

## లక్ష రూపాయాల నజరానా అందచేత

**అమరావతి,జూలై10(సమయజ్యోతి):** అతి తక్కువ ఖర్చుతో, బ్యాటరీతో నడిచే సైకిల్‌ను రూపొందించిన విజయనగరం జిల్లాకు చెందిన ఇంటర్ విద్యార్థి రాజాపు సిద్ధూని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రత్యేకంగా అభినందించారు. వినూత్న ఆలోచనతో సరికొత్త ఆవిష్కరణకు రూపం ఇచ్చిన సిద్ధూ గురించి సామాజిక మాధ్యమాల ద్వారా తెలుసుకున్న పవన్.. అతణ్ని మంగళగిరిలోని తన క్యాంపు కార్యాలయానికి పిలిపించుకుని మాట్లాడారు. అతని ఆలోచనలు తెలుసుకుని అబ్బురపడ్డారు. సిద్ధూ రూపొందించిన గ్రాసరీ గురూ వాట్సప్ సర్వీస్ బ్రోచర్ చూసి ప్రత్యేకంగా అభినందించారు. అతని ఆలోచనలకు మరింత పదును పెట్టాలని ఆకాంక్షిస్తూ రూ.లక్ష ప్రోత్సాహకం అందించారు. ఆ సైకిల్‌పై సిద్ధూని కూర్చోబెట్టుకొని నడిపారు. సిద్ధూది విజయనగరం జిల్లాలోని జాడవారి కొత్తవలస గ్రామం. తన ఇంటి నుంచి దూరంగా ఉన్న కాలేజీకి వెళ్లేందుకు ఇబ్బంది పడ్డ సిద్ధూ.. స్వయంగా ఒక బ్యాటరీ సైకిల్‌కు రూపకల్పన చేశాడు. ఈ సైకిల్‌ను మూడు గంటలు పాటు ఛార్జ్ చేస్తే 80 కిలోమీటర్లు ప్రయాణించగలదని సిద్ధూ పేర్కొన్నాడు.



# రాష్ట్రంలో జనగణనకు రాప్రభుత్వం పచ్చజెండా

## 2027 మార్చి1 నుంచి జనగణన పక్రియకు ఉత్తర్వులు జారీ

**అమరావతి,జూలై10(సమయజ్యోతి):** రాష్ట్రంలో జనగణన చేపట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. 2027 మార్చి 1 నుంచి ఏపీ వ్యాప్తంగా జనగణన పక్రియ ప్రారంభంకానుంది. ఈ మేరకు గురువారం జీఏడీ ముఖ్య కార్యదర్శి ఎస్.ఎస్.రావత్ ఆదేశాలు జారీ చేశారు. కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన జనగణన గెజిట్ నోటిఫికేషన్‌ను సర్కార్ తిరిగి ప్రచురించింది. 2027లో దేశవ్యాప్తంగా జనగణన నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం (ఈ।షసశ ఏ÷ఎష) నిర్ణయించిన విషయం తెలిసిందే. జనగణన కోసం ఈ ఏడాది జూన్ 16న కేంద్ర హోం శాఖ గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చింది. 2027 మార్చి 1 నుంచి దేశవ్యాప్తంగా జనగణన ప్రారంభం కానుంది. అదేరోజు ఏపీ వ్యాప్తంగా కూడా జనగణన పక్రియ మొదలుకానుంది. కాగా.. భారత జనాభా లెక్కల పక్రియను రెండు దశల్లో నిర్వహించాలని కేంద్రం నిర్ణయించింది. మొదటి దశ అక్టోబర్ 1, 2026 నుంచి మొదలుకానుంది. తొలిదశలో జమ్మూ కశ్మీర్, లడఖ్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్ లో జనగణన జరుగనుంది. ఇక రెండవ దశ మార్చి 1, 2027 నుంచి దేశంలోని మిగిలిన రాష్ట్రాల్లో జనగణన పక్రియ ప్రారంభమవుతుంది.

# పి4లో భాగస్వామి అయిన హోంమంత్రి

## నిరుపేద కుటుంబ ఉపాధికి అండగా నిలిచిన అనిత

**అనకాపల్లి,జూలై10(సమయజ్యోతి):** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు 'జీరో పావర్టీ - పీ4 - మార్గదర్శి- బంగారు కుటుంబం' పాలసీకి విశేష స్పందన వస్తోంది. పేదలకు చేయూతనిచ్చేందుకు పీ4లో భాగస్వాములయ్యేందుకు సంపన్న వర్గాలు ముందుకు వస్తున్నాయి. ఎంతో మంది ప్రముఖులు, పారిశ్రామిక వేత్తలు ముందుకు వచ్చి బంగారు కుటుంబాలకు సాయంగా నిలుస్తున్నారు. ఇప్పుడు తాజాగా.. ఓ నిరుపేద కుటంబానికి హోంమంత్రి వంగలపూడి అనిత అండగా నిలిచారు. ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారు. పీ4 విధానంలో నిరుపేద కుటుంబానికి మంత్రి అనిత అన్ని విధాలుగా సాయంగా నిలిచారు. యస్ రాయవరం మండలం దార్లపూడి గ్రామానికి చెందిన బాబ్జి కుటుంబానికి ఉపాధి కొరకు రెండు జర్సీ ఆవులను మంత్రి కొనిచ్చారు. అలాగే వారి కుమారుడు రూపస్ చదువు పూర్తయ్యే వరకు అయ్యే పూర్తి ఖర్చును హోంమంత్రి భుజాన వేసుకున్నారు. తక్షణం ఆర్థిక సహాయం అందజేశారు.

మానవ అక్రమ రవాణా ముఠా చెరలో కుమారులు

# తక్షణమే రక్షించి ఆదుకోండి

## డిప్యూటి సిఎం పవన్‌కు ఓ మహిళ మొర

## విదేశీ వ్యవహారల మంత్రిత్వ శాఖ దృష్టికి సమస్య

**అమరావతి,జూలై10(సమయజ్యోతి):** ఎవ్వరు ఎలాంటి ఆపదలో ఉన్నా, తమకు సహాయం చేయండి అని అర్థిస్తే చాలు డిప్యూటీ- సీఎం పవన్ కళ్యాణ్ వెంటనే స్పందిస్తున్నారు. ఇటీవల తీవ్ర కష్టాల్లో ఉన్న నటి పాకీజాకు డిప్యూటీ సీఎం 2లక్షల ఆర్థిక సాయం అందించారు. ఇలా ఎంతో మందికి.. అనేక విధాలుగా సహాయం అందించారు. తాజాగా ఓ మహిళ కష్టం చూసి చలించిపోయారు. ఆ మహిళ సమస్య విన్న వెంటనే తక్షణమే స్పందించారు డిప్యూటీ- సీఎం. మానవ అక్రమ రవాణా ముఠాల చెరలో మగ్గుతున్న తమ కుమారులను రక్షించాలంటూ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు ఓ మహిళ వినతి చేశారు. దీనిపై వెంటనే స్పందించిన డిప్యూటీ- సీఎం.. ఈ సమస్యను విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖ దృష్టికి తీసుకువెళ్లారు. ఉద్యోగాల కోసం ప్రయత్నించి ఏజెంట్ చేతిలో మోసపోయి విదేశాల్లో మానవ అక్రమ రవాణా ముఠాల చెరలో మగ్గుతున్న తమ కుమారులను రక్షించాలని పవన్‌ను విజయనగరానికి చెందిన గండబోయిన సూర్యకుమారి అనే మహిళ కోరారు. మయన్మార్ సరిహద్దుల్లో బందీలుగా ఉన్న తమ వారి ప్రాణాలు ప్రమాదంలో ఉన్నాయని, వారిని విడిపించేందుకు సాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. తమ ఇద్దరు కుమారులతో పాటు- 8 మంది మానవ అక్రమ రవాణా ముఠాల చెరలో ఉన్నట్లు డిప్యూటీ సీఎంకు మహిళ చెప్పారు. దీనిపై వెంటనే స్పందించిన పవన్.. కేంద్ర విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ దృష్టికి తీసుకెళ్లారు. మానవ అక్రమ రవాణా ముఠాల చెరలో చిక్కుకున్న వారిని రక్షించాలని కోరారు. ఈ వ్యవహారంపై విదేశీ వ్యవహారాల శాఖ సానుకూలంగా స్పందించింది. విదేశాల్లో మగ్గుతున్న వారిని వెనక్కి తీసుకురావడానికి తగిన చర్యలు తీసుకుంటామని డిప్యూటీ- సీఎం పవన్‌కు విదేశీ వ్యవహారాల శాఖ హామీ ఇచ్చింది.

# ట్రాక్టర్‌ను ఢీకొన్న స్కార్పియో

## ముగ్గురు హైదరాబాదీల మృతి

**కర్నూలు,జూలై10(సమయజ్యోతి):** కర్నూలు జిల్లాలో ఓర్వకల్లు మండలంలో గురువారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. కాల్వబుగ్గ ప్రాంతం కాశిరెడ్డినాయన ఆశ్రమం సమీపంలో ట్రాక్టర్‌ను స్కార్పియో వాహనం ఢీకొట్టడంతో ముగ్గురు చనిపోయారు. పోలీసుల ఘటనా స్థలానికి చేరుకొని గాయపడిన ఆరుగురిని ఆస్పత్రికి తరలించారు. క్షతగాత్రులలో మహిళ పరిస్థితి విషమంగా ఉందని ఆస్పత్రి వర్గాలు వెల్లడించాయి. మృతులు షేక్ కమల్ బాషా(50), మున్ని(35), షేక్ నదియా(03)గా గుర్తించారు. ఓ కుటుంబం హైదరాబాద్ నుంచి కడప జిల్లాలోని మైదకూరుకు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# వర్షాలతో సీజనల్ వ్యాధుల భయం

## మలేరియా,డెంగ్యూల ప్రభావం

**శ్రీకాకుళం,జూలై10(సమయజ్యోతి):** యేటా వానా కాలంలో వ్యాధుల ముప్పు పెరిగి పేదల జీవితాలు దుర్భరమవుతున్నాయి. మలేరియా, డెంగ్యూ, చికున్‌గున్యా, మెదడువాపు, ఫైలేరియా, అతిసారం, టైఫాయిడ్, తదితర సీజనల్ వ్యాధులు గ్రామీణులను తీవ్రంగా వేధిస్తున్నాయి. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా లోతట్టు ప్రాంతాల్లో వర్షపు నీరు నిల్వ ఉండే చోట దోమలు వృద్ధి చెందే అవకాశ మున్నందున పారిశుధ్య నిర్వహణపై దృష్టి సారించాలని వైద్యారోగ్య శాఖ ఏటా హెచ్చరిస్తూనే ఉంది. ఇందుకు సంబంధించి ఇటీవల ఆయన సమీక్షా సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. సీజనల్ వ్యాధులతో పాటు, కరోనా నియంత్రణ చర్యలను కూడా ఏకకాలంలో కొనసాగించాలని వైద్య ఆరోగ్యశాఖల అధికారులకు సూచించారు. ముఖ్యంగా వర్షాకాలంలో నీటిసంబదిత, కీటక సంబంధిత వ్యాధులు ప్రబలుతున్నందున్న జాగ్రత్తగా ఉండాలనిఆయా శాఖలను ఆదేశించారు. ఏజెన్సీ గ్రామాల్లో ఉన్న సామాజిక, బౌగోళిక వైరుధ్యాల కారణంగా యేటా వానాకాలంలో అంటు వ్యాధులతో పాటు డెంగ్యూ, మలేరియా వంటి ప్రాణాంతక జ్వరాలు కూడా ప్రబలడం ఇక్కడ సర్వసాధారణంగా మారింది. మలేరియా మహమ్మారి మళ్లీ విజృంభిస్తున్నట్లు రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ గుర్తించింది. సమస్యాత్మక ప్రాంతాల జాబితాలో..ఈ నేపథ్యంలో నియంత్రణ చర్యలు చేపట్టాలని ఇప్పటికే జిల్లా యంత్రాంగాన్ని అప్రమత్తం చేసింది. మలేరియా, డెంగ్యూ జ్వరాలతో బాధితులు మరణించినట్లు అధికారికంగా రికార్డు కాకపోయినా ఏజెన్సీలో ఎలాంటి డయాగ్నసిస్ చేయని కేసులే అధికంగా ఉన్నాయంటున్నారు. కాగా వైద్య ఆరోగ్య శాఖ యంత్రాంగం ప్రస్తుతం సీజనల్ వ్యాధుల నియంత్రణపై దృష్టి సారించామని చెబుతున్నా మారుమూల గ్రామాల్లో రహదారులు సరిగ్గా లేని కారణంగా సిబ్బంది గ్రామాల్లోకి వెళ్లి శాంపిల్స్‌ను సేకరించే పరిస్థితులు అంతంత మాత్రమేనన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. దాంతో చాలా మంది జ్వరాల బారిన పడిన రోగులు అందుబాలులో ఉండే ఆర్ఎంపీలు, సాంప్రదాయ నాటు వైద్యాన్ని ఆశ్రయిస్తూ ప్రాణాల మీదకి తెచ్చుకుంటున్నారు. ఇదిలా ఉండగా ఏజెన్సీలో మలేరియా వంటి వ్యాధుల నియంత్రణ కోసం ఆదివాసీ గ్రామాల్లో వేల దోమ తెరలను పంపిణీ చేశారు. మారుమూల అటవీ గ్రామాల్లో ప్రతి సీజన్‌లో అంటు వ్యాధులు ప్రబలి ప్రజలు ప్రాణాలు కోల్పోతున్న పరిస్థితి ఉత్పన్నమవుతోంది. అత్యంత సమస్యాత్మక ప్రాంతాలకు సిబ్బంది కనీసం కాలినడకన కూడా వెళ్లే పరిస్థితి లేకుండా పోయింది. వర్షాకాలంలో వాగులు, వంకలు దాటుకుంటూ అక్కడి చేరుకోవడం వైద్య సిబ్బందికి కత్తిమీద సాములా మారింది.

# ఉద్యోగాలే కాదు.. రాజకీయాల్లోకి కూడా రండి

-మెగా పేరెంట్, టీచర్ మీటింగ్‌లో చంద్రబాబు-కొత్త చెరువు జెడ్పీపాటశాలలో బాబు టీచర్ అవతారం

-స్టూడెంట్‌గా మారిన మంత్రి లోకేశ్






**పుట్టపర్తి,జూలై10(సమయజ్యోతి):** ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా ప్రభుత్వ, ఎయిడెడ్, అన్ ఎయిడెడ్ పాఠశాలల్లో మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ను ప్రభుత్వం నిర్వహించింది. వరుసగా రెండో ఏడాదీ విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో మెగా పేరెంట్ టీచర్ సమావేశాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఇందులో భాగంగా శ్రీ సత్య సాయి జిల్లా పుట్టపర్తిలోని కొత్తచెరువు జెడ్పీ పాఠశాలలో నిర్వ హించిన సమావేశంలో ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి లోకేశ్ పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా విద్యార్థులతో ముఖ్యమంత్రి ముచ్చటించారు. మెగా పీటీఎం సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉపాధ్యా యుడిగా మారారు. జెడ్పీ హైస్కూల్‌లో సహజ వనరులు, పునరుత్పాదక వనరుల వినియోగం, సంరక్షణ గురించి విద్యార్థులకు సీఎం బోధించారు. సుస్థిరమైన అభివృద్ధి సాధించాలంటే వనరుల సద్వినియోగం అవసరమని విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు చదువుకునే పాఠ్యపుస్తకాలు కూడా ఇతరులు మరోమారు వినియోగించు కునేలా జాగ్రత్తగా వాడాలని సూచించారు. విద్యుత్, నీరు లాంటి వనరుల సద్వినియోగం కూడా సామాజిక బాధ్యత అంటూ స్టూడెంట్స్‌కు చెప్పారు చంద్రబాబు. కొత్త ఆలోచనలు, ఆవిష్కరణల వైపు విద్యార్థులు దృష్టి పెట్టాలన్నారు. అందరూ ఉద్యోగాలే కాదు రాజకీయాల్లోకి వచ్చి ప్రజాప్రతినిధులుగానూ మారాలన్నారు. నారా లోకేశ్ బాగా చదువుకుని ఇప్పుడు రాష్ట్రానికి మంత్రి అయ్యారని వెల్లడించారు. ప్రజలకు మంచి చేసేందుకు రాజకీయాల్లోకి వచ్చి సేవ చేయాలని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్.. విద్యార్థులతో పాటు- బల్లపై కూర్చుని సీఎం చెప్పే పాఠాన్ని ఆసక్తిగా విన్నారు. విద్యార్థులు చిత్రించిన తల్లికి వందనం పోస్టర్లు, కళారూపాలను సీఎం, మంత్రి తిలకించారు. మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ లోగోతో రూపొందించిన ఫొటో ఫ్రేమ్‌లో చంద్రబాబు, లోకేశ్ ఫొటోలు దిగారు. పాఠశాలకు వచ్చిన సీఎంకు ఎన్సీసీ క్యాడెట్‌లు గౌరవ వందనం సమర్పించి స్కూల్లోకి తీసుకుని వచ్చారు. జెడ్పీ పాఠశాల క్యాంపస్‌ను మరింత సుందరంగా తీర్చిదిద్దాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఆదేశించారు. పాఠశాల ప్రాంగణాన్ని పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో ముఖ్య మంత్రి చంద్ర బాబు, మంత్రి లోకేశ్ మాటామంతి నిర్వహించారు. విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులకు ప్రోగ్రెస్ కార్డులు ఇవ్వడంతో పాటు-.. మార్కులు పెంచుకుని ఉన్నతస్థాయికి వెళ్లాలని సీఎం ఆకాంక్షించారు. హాజరు, మార్కుల వివరాలను తల్లిదండ్రులకు ముఖ్య మంత్రి చంద్రబాబు వివరించి కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా విద్యాశాఖ ద్వారా రాష్ట్రంలో కోటి మొక్కలు నాటు-తామని ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తెలిపారు. ప్రైవేటు బడులకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతున్నామన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యతో పాటు- ఆటలు, పాటలు, యోగా నేర్పిస్తున్నామని తెలిపారు. ప్రతి విజయం వెనుక గురువు ఉంటారు. తరగతి గదిలో జీవిత పాఠాలు చెప్పేది మన గురువు. మన ఎదుగుదలను కోరుకునేది మన గురువులే. మనకు నడక, బాధ్యత నేర్పేది అమ్మ. తల్లి పట్ల గౌరవం పెంచడానికే తల్లికి వందనం. పదో తరగతి, ఇంటర్ విద్యార్థులు అద్భుతంగా రాణిస్తున్నారు. షైనింగ్ స్టార్స్ ద్వారా నిరుపేద కుటుంబాల పిల్లకు ఆర్థిక సాయం చేశాం. గత ప్రభుత్వంలో విద్యార్థులకు నాణ్యతలేని యూనిఫామ్‌లు ఇచ్చారు. పాఠశాలల్లో రాజకీయాలకు తావు లేదు. ఒకే రోజు రాష్ట్ర వ్యాప్తంగా పేరెంట్స్, టీచర్స్ మీటింగ్ జరుగుతోంది. అమ్మ పేరుతో ఒక మొక్క నాటాలని ప్రధాని మోదీ పిలుపునిచ్చారు. ప్రధాని పిలుపు మేరకు రాష్ట్రంలో కోటి మొక్కలు నాటాలని డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్ సవాల్ విసిరారు. పవన్ సవాల్‌ను నేను స్వీకరిస్తున్నా. విద్యాశాఖ ద్వారానే కోటి మొక్కలు నాటుతామని మంత్రి లోకేశ్ తెలిపారు.





# తుంగభద్రకు తగ్గిన ఇన్‌ఫ్లో

## 8 క్రస్ట్ గేట్లు మూసిన అధికారులు

**కర్నూలు,జూలై10(సమయజ్యోతి):** తుంగభ జలాశయానికి ఇన్‌ఫ్లో తగ్గడంతో 8 క్రస్ట్‌గేట్లు క్రిందకు దించి కేవలం 13క్రస్ట్‌గేట్ల గుండా మాత్రమే దిగువకు వరదనీరు విడుల చేస్తున్నట్లు బోర్డు అధికారులు తెలిపారు. తుంగభద్ర పై భాగం ప్రాంతాల్లో వర్షాలు తగ్గుముఖం పట్టటడంతో తుంగభద్ర జలాశయానికి వరద నీరు తగ్గుముఖం పట్టడంతో బుధవారం అధికారులు 8 క్రస్ట్‌గేట్లను మూసేశారు. బుధవారం సాయంత్ర 4గంటల సమయానికి అధికారులు సేకరించిన సమాచారం మేరకు ప్రస్తుతం జలాశయం ఎత్తు 1624.78 అడుగులకు నీటి మట్టం చేరుకోగా, జలాశయానికి 46,270 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతోంది. వివిధ సాగునీటి కాలువలకు వదులుతుండగా, జలాశయం 13క్రస్ట్‌గేట్లలో ఒక్కో గేటు- 2.5అడుగులు చొప్పు ఎత్తి 36,699 క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నట్లు- బోర్డు అధికారులు వివరించారు. ప్రస్తుతం జలాశయంలో 75.77 టీ-ఎంసీల నీరు నిలువ ఉంచి. గత ఏడాది ఇదే సమయానికి 51,955 క్యూసెక్కుల వరద నీరు జలాశయానికి వచ్చి చేరుతుండగా 23.079 టిఎంసి నీరు నిలువ ఉన్నట్లు- తెలిపారు.

# మార్కులు తక్కువొచ్చాయని ఆవేదన వద్దు

ఆత్మస్థయిర్యంతో పట్టుదలగా ముందుకు సాగాలి

లీప్ యాప్ ద్వారా ప్రభుత్వానికి సూచనలు చేయొచ్చు

బడి బయటే పొలిటిక్స్ ఉండాలి: లోకేశ్

**పుట్టపర్తి,జూలై10(సమయజ్యోతి):**



గురుపౌర్ణమి నాడు పుట్టపర్తిలో మెగా పీటీఎమ్ కార్యక్రమం జరగడం సంతోషంగా ఉందని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అన్నారు. పుట్టపర్తిలోని కొత్తచెరువు జెడ్పీ పాఠశాలలో నిర్వహించిన మెగా పీటీఎంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ..ప్రభుత్వ పాఠశాలల్లో రాజకీయాలు ఉండవని.. బడి గేటు బయటనే పాలిటిక్స్ అని చెప్పుకొచ్చారు. ఒక్క మార్కు తక్కువ వస్తే విద్యార్థులు సూసైడ్ చేసుకుంటున్నారని... ఇలా చేయడం తప్పని.. పట్టుదలతో చదివి మంచి మార్కులు తెచ్చుకోవాలని మంత్రి సూచించారు. సవాళ్లు ఎదుర్కోవడం అంటే తనకు ఇష్టమన్నారు. విద్యాశాఖలో లీప్ యాప్ తీసుకొచ్చామని.. దీన్ని పేరెంట్స్ అందరూ డౌన్‌లోడ్ చేసుకొని అందులో ఉండే పిల్లల వివరాలు, విద్యా ప్రమాణాలు తెలుసుకోవచ్చన్నారు. ఈ యాప్ ద్వారా ప్రభుత్వానికి సూచనలు కూడా చేయవచ్చన్నారు. డ్రగ్స్ వల్ల క్యాన్సర్ వస్తుందని... అందుకే డ్రగ్స్ వద్దు బ్రో అని పిలుపునిచ్చారు. అమ్మంటే రెండు అక్షరాలు కాదని.. అమ్మను గుండెల్లో పెట్టుకుని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. తాను విద్యాశాఖ మంత్రి అవగానే ప్రైవేట్ స్కూళ్లకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తయారు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారని తెలిపారు. ఇందులో భాగంగా విద్యార్థులకు నాణ్యమైన దుస్తులు, పుస్తకాలను పంపిణీ చేశామన్నారు. పిల్లలు ఇంటికి వచ్చాక చదువుపై పేరెంట్స్ బాధ్యతగా ఉండాలని సూచించారు. అమ్మ పేరుతో ఒక మొక్క నాటాలని ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు నిచ్చారని.. విద్యాశాఖ ఆధ్వర్యంలో కోటి మొక్కలు నాటుతామని వెల్లడించారు. ప్రతి మొక్కకు గ్రీన్ పాస్ పోర్ట్ ఇస్తున్నామని తెలిపారు. గ్రీన్ పాస్ పోర్ట్ ద్వారా మొక్క పరిస్థితిని తెలుసుకోవచ్చన్నారు. 2019లో మంగళగిరిలో ఓడిపోయానని... కానీ కసితో కష్టపడి 2024లో భారీ మెజార్టీతో విజయం సాధించానని అన్నారు. చిత్తూరు జిల్లాలో ఓ యువతిపై జరిగిన సంఘటన తనను కలచి వేసిందన్నారు. ఆపరేషన్ సింధూర్‌లో శ్రీ సత్యసాయి జిల్లాకు మురళీ నాయక్ మృతి చెందారని మంత్రి నారా లోకేశ్ అన్నారు.

# జగన్ పాలనలో విద్యా వ్యవస్థ నిర్వీర్యం

## పేరెంట్స్ టీచర్స్ మీట్‌లో మంత్రి అనగాని

**బాపట్ల,జూలై10(సమయజ్యోతి):** విద్యార్థుల భవిష్యత్‌కు పేరెంట్స్, టీచర్లతో పాటు సమాజం కలిసి పని చేస్తాయని ఏపీ మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. బాపట్ల జిల్లా రేపల్లె మున్సిపల్ ఉన్నతపాఠశాలకు వెళ్లిన ఆయన.. మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ 2.0లో పాల్గొన్నారు. అన్ని పాఠశాలల్లో ఒకే సమయంలో పీటీఎం 2.0 నిర్వహణ చారిత్రక మైలురాయి అని చెప్పారు. ఈ సమావేశాలు రాష్ట్ర విద్యా వ్యవస్థలో కొత్త ఒరవడిని సృష్టిస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమం విద్యార్థులు, టీ-చర్లు, పేరెంట్స్‌ను ఒకే వేదికపైకి తీసుకొచ్చిందని చెప్పారు. జగన్ పాలనలో విద్యా వ్యవస్థ నిర్వీర్యమైంది. ప్రభుత్వ బడులకు 5 లక్షల మంది విద్యార్థులను దూరం చేశారు. వైకాపా హయాంలో ఒక్క డీఎస్సీ లేదు. టీ-చర్లకు సరిగా జీతాల్లేవు. కూటమి ప్రభుత్వం వచ్చాక 16,347 టీ-చర్ పోస్టుల భర్తీకి డీఎస్సీ నిర్వహించాం' అని అనగాని అన్నారు. వినుకొండలో నిర్వహించిన పీటీ-ఎం 2.0 కార్యక్రమంలో ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు పాల్గొన్నారు. పాఠశాల పండగ రాష్ట్ర విద్యా విప్లవానికి నాంది అన్నారు. విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని చెప్పారు. మంత్రి లోకేశ్ ఆధ్వర్యంలో విభిన్న రకాల పథకాల అమలుతో విద్యా వ్యవస్థకు కొత్త వెలుగులు వచ్చాయన్నారు. పారదర్శక -టె-ండర్ల వల్ల కిట్లలో రూ.63.80 కోట్లు- ఆదా అయిందని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్ నిర్మాణంలో పేరెంట్స్, టీ-చర్స్, సొసైటీ- కలిసి పని చేయడమే లక్ష్యమన్నారు.

# సిరీస్ పట్టేసింది

## చరిత్ర సృష్టించిన భారత మహిళల జట్టు

## ఇంగ్లాండ్?పై టీమ్ఇండియా గ్రాండ్ విక్టరీ

భారత మహిళల జట్టు చరిత్ర సృష్టించింది. ఇంగ్లాండ్‌తో టీ20 సిరీస్?లో మరో మ్యాచ్? మిగిలుండగానే 3- 1 తేడాతో నెగ్గింది. ఐదు టీ20ల సిరీస్‌లో భాగంగా నాలుగో మ్యాచ్?లో ఇంగ్లాండ్‌పై 6 వికెట్ల తేడాతో గెలుపొందింది. ఇంగ్లాండ్ నిర్దేశించిన 127 పరుగుల లక్ష్యాన్ని 17 ఓవర్లలోనే నాలుగు వికెట్లు కోల్పోయి ఛేదించింది. స్మృతి మంధాన (32 పరుగులు), షఫాలీ వర్మ (31 పరుగులు), రోడ్రిగ్స్ (24 పరుగులులి), హర్మన్‌ప్రీత్ కౌర్ (26 పరుగులు) రాణించారు.అంతకుముందు బ్యాటింగ్ చేసిన ఇంగ్లాండ్ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 126 పరుగులు చేసింది. భారత బౌలర్ల దెబ్బకు ఇంగ్లాండ్ విలవిల్లాడింది. సోఫియా డంక్లీ (22 పరుగులు) టాప్ స్కోరర్. భారత బౌలర్లలో రాధా యాదవ్ 2, శ్రీ చరణి 2, అమన్‌జోత్ కౌర్, దీప్తి శర్మ ఒక్కో వికెట్ తీశారు. కాగా, ఇరుజట్ల మధ్య ఐదో మ్యాచ్ జూలై 12న జరగనుంది. ఈ మ్యాచ్?కు ఎడ్జ్‌బాస్టన్ వేదిక కానుంది. మొదటి రెండు టీ20ల్లో నెగ్గిన టీమ్ఇండియా మూడో మ్యాచ్‌లో త్రుటిలో విజయాన్ని చేజార్చుకుంది. మూడో మ్యాచ్?లో భారత్ 5 పరుగుల స్వల్ప తేడాతో ఓడింది. ఇక నాలుగో టీ20లో టీమ్ఇండియా కమ్?బ్యాక్ ఇచ్చింది. ఈ మ్యాచ్‌లో అద్భుత ప్రదర్శన చేసి ఇంకో మ్యాచ్ మిగిలి ఉండగానే సిరీస్ పట్టేసింది. అయితే ఇంగ్లాండ్?పై సిరీస్ నెగ్గడం భారత మహిళల జట్టుకు ఇదే తొలిసారి. ఇరుదేశాల మధ్య ఇప్పటి వరకు ఆరు ద్వైపాక్షిక సిరీస్‌లు జరిగాయి. ఇందులో అన్ని సిరీస్‌లు ఇంగ్లాండే గెలిచింది. 2006లో డర్బీలో ఇంగ్లాండ్‌తో జరిగిన ఏకైక టీ20లో మాత్రం భారత్ గెలుపొందింది.





# చరిత్ర సృష్టించిన హర్మన్‌ప్రీత్ కౌర్..

మాంచెస్టర్‌లో జులై 9న జరిగిన నాల్గవ టీ20 మ్యాచ్‌లో భారత మహిళల జట్టు ఇంగ్లాండ్‌పై ఆరు వికెట్ల తేడాతో విజయం సాధించి, ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో 3-1 ఆధిక్యంలో నిలిచింది. ఈ మ్యాచ్ కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్?కు జీవితంలో మర్చిపోలేని విధంగా మారింది. ఆమె గతంలో మిథాలీ రాజ్ పేరిట ఉన్న ఒక ఆల్-టైమ్ మ్యాచ్‌ల రికార్డును సమం చేసింది. హర్మన్‌ప్రీత్ కౌర్ ఇప్పుడు భారత్ తరపున 333 అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడింది. ఇది మిథాలీ రాజ్‌తో సమానంగా భారత మహిళా క్రికెటర్‌కు అత్యధిక మ్యాచ్‌లు. మరో ఒక్క మ్యాచ్ ఆడితే, ఆమె భారత మహిళల క్రికెట్ చరిత్రలో అత్యధిక మ్యాచ్‌లు ఆడిన క్రీడాకారిణిగా నిలవనుంది. 36 ఏళ్ల హర్మన్‌ప్రీత్ 2009 మార్చి 7న అంతర్జాతీయ క్రికెట్‌లో అరంగేట్రం చేసింది.హర్మన్‌ప్రీత్ కౌర్ భారత క్రికెట్‌లో ఆల్‌రౌండర్‌గా కొనసాగుతోంది. బ్యాట్, బంతి రెండింటితోనూ ఆమె అదరగొడుతుంది. ఇప్పటివరకు ఆడిన 6 టెస్టు మ్యాచ్‌లలో 200 పరుగులు చేసింది. ఇందులో ఆమె అత్యధిక స్కోరు 69. బౌలింగ్‌లో 12 వికెట్లు తీసింది. వన్డేల విషయానికి వస్తే, 146 మ్యాచ్‌లలో 3943 పరుగులు సాధించింది. ఇందులో 6 సెంచరీలు, 19 అర్ధ సెంచరీలు ఉన్నాయి. ఆమె అత్యుత్తమ వ్యక్తిగత స్కోరు 171 నాటౌట్. వన్డేల్లో 31 వికెట్లు పడగొట్టింది.ఇక టీ20 ఫార్మాట్‌లో, 181 మ్యాచ్‌లలో 3639 పరుగులు చేసింది. ఇందులో ఒక సెంచరీ, 14 అర్ధ సెంచరీలు ఉన్నాయి. టీ20లలో 32 వికెట్లు కూడా తీసింది.టాస్ గెలిచిన ఇంగ్లాండ్ మొదట బ్యాటింగ్ ఎంచుకొని 126 పరుగులు చేసింది. దీనికి బదులుగా భారత జట్టు 17 ఓవర్లలో కేవలం నాలుగు వికెట్లు మాత్రమే కోల్పోయి లక్ష్యాన్ని సునాయాసంగా ఛేదించింది. హర్మన్‌ప్రీత్ 26 పరుగులు చేసి భారత్ సిరీస్ గెలవడంతో సాయపడింది.నాల్గవ టీ20%×% లో మొదట బ్యాటింగ్ చేసిన ఇంగ్లాండ్ 20 ఓవర్లలో 7 వికెట్లకు 126 పరుగులు చేసింది. ఓపెనర్ సోఫీ డంక్లీ 19 బంతుల్లో 22 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచింది. బౌలింగ్‌లో భారత్ తరపున రాధా యాదవ్ అద్భుత ప్రదర్శన చేసింది. తన 4 ఓవర్ల స్పెల్‌లో కేవలం 15 పరుగులు ఇచ్చి 2 వికెట్లు తీసింది. శ్రేయంక పాటిల్ కూడా రెండు కీలక వికెట్లను పడగొట్టింది.127 పరుగుల లక్ష్యాన్ని ఛేదించిన భారత్, స్మృతి మంధాన(32), షెఫాలీ వర్మ(31)లతో మంచి ఆరంభాన్ని పొందింది. కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ 25 బంతుల్లో 26 పరుగులు చేసింది. జెమీమా రోడ్రిగ్స్ 24 పరుగులతో నాటౌట్‌గా నిలిచి, ఆరు వికెట్లు మిగిలి ఉండగానే, మూడు ఓవర్లు మిగిలి ఉండగానే విజయాన్ని ఖాయం చేసింది. ఈ విజయంతో భారత్ ఇప్పుడు సిరీస్‌లో 3-1 ఆధిక్యంలో ఉంది. జూలై 12న బర్మింగ్‌హామ్‌లోని ఎడ్జ్‌బాస్టన్‌లో జరిగే చివరి టీ20%×% ఒక లాంఛనప్రాయంగా మారింది. దీని తర్వాత, రెండు జట్లు మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌పై దృష్టి సారిస్తాయి.

# సారాతో సందడి చేసిన శుభమన్



భారత మాజీ క్రికెటర్ యువరాజ్ సింగ్ తన యువీక్యాన్ ఫౌండేషన్ కోసం జులై 8, 2025న లండన్‌లో ఒక ఛారిటీ డిన్నర్‌ను ఏర్పాటు చేశాడు. ఈ విందులో క్రికెట్ ప్రపంచంలోని అనేక మంది ప్రముఖులు పాల్గొన్నారు. క్యాన్సర్ పట్ల అవగాహన కల్పించడానికి, చికిత్స కోసం నిధులు సేకరించడానికి ఈ డిన్నర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ విందుకు భారత టెస్ట్ జట్టు కెప్టెన్ శుభ్‌మన్ గిల్ తన టీమ్ మొత్తంతో కలిసి వచ్చాడు. ఈ నేపథ్యంలో శుభమన్ గిల్ ఒక ఫోటో సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. ఈ ఫోటోలో సచిన్ టెండూల్కర్ కుమార్తె సారా టెండూల్కర్ గిల్‌తో కలిసి కనిపించడం మళ్ళీ చర్చకు దారితీసింది.క్యాన్సర్ మహమ్మారిని జయించిన తర్వాత యువరాజ్ సింగ్ 2011లో యువీక్యాన్ ఫౌండేషన్‌ను స్థాపించాడు. ఈ ఫౌండేషన్ క్యాన్సర్ గురించి అవగాహన కల్పించడానికి, ముందుగానే గుర్తించడాన్ని ప్రోత్సహించడానికి, రోగులకు ఆర్థిక సహాయం అందించేందుకు పనిచేస్తుంది. దానిలో భాగంగానే లండన్‌లో జరిగిన ఈ ఛారిటీ డిన్నర్ లక్ష్యం ఫౌండేషన్ కోసం నిధులను సేకరించడం. ఇప్పుడు ఈ కార్యక్రమంలో శుభ్‌మన్ గిల్, సారా టెండూల్కర్ కనిపించిన ఫోటో సోషల్ మీడియాలో వైరల్ అయింది.వైరల్ అవుతున్న ఫోటోలో శుభ్‌మన్ నవ్వుతూ కనిపించాడు. సచిన్ టెండూల్కర్ కుమార్తె సారా టెండూల్కర్ అతని ముందు కూర్చుని ఉంది. అయితే, ఈ ఫోటో గిల్ తన జట్టుతో విందుకు వచ్చినప్పుడు, సారా అప్పటికే అక్కడ ఉన్నప్పుడు తీసినది అని చెబుతున్నారు. సారా టెండూల్కర్ ఈ ప్రోగ్రాం ఫోటోను తన సోషల్ మీడియా అకౌంట్లో షేర్ చేసింది. అందులో ఆమె తన ఫ్రెండ్స్?తో కనిపించింది.శుభ్‌మన్ గిల్ పేరు మాస్టర్ బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్ కుమార్తె సారా టెండూల్కర్‌తో చాలాసార్లు వినిపించింది. ఒకానొక సమయంలో వీరిద్దరి మధ్య ప్రేమ సంబంధం ఉన్నట్లు వదంతులు ప్రచారంలోకి వచ్చాయి. దీనికి బలం చేకూర్చేలా ఇద్దరూ గతంలో సోషల్ మీడియాలో ఒకరినొకరు ఫాలో అయ్యేవారు. అలాగే, పరస్పరం పోస్ట్‌లకు లైక్ చేయడం, కామెంట్ చేయడం కూడా జరిగేది. కానీ ఆ తర్వాత ఒకరినొకరు అన్‌ఫాలో చేసుకోవడం ద్వారా వదంతులకు తెర దించారు. అయితే, శుభ్‌మన్, సారా ఈ వదంతుల గురించి ఇప్పటివరకు బహిరంగంగా నోరు విప్పలేదు.

# ఇంగ్లాండ్‌ను తొలి సెషన్‌లోనే దెబ్బకొట్టాడు

## లార్డ్స్ టెస్టులో టీమ్ఇండియా హవా

## ఇంగ్లాండ్ నడ్డి విరిచిన నితీశ్ కుమార్ రెడ్డి

లార్డ్స్ టెస్టులో టీమ్ఇండియా యువ ఆల్?రౌండర్ నితీశ్ కుమార్ రెడ్డి జట్టుకు తొలి సెషన్?లోనే బ్రేక్ ఇచ్చాడు. టాస్ నెగ్గి బ్యాటింగ్ ఎంచుకున్న ఇంగ్లాండ్?ను తొలి సెషన్?లోనే దెబ్బకొట్టాడు. ఓపెనర్లు జాక్ క్రాలీ (18 పరుగులు), బెన్ డకెట్ (23 పరుగులు) ను పెవిలియన్ చేర్చి టీమ్ఇండియా డగౌట్?లో జోష్ నింపాడు. దీంతో 50 పరుగులలోపే ఇంగ్లాండ్ రెండు వికెట్లు కోల్పోయింది.డ్రింక్స్ బ్రేక్? వరకు 14వ ఓవర్?లలో ఇంగ్లాండ్ స్కోర్ 39-0. ఇక డ్రింక్స్ బ్రేక్ అనంతరం కెప్టెన్ గిల్, నితీశ్?కు బంతినిచ్చాడు. అయితే రెండో బంతికే డకెట్ ఫోర్ బాదాడు. ఆ తర్వాత బంతికే డకెట్?ను అద్భుత బంతితో నితీశ్ బోల్తా కొట్టించాడు. నితీశ్ వేసిన షార్ట్ బాల్?ను ఆడేందుకు డకెట్ ప్రయత్నించాడు. అది బ్యాట్?కు ఎడ్జ్ అయ్యి కీపర్ రిషబ్ పంత్ చేతిలో పడింది. దీంతో ఇంగ్లాండ్ 43 పరుగుల వద్ద తొలి వికెట్ కోల్పోయింది. ఇలా జట్టుకు నితీశ్ తొలి బ్రేక్ ఇచ్చాడు.ఇక డకెట్ ఔట్ అవ్వడంతో ఒలీ పోప్ క్రీజులో వచ్చాడు. ఎదుర్కొన్న రెండో బంతిని సింగిల్?గా మాలిచాడు. ఆఖరి బంతికి జాక్ క్రాలీ క్రీజులో ఉన్నాడు. ఈసారి కూడా సింపుల్?గా స్లో డెలివరీ వేశాడు నితీశ్. ఈ బంతి కూడా క్రాలీ బ్యాట్?ను తాకి వికెట్ల వెనుక కీపర్ చేతుల్లో పడింది. అంతే క్రాలీ 43 బంతులాడిన క్రాలీ 18 పరుగుల వ్యక్తిగత స్కోర్?తో పెవిలియన్ చేరాల్సి వచ్చింది. దీంతో ఇంగ్లాండ్ డగౌట్ నిశబ్దంగా మారిపోయింది. అలా నాలుగు బంతుల వ్యవధిలో ఇంగ్లాండ్ ఓపెనర్లు ఇద్దరినీ కోల్పోయింది. ప్రస్తుతం 22 ఓవర్లకు ఇంగ్లాండ్ 73-2 స్కోర్ తో ఉంది. క్రీజులో జో రూట్ (19), ఒలీ పోప్ (7) ఉన్నారు. కాగా నితీష్ పెర్ఫార్మెన్స్‌కు ఫిదా అయిన కెప్టెన్ గిల్ మామా అంటూ మరింత ఉత్సాహపరిచాడు. స్టంప్స్ మైక్‌లో రికార్డు అయిన ఆడియో ఇప్పుడు వైరల్ అవుతోంది. టీమిండియా మరోసారి టాస్ గెలవడంలో విఫలమైంది, ఇంగ్లాండ్‌తో జరుగుతున్న టెస్ట్ సిరీస్‌లో ఇది వరుసగా మూడో టాస్ ఓటమి. లార్డ్స్‌లో జరిగిన మూడవ టెస్ట్‌లో, ఇంగ్లాండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ ముందుగా బ్యాటింగ్ ఎంచుకున్నాడు. తొలి బౌలింగ్ స్పెల్‌ను జస్ప్రిత్ బుమ్రా, ఆకాశ్ దీప్ ప్రారంభించారు. పది ఓవర్ల తర్వాత కూడా వికెట్ రాకపోవడంతో బౌలింగ్ స్పెల్ మార్చారు. నితీష్ రెడ్డిని బౌలింగ్‌కు దించాడు కెప్టెన్ గిల్. కెప్టెన్ తనపై ఉంచి నమ్మకాన్ని నితీష్ ప్రూవ్ చేసుకున్నాడు. మూడో బంతికే డకెట్‌ను అవుట్ చేశాడు. రెండో బంతికి ఫోర్ కట్టిన ఇంగ్లీష్ ఓపెనర్‌ను తర్వాత బంతికే బోల్తా కొట్టించాడు. లెగ్ సైడ్ వేసిన షార్ట్ బంతి రావడంతో దాన్ని కూడా బౌండరిగా మార్చాలని చూశాడు. కానీ అతని ఎత్తు పారలేదు. బంతి డకెట్ గ్లావ్‌కు తగిలి పంత్ చేతికి చిక్కింది. అంతే 23 పరుగులు చేసిన డకెట్ పెవిలియన్ బాటపట్టాల్సి వచ్చింది. అదే ఓవర్‌లో ఆఖరి బంతికి నితీష్ రెడ్డి మరో మ్యాజిక్ చేశాడు. ఈసారి మరో ఓపెనర్ క్రాలేని అవుట్ చేశాడు. 4 బంతుల వ్యవధిలోనే ఇద్దరు ఓపెనర్లను అవుట్ చేశాడు. బంతిని లూప్ చేయడంతో క్రాలే టెంప్ట్ అయ్యాడు. దీంతో బంతి గ్లోవ్‌ను తాకుతూ స్టంప్స్ వెనుక ఉన్న పంత్ చేతిలో పడింది. దీంతో క్రాలే 18 పరుగులు చేసి అవుట్ అయ్యాడు. తొలి ఓవర్‌లోని వికెట్లు తీయడంతో టీమిండియా కెప్టెన్ సహా సహచర ఆటగాళ్లంతా నితీష్ రెడ్డిని మరింతగా ప్రోత్సహించారు. తెలుగులో మాట్లాడుతూ శభాష్ అంటూ కితాబు ఇచ్చారు. ఓ అద్భుతమైన బంతిని చూసి బాగుందిరా మామా అంటూ పొగడటం స్టంప్‌మైక్‌లో రికార్డు అయింది. ఈ వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో బాగుందిరా మామా అనే హ్యాష్ ట్యాగ్‌తో ట్రెండ్ అవుతోంది. అంతే కాదు వాట్ రా రెడ్డి అనే మాట కూడా బాగా ట్రెండ్ అవుతుంది. సాధారణంగా వివిధ రాష్ట్రాలకు చెందిన ప్లేయర్లు ఒకే టీంలో ఉండటంతో వారి వారి భాషల్లో ఉండే ట్రెండీ వర్డ్స్ తరచూ మాట్లాడుతుంటారు క్రికెటర్లు. దీనికి తోడు ఐపీఎల్ రాక కూడా వారిని మరింత లోకలైజ్ చేసింది. ఆయా ఫ్రాంఛైజీల కోసం ప్రమోషన్స్ కూడా ఆయా భాషల్లో చేస్తున్నారు. అందుకే ఇలాంటి ట్రెండీ వర్డ్స్‌ను క్రికెటర్లు ఈ మధ్య కాలంలో తరచూ వాడుతున్నారు. ఇప్పుడు నేషనల్ టీమ్‌కు ఆడినప్పుడు కూడా సదరు ఆటగాడిని ప్రోత్సహించేందుకు వారి భాషలోనే చెబుతున్నారు. ఇక్కడ గిల్ చేసింది కూడా అదే. మొన్నటి ఐపీఎల్ వరకు దేశ విదేశ క్రికెటర్లంతా కూడా తగ్గేదేలే అన్న డైలాగ్‌ను, ఆ బాడీ లాంగ్వేజ్‌ను బాగా వాడేశారు. ఐపీఎల్‌లో భారీ స్కోర్ చేసినా మంచి వికెట్లు తీసిన ఈ సిగ్నేచర్ స్టైల్‌లో క్రికెట్ అభిమానులను ఉత్సాహపరిచేవాళ్లు. పుష్ప పాన్ ఇండియా మూవీగా విడుదలైన తర్వాతా ఈ డైలాగ్ బాగా ఫేమస్ అయిపోయింది. విదేశీ క్రికెటర్లు సైతం ఈ డైలాగ్‌తో రీల్స్ చేశారు. గ్రౌండ్‌లో కూడా తగ్గేదేలే అని గడ్డం సవరించి అభిమానుల్లో జోష్ నింపారు.



# కుల్దీప్ యాదవ్‌కు మళ్లీ నిరాశే




టీమిండియా స్టార్ స్పిన్నర్ కుల్దీప్ యాదవ్‌కు మళ్లీ నిరాశే ఎదురైంది. ఐదు టెస్టుల అండర్సన్-సచిన్ ట్రోఫీలో భాగంగా లార్డ్స్ వేదికగా జరుగుతున్న మూడో టెస్ట్‌లోనూ కుల్దీప్ యాదవ్‌కు చోటు దక్కలేదు. ఈ మ్యాచ్‌లో టీమిండియా ఒకే ఒక్క మార్పుతో బరిలోకి దిగింది. జస్‌ప్రీత్ బుమ్రా కోసం తొలి రెండు టెస్ట్‌ల్లో విఫలమైన ప్రసిధ్ కృష్ణపై టీమిండియా మేనేజ్‌మెంట్ వేటు వేసింది. వాస్తవానికి ఈ మ్యాచ్‌కు కుల్దీప్ యాదవ్ తీసుకుంటారని ప్రచారం జరిగింది.అతని వేరియేషన్, వికెట్ టేకింగ్ సామర్థ్యం జట్టుకు ఉపయోగపడుతుందని అంతా భావించారు. అంతేకాకుండా తొలి రెండు టెస్ట్‌ల్లో స్పిన్నర్లు దారుణంగా విఫలమయ్యారు. దాంతోనే కుల్దీప్ యాదవ్‌ను తుది జట్టులోకి తీసుకోవాలని మాజీ క్రికెటర్లు సూచించారు. కానీ టీమిండియా మేనేజ్‌మెంట్ మాత్రం కుల్దీప్ యాదవ్‌ను పట్టించుకోలేదు. బ్యాటింగ్ డెప్త్ కోసమే వాషింగ్టన్ సుందర్‌ను జట్టులో కొనసాగించింది. అయితే కుల్దీప్ యాదవ్‌ను తుది జట్టులోకి తీసుకోకపోవడాన్ని నెటిజన్లు, మాజీ క్రికెటర్లు తప్పుబడుతున్నారు.టాస్ సందర్భంగా శుభ్‌మన్ గిల్ కూడా కుల్దీప్ యాదవ్ గురించి ఏం చెప్పలేదు. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన ఇంగ్లండ్ బ్యాటింగ్ ఎంచుకుంది. వరుసగా మూడు మ్యాచ్‌ల్లో శుభ్‌మన్ గిల్ టాస్ ఓడిపోయాడు. టాస్ గెలిస్తే బౌలింగ్ ఎంచుకునేవాళ్లమని గిల్ తెలిపాడు. 'వాస్తవానికి ఈ ఉదయం నేను కాస్త గందరగోళానికి గురయ్యాను. టాస్ గెలిస్తే ఏం తీసుకోవాలో అర్థం కాలేదు. అయితే నేను ముందుగా బౌలింగ్ ఎంచుకునేవాడిని. తొలి సెషన్‌లో పిచ్ నుంచి బౌలర్లకు సహకారం ఉంటుంది. గత మ్యాచ్‌లో అందరూ రాణించారు. బౌలర్లు రెట్టించిన ఆత్మవిశ్వాసంతో ఉన్నారు. ఎడ్జ్‌బాస్టన్ వికెట్‌పై 20 వికెట్లు తీయడం సులువైన పనికాదు. మేం ఒకే ఒక్క మార్పుతో బరిలోకి దిగుతున్నాం. ప్రసిధ్ కృష్ణ స్థానంలో జస్‌ప్రీత్ బుమ్రా తుది జట్టులోకి వచ్చాడు.'అని శుభ్‌మన్ గిల్ చెప్పుకొచ్చాడు. బుమ్రా కోసం ప్రసిధ్‌ను తుది జట్టులో నుంచి తప్పించాల్సి వచ్చిందన్నాడు.

# రామయణంలో బిగ్ బి అమితాబ్ వాయిస్ ?



ప్రతిష్ఠాత్మకంగా రానున్న 'రామాయణ' సినిమాకు సంబంధించిన వీడియో ఇటీవల విడుదలైన విషయం తెలిసిందే. ఇందులో నటీనటుల వివరాలు ప్రకటించిన దగ్గరనుంచి సినీ ప్రముఖులు వారి అభిప్రాయాలను తెలుపుతున్నారు. మరోవైపు, ఈ భారీ ప్రాజెక్టులో బాలీవుడ్ అగ్ర నటుడు అమితాబ్ బచ్చన్ కూడా భాగమైనట్లు– తెలుస్తోంది. దీనిపై కథనాలు వెలువడుతున్నాయి. ఇటీవల రూపొందిన 'కల్కి 2998 ఏడీ'లో అశ్వత్థామ పాత్రలో అద్భుతమైన నటనతో ఆశ్చర్యపరిచారు బిగ్ బీ. ఇప్పుడాయన 'రామాయణ'లోనూ భాగం కానున్నట్లు– సమాచారం. ఇందులో జటాయువు పాత్రకు అమితాబ్ వాయిస్ఓవర్ ఇవ్వనున్నట్లు– టాక్ వినిపిస్తోంది. అయితే దీనిపై అధికారిక ప్రకటన కోసం అభిమానులు ఎదురుచూస్తున్నారు. ఇందులో రావణుడి పాత్రలో యశ్ కనిపించనున్నారు. దీనిపై బాలీవుడ్ నటు–డు, చిత్ర నిర్మాత రాజ్ బి శెట్టి తన అభిప్రాయాన్ని తెలిపారు. యశ్ ఎంపికపై రాజ్ తన ఇన్‌స్టాలో స్పందించారు. మొదటిసారి ఒక విలన్‌ను కూడా అందరూ మెచ్చుకుంటు–న్నారని అన్నారు. యశ్ ఆ పాత్రలో వందశాతం న్యాయం చేస్తారని తెలిపారు. మనమంతా అతడి కోసం ఎదురుచూడాలని పోస్ట్ పెట్టారు. దీనిపై యశ్ స్పందించారు. 'ధన్యవాదాలు సర్. రామాయణం.. అన్ని భావాలకు అతీతమైన కావ్యం' అని రిప్లై పెట్టారు. ఈ సినిమాలో రాముడి పాత్రలో రణ్‌బీర్ కనిపించనున్న విషయం తెలిసిందే. తాజాగా దీని గ్లింప్స్ విడుదలైన నేపథ్యంలో రణ్‌బీర్ ఎంపికపై గతంలో ఈ సినిమా క్యాస్టింగ్ డైరెక్టర్ ముఖేశ్ చేసిన వ్యాఖ్యలు మరోసారి వైరల్‌గా మారాయి. 'రాముడి పాత్ర పోషించాల్సినవారికి ఉండాల్సిన ప్రధాన లక్షణం ప్రశాంతత. రణ్‌బీర్ ఎప్పుడూ ప్రశాంతంగా ఉంటారు. అందుకే నితేశ్ తివారీ అందరికంటే అతడిని ముందుగా ఎంపిక చేశారు. రాముడిగా రణ్‌బీర్ ఎంపిక సరైనదని సినిమా చూశాక ప్రేక్షకులకు కచ్చితంగా అర్థమవుతుంది. నటనలో ఆయనతో ఎవరూ పోటీ– పడలేరు. సినిమా జయాపజయాలతో సంబంధం లేకుండా ఎప్పుడూ ఒకేలా ఉంటాడు' అంటూ రణ్‌బీర్‌పై ముఖేశ్ ప్రశంసలు కురిపించారు. ఈ సినిమాలో రాముడిగా రణ్‌బీర్, సీతగా సాయిపల్లవి, రావణుడిగా యశ్ కనిపించనున్నారు. రావణుడి సతీమణి మండోదరి పాత్రలో కాజల్ నటించే అవకాశం ఉందని సమాచారం. రెండు భాగాలుగా ఇది రానుంది. మొదటి పార్ట్ 2026 దీపావళికి, రెండోది 2027 దీపావళికి విడుదల కానుంది. సుమారు రూ.1600 కోట్ల భారీ బడ్జెట్‌తో ఈ సినిమా సిద్ధమవుతున్నట్లు ప్రచారం సాగుతోంది.

## విజయ్ సేతుపతి..మూవీ తెలుగులో సార్ మేడమ్



మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతి, నేషనల్ అవార్డు విన్నర్ నటి నిత్యామీనన్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'తలైవన్ తలైవి'. ఈ సినిమాకు పాండిరాజ్ దర్శకత్వం వహిస్తుండగా.. టీజీ త్యాగరాజన్ సమర్పణలో సత్య జ్యోతి ఫిలిమ్స్ బ్యానర్‌పై సెంథిల్ త్యాగరాజన్, అర్జున్ త్యాగరాజన్ నిర్మిస్తున్నారు. ఈ సినిమా జూలై 25న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా ఇప్పటికే తమిళంలో టీజర్‌ను విడుదల చేయగా.. ప్రేక్షకులను ఆకట్టుకుంది. అయితే ఈ సినిమాను తెలుగులో సార్‌మేడమ్ పేరుతో ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నారు మేకర్స్. ఈ సందర్భంగా టైటిల్ టీజర్‌ను విడుదల చేశారు. ఫుడ్ బ్యాక్‌డ్రాప్‌లో ఈ సినిమా రాబోతున్నట్లు– తెలుస్తుంది. ఈ టీజర్‌లో విజయ్ సేతుపతి, నిత్యామీనన్ మధ్య ఉండే కెమిస్ట్రీని చూపించారు. సంతోష్ నారాయణన్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రంలో యోగిబాబు తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

## పూజను వెన్నాడుతున్న డిజాస్టర్స్



**ధనుష్ మూవీలో హీరోయిన్ ఛాన్స్ మిస్**


ఒకప్పుడు స్టార్ హీరోయిన్‌గా ఓ వెలుగు వెలిగిన అందాల ముద్దుగుమ్మ పూజా హెగ్డే. దక్షిణాదిలోనే కాకుండా బాలీవుడ్‌లో కూడా ఈ అమ్మడు అదరగొట్టింది. ఇండస్ట్రీలో అత్యధిక రెమ్యునరేషన్ అందుకొనే హీరోయిన్లలో ఒకరిగా నిలిచిన ఈ ముద్దుగుమ్మ తన అందం, అభినయంతో ఎంతగానో మెప్పించింది. అరవింద సమేత వీర రాఘవ, మహర్షి, గద్దలకొండ గణేష్, హౌస్‌ఫుల్ 4, అల వైకుంఠపురంలో, మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచ్‌లర్ సినిమాలతో వరుస సక్సెస్ సాధించిన పూజా హెగ్డే ఆ తర్వాత మాత్రం హిట్ కోసం ఎంతో ఎదురు చూసింది. రాధే శ్యామ్ , బీస్ట్, ఆచార్య, సర్కస్, కిసి కా భాయ్, కిసి కీ జాన్, దేవా, రెట్రో సినిమాలు వరుసుగా ఫ్లాప్ అయ్యాయి. ఇటీ–వల వచ్చిన రెట్రో చిత్రంలో డీ గ్లామరైజ్డ్ పాత్ర పోషించగా, దీనిపై కూడా ఎన్నో ఆశలు పెట్టు–కుంది. కాని అది కూడా అభిమానులకు నిరాశను మిగిల్చింది.

తాజాగా ఆమెకు దక్కాల్సిన ఓ క్రేజీ కోలీవుడ్ ఆఫర్ మిస్ అయినట్టు– తెలుస్తుంది. కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్ హీరోగా, విగ్నేష్ రాజా దర్శకత్వంలో తెరకెక్కనున్న సినిమాలో పూజా హెగ్డేను హీరోయిన్‌గా తీసుకునే యోచనలో ఉండగా, చివరికి ఆమె స్థానంలో మలయాళ బ్యూటీ– మమితా బైజును ఫైనల్ చేశారని వార్తలు వినిపిస్తున్నాయి. మమితా బైజు, 'ప్రేమలు' సినిమా ద్వారా ఫుల్ క్రేజ్ తెచ్చుకుంది. తాజాగా దళపతి విజయ్, సూర్య వంటి టాప్ హీరోల ప్రాజెక్టుల్లో అవకాశాలు దక్కించుకుంటూ, దక్షిణాది చిత్ర పరిశ్రమలో దూసుకుపోతుంది. ఇప్పుడు ధనుష్ సినిమా అవకాశం దక్కడంతో ఆమె కెరీర్ దూసుకుపోయే ఛాన్స్‌లు ఎక్కువగా కనిపిస్తున్నాయి. ఇదే సమయంలో పూజా హెగ్డే నటించిన చిత్రాలు వరుసగా ఫ్లాప్ అవ్వడంతో ఆమె మార్కెట్‌లో కొంత వెనుకబడినట్లు తెలుస్తోంది. అయితే ఇది తాత్కాలిక మేనని, ఆమె బౌన్స్ బ్యాక్ అయ్యే అవకాశాలు ఉన్నాయని అభిమానులు నమ్ముతున్నారు. అ యితే ఈ ఒక్క సినిమా మిస్ అయినా, పూజా చేతిలో ప్రస్తుతం రజనీకాంత్, విజయ్, రాఘవ లారెన్స్ లాంటి స్టార్ హీరోలతో భారీ ప్రాజెక్టులు చేస్తుంది. ప్రస్తుతం షూటింగ్‌లతో బిజీగా ఉన్న పూజా, త్వరలోనే మళ్లీ ఫాంలోకి వస్తారని సినీ వర్గాలు అభిప్రాయ పడుతున్నాయి.

## బాహుబలి విడుదలై పదేళ్లు పూర్తి

**- రాజాసాబ్‌లో ప్రభాస్ వింటేజ్ లుక్**

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటించిన క్లాసిక్ మూవీ 'బాహుబలి' మొదటి భాగం విడుదలై పది సంవత్సరాలు పూర్తయింది. ఈ సందర్భంగా అభిమానులే కాకుండా, చిత్ర బృందమంతా పాత జ్ఞాపకాల్లోకి వెళ్ళిపోయారు. అదే సమయంలో ప్రభాస్ మరోసారి వార్తల్లోకి ఎక్కాడు. అది కూడా ఈసారి తన స్టైలిష్ లుక్ తో. ప్రస్తుతం ప్రభాస్, డైరెక్టర్ మారుతి దర్శకత్వంలో తెరకెక్కుతున్న భారీ ప్రాజెక్ట్ 'ది రాజా సాబ్' షూటింగ్ లో బిజీగా ఉన్న సంగతి తెలిసిందే. ఈ సినిమాతో మొదటి నుంచి సంబంధం ఉన్న మాస్ ప్రొడ్యూసర్ ఎస్.కె.ఎన్ తాజాగా సెట్స్ నుంచి ఓ ఫోటోను షేర్ చేయగా, అది సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ ఫోటోలో ప్రభాస్ కనిపించిన విధానం అభిమానుల మన్ననలు పొందుతోంది. స్టైలిష్ గా ఓ వింటేజ్ లుక్‌లో – ఓపెన్ షర్ట్, కూల్ గ్లాసెస్, లైట్ బీట్ క్రాఫ్ట్ లుక్ లో కనిపించిన ప్రభాస్ యూత్‌ఫుల్ ఎనర్జీకి ప్రతీకగా నిలిచాడు. చాలాకాలం తర్వాత ప్రభాస్‌ను ఇలాంటి మాస్ క్లాస్ లుక్‌లో చూసిన అభిమానులు తెగ సంబరపడిపోతున్నారు. ఇదే సందర్భంగా ఎస్‌కెఎస్ చేసిన వ్యాఖ్యలు కూడా ఫ్యాన్స్‌ను ఉత్సాహపరిచాయి. 'ఇది కేవలం ఓ బర్త్‌డే మూమెంట్ మాత్రమే కాదు, రాబోయే విజయం కోసం మొదటి సూచన కూడా..! ప్రస్తుతం జరుగుతున్న షూటింగ్ సన్నివేశాలు మెస్మరైజ్ చేస్తాయనడం గ్యారంటీ–' అంటూ తెలిపాడు. బాహుబలి పదేళ్లు పూర్తి చేసుకున్న స్పెషల్ రోజున ఇలా ప్రభాస్ నుంచి వచ్చిన తాజా లుక్ అభిమానులకు డబుల్ ట్రీట్ ఇచ్చిందని చెప్పొచ్చు.




EDITED, PRINTED AND PUBLISHED BY FAISAL KHAN PRINTED AT UJALA PRESS, LIG, 211 APHB COLONY ADILABAD, TELANGANA.
PUBLISHED FROM H.NO.4-4-120/C/3, SANJAY NAGAR COLONY, ADILABAD, TELANGANA STATE. EDITOR : FAISAL KHAN, RNI : APTEL/2013/53323, CELL : 94400 62685